# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - సోమవారం 29 జూన్ 2026 | సంపుటి: 10 | సంచిక: 174 | పేజీలు:12 | వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


**సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష**



2

**రాములోరి సొమ్ముతో జల్సాలు..**



2

# మళ్లీ మాదే...అధికారం





- నాలుగుకోట్ల ప్రజల ఆశీర్వాదం ఉంది
- రాష్ట్రంలో 2034 వరకు కాంగ్రెస్‌దే పాలన
- ఎవరడ్డొచ్చినా మూసీ ప్రక్షాళన ఖాయం
- పదేళ్లలో వందేళ్ల విధ్వంసం చేశారు
- బీఆర్ఎస్‌ను ప్రజలే బహిష్కరించారు
- బిల్లారంగాల అబద్దాలను ఎవరూ నమ్మరు
- 'కారు' నేతల్లో మూసీ కంటే ఎక్కవ కంపు
- ఎస్ఎల్‌బీసీని పదేళ్లు పడావ్ పెట్టారు
- నల్గొండ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి) :** కాంగ్రెస్ ప్రజా పాలనకు నాలుగు కోట్ల ప్రజల ఆశీర్వాదం ఉందని,మరో పదేళ్లు అధికారం మాదేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లాలో ఆదివారం పర్యటించిన సీఎం సుమారు రూ.13 వేల కోట్లతో ఆర్ అండ్ బీ చేపట్టనున్న హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి శ్రీకారం చుట్టారు. నల్గొండ జిల్లా కనగల్ వేదికగా హ్యామ్ రోడ్ల పైలాన్‌ను సీఎం ఆవిష్కరించారు. అదేవిధంగా నల్గొండ కార్పొరేషన్‌లో తొలిదశ తాగునీటి ప్రాజెక్టు పనులకు, రూ.83 కోట్లతో తొలిదశ తాగునీటి శుద్ధి కేంద్రం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎన్‌జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. నాడు తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని.. ఆయన తర్వాత మళ్లీ పదవీ త్యాగం చేసిన ఏకైక వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని అన్నారు.

బీఆర్ఎస్ త్యాగం అంటే ఎలక్షన్, సెలక్షన్, కలెక్షన్ అని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. త్యాగం అంటే 1969లో పదవిని వదులుకున్న కొండ లక్ష్మణ్ బాపూజీది అని, మలి దశ ఉద్యమంలో పదవీ త్యాగం చేసింది కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిది అసలైన త్యాగమని తెలిపారు. వందల మంది త్యాగాలు చేసి తెలంగాణ సాధిస్తే.. ఆ త్యాగాన్ని టీఆర్ఎస్ వాళ్లు తమ ఖాతాలో నిస్సిగ్గుగా వేసుకున్నారని ధ్వజమెత్తారు. పెట్రోల్ పోసుకుని ప్రాణార్పణ చేసిన శ్రీకాంతా చారిని ఏమనాలని అన్నారు. ఏ పదవులు ఆశించకుండా ప్రాణాలర్పించిన వారివి త్యాగాలు కావా అని ప్రశ్నించారు. ఇక వంద రూపాయల పెట్రోల్ మీద పోసుకున్న అగ్గిపెట్టె రావుది త్యాగం కాదని, వేల కోట్లు దోచుకున్నారంటూ పరోక్షంగా హరీశ్ రావుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కల్వకుంట్ల ఫ్యామిలీ వందేళ్ల విధ్వంసం చేసిందని కామెంట్ చేశారు. తోడేళ్లలా ఇద్దరు తెలంగాణలో ...మిగతా 2లో

## ప్రధాని నరేంద్ర మోడీకి
# సీషెల్స్ అత్యున్నత పురస్కారం

**సానిబెల్ ఐస్‌లాండ్, జూన్ 28:** ప్రధాని మోడీకి మరో అరుదైన గౌరవ పురస్కారం లభించింది. సీషెల్స్ దేశ అత్యున్నత 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు



ప్యాట్రిక్ హెర్మినీ ఆయనకు అవార్డు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, సుస్థిర అభివృద్ధి సాధించడంలో ప్రపంచ దేశాలకు నాయకత్వం వహిస్తున్నందుకుగానూ సీషెల్స్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసింది.

దీనిపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందిస్తూ సీషెల్స్ దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్న భారత ప్రజలందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ''ఈ అవార్డును అత్యంత గౌరవంగా స్వీకరిస్తున్నా. వాతావరణ మార్పులతో సతమతమవుతూ, పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న అన్ని దేశాల ప్రజలకు ఈ పురస్కారాన్ని అంకితం చేస్తున్నా. అందరూ ఏకమై పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాల్సిన అవసరం ఉంది. మన గ్రహాన్ని మరింత పచ్చగా, సుస్థిరంగా మార్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది. కానీ, అందుకు అన్ని దేశాలూ ముందుకు రావాలి. అప్పుడే అది సాధ్యపడుతుంది'' అని నరేంద్ర మోడీ పేర్కొన్నారు. వాతావరణ పరిరక్షణ అంశంలో ప్రధాని మోడీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఇదే తొలిసారి కాదు. ఆహార భద్రత, వ్యవసాయంలో తీసుకొస్తున్న మార్పులు, సుస్థిర అభివృద్ధి తదితర అంశాల్లో ఆయన చేసిన కృషికి గానూ మే 2026లో ప్రపంచ వ్యవసాయ, ఆహార సంస్థ (ఎఫ్ఏఓ) ఆయనకు 'అగ్రికోలా మెడల్'ను బహూకరించింది. 2018లో సుస్థిర ఆర్థికాభివృద్ధి, ప్రపంచ సహకారం, సమ్మిళిత అభివృద్ధి రంగాల్లో ఆయన సేవలకుగానూ సియోల్ శాంతి బహుమతి వరించింది. అదే ఏడాది ఐక్యరాజ్యసమితి.. 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డుతో సత్కరించింది.

## బంగారం కొనుగోళ్లు
# తగ్గించినందుకు థాంక్స్

- ఫుట్‌సల్ అర్థం తెలుసా
- మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ

**ఢిల్లీ, జూన్ 28:** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో బంగారం కొనుగోళ్లు తగ్గడం సంతోషంగా ఉందని ప్రధాని మోడీ అన్నారు. తాను ఇచ్చిన పిలుపునకు స్పందించి బంగారం కొనుగోళ్లు తగ్గించడంపై ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. మనకీ బాత్ 135వ ఎపిసోడ్‌లో భాగంగా ఆదివారం ...మిగతా 2లో

# తెలంగాణలో 'బెంగాల్' తీర్పు

- డబుల్ ఇంజన్‌తోనే వికసిత తెలంగాణ
- వచ్చే ఎన్నికల్లో బీజేపీదే గెలుపు
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్



**హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్రంలో బెంగాల్ తీర్పు పునరావృతమౌతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా రూరల్ భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని ఆదివారం నితిన్ నబీన్ ఘనంగా ప్రారంభించారు. అదే విధంగా వర్చువల్ విధానం ద్వారా మరో 9 జిల్లాల పార్టీ కార్యాలయాలను ఆయన ప్రారంభించారు. అనంతరం నాటి నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కల్పించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్, అలాగే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. పార్లమెంట్‌లో తెలంగాణ వాణిని బలంగా వినిపించిన దివంగత నేత సుష్మా స్వరాజ్ సేవలను కూడా ఆయన ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం నితిన్ నబీన్ మాట్లాడుతూ గతంలో దేశవ్యాప్తంగా బీజేపీ కేవలం రెండు లోక్సభ స్థానాలు గెలిచినప్పుడు.. అందులో ఒకటి తెలంగాణ (హన్మకొండ) నుంచేనని గుర్తుచేశారు. ఈ స్థాయికి చేరడానికి ...మిగతా 2లో

## మెరుగైన రవాణా వ్యవస్థ..
# 441 రహదారులకు మహర్దశ

- 34 ప్యాకేజీల్లో 6,092 కి.మీల అభివృద్ధి

**హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి) :** తెలంగాణలో రహదారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగేసింది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 34 ప్యాకేజీల్లో 6,092 కిలోమీటర్ల మేర 441 రహదారులను హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానంలో అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుతో రాష్ట్రంలోని ప్రధాన రహదారుల అనుసంధానం మెరుగుపడటం సహా రవాణా వ్యవస్థ మరింత వేగవంతం కానుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడి ఆర్థిక కార్యకలాపాలకూ ఊతమిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.83 కోట్ల వ్యయంతో చేపట్టనున్న డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఫేజ్-1 పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా



రహదారులు, తాగునీటి వంటి మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన కీలక ప్రాజెక్టులను ప్రారంభించడం ద్వారా రాష్ట్రంలో ...మిగతా 2లో



12 లో



## రగ్బీ ప్రీమియర్ లీగ్ విజేత హీరోస్ టీమ్

గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం జరిగిన రగ్బీ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ఫైనల్స్‌లో విజయం సాధించిన హైదరాబాద్ హీరోస్ టీమ్‌కు ట్రోఫీని బహూకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## తెలంగాణతో బీఆర్ఎస్‌కు పేగుబంధం తెగిపోయింది
### టీఆర్ఎస్ చీఫ్ కవిత

**హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి):** బీఆర్ఎస్‌కు తెలంగాణతో ఉన్న పేగు బంధం తెగిపోయిందని టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ పిస్తా హౌస్ చౌరస్తాలో ఆదివారం తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను కవిత ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఒకప్పుడు అడ్డుకున్న శక్తులకు ప్రస్తుతం ...మిగతా 2లో



## సీఎంకు పూర్ణకుంభంతో స్వాగతం

**హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి) :** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభ సందర్భంగా ధర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ముఖ్య అర్చకులు నాగోజు మల్లాచారి, అర్చకులు గాదె ఉమామహేశ్వరరావు వేదమంత్రోచ్చారణల నడుమ పూర్ణకుంభంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించి, ఆలయ సంప్రదాయం ప్రకారం కంకణం కట్టారు. ఈ సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి తీర్థప్రసాదాలను ముఖ్యమంత్రికి అందజేశారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారి ఆశీస్సులను ముఖ్యమంత్రికి అందజేసినట్లు అర్చకులు తెలిపారు.

## యూఎస్ స్థావరాలపై
# ఇరాన్ ఆపరేషన్

**టెహ్రాన్, జూన్ 28:** పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ భయాలు మొదలయ్యాయి. అమెరికా-ఇరాన్ రెండురోజులుగా పరస్పరం దాడులు చేసుకుంటున్నాయి. ఇరాన్ క్షిపణి, డ్రోన్ నిల్వ కేంద్రాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు లక్ష్యంగా అమెరికా దాడి చేయగా.. అగ్రరాజ్య సైనిక స్థావరాలను ఇరాన్ టార్గెట్



చేసింది. కువైట్, బహ్రెయిన్‌లోని స్థావరాలపై నౌక, వైమానిక దళాలు మిస్త్రుల్, డ్రోన్ ఆపరేషన్ ప్రారంభించాయని ఐఆర్జీసీ ఆదివారం తెల్లవారుజామున ప్రకటించింది. రెండు దేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాన్ని తొలుత ఇరాన్ ఉల్లంఘించిందని, కార్గో షిప్‌పై దాడులు చేసిందని అమెరికా ఆరోపించింది. దానికి ప్రతిస్పందనగానే ఇరాన్ స్థావరాలు, నిల్వ కేంద్రాలపై దాడులు చేశామని చెప్తోంది. అయితే కార్గో షిప్‌పై దాడిని అమెరికా ఒక సాకుగా చూపి, పశ్చిమాసియాలో పరిస్థితులను దిగజార్చుతోందని ఐఆర్జీసీ నిందిస్తోంది. కాల్పుల విరమణను అమెరికానే ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. ఇదే కొనసాగితే.. పూర్తిస్థాయి ఒప్పందం కోసం జరుగుతోన్న దౌత్య ప్రయత్నాలు అన్నీ నిలిచిపోతాయని హెచ్చరించింది. ఎలాంటి దురాక్రమణకైనా తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని తన ప్రకటనలో పేర్కొంది. ఇరాన్ క్షిపణి, డ్రోన్ నిల్వ కేంద్రాలపై అమెరికా దాడులు చేసిన విషయాన్ని అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ ట్రూత్ వేదికగా వెల్లడించారు. ''వారు మళ్లీ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో అమెరికా వైమానిక దళం దాడులు చేసింది. వారు ఎప్పటికీ నేర్చుకోకపోవచ్చు. అలాంటి పరిస్థితుల్లో విజయవంతంగా ప్రారంభించిన పనిని సైనిక పద్ధతిలో పూర్తి చేయాల్సి రావొచ్చు. అదే జరిగితే.. ఇరాన్ ఉనికే ప్రమాదంలో పడిపోతుంది'' అని తీవ్ర హెచ్చరికలు చేశారు.

# ఇరాన్‌పై మళ్లీ దాడులు

**వాషింగ్టన్, జూన్ 28:** పశ్చిమాసియాలో ఇటీవల చల్లారినట్లే కనిపించిన ఉద్రిక్తతలు మళ్లీ మొదటికి వచ్చేలా కనిపిస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా వరుసగా రెండో రోజు దాడులకు దిగింది. ఇరాన్ దాడులు ఆపకపోవడంతో బదులుగా హర్మూజ్ జలసంధి సమీపంలోని టెహ్రాన్ లక్ష్యాలపై యూఎస్ బలగాలు దాడులకు దిగాయి. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ 'ఎక్స్' ద్వారా తెలిపింది. అధ్యక్షుడు ట్రంప్ డైరెక్షన్‌లో దాడులు దిగినట్లు పేర్కొంది. ఇరాన్ నిఘా సదుపాయాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, గగనతల రక్షణ వ్యవస్థలు, డ్రోన్ల నిల్వల కేంద్రాలపై తమ యుద్ధ విమానాలు బాంబులు కురిపించినట్లు వెల్లడించింది. తొలుత ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ కార్గో షిప్ ఎవర్ లవ్లీపై ఇరాన్ డ్రోన్ దాడి చేసిందని, దీంతో తాము నిన్న బదులు తీర్చుకున్నట్లు సెంట్కామ్ తెలిపింది.

అయితే కాల్పుల విరమణ ఉల్లంఘించకుండా ఉండేందుకు ఇరాన్‌కు అవకాశం ఇచ్చినా మళ్లీ ఆ దేశం దాడులు చేస్తోందని పేర్కొంది. రెండు మిలియన్ల బ్యారెళ్ల చమురుతో



పనామా జెండాతో వెళుతున్న కికు ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్ దాడి చేసినట్లు అమెరికా బలగాలు వెల్లడించాయి. దీంతో తాము తాజాగా దాడులు చేసినట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇరాన్ దాడులు ఇలాగే కొనసాగితే తీవ్రంగా విరుచుకుపడుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందని అన్నారు. మరోవైపు దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ డ్రోన్లను ప్రయోగించింది.

## ఎవరిని రక్షించగలిగినా అద్భుతమే!
### ఇంకా 69వేల మంది శిథిలాల కిందే

**కారకస్, జూన్ 28:** జంట భూకంపాలతో అతలాకుతలమైన వెనెజువెలాలో సరిపడినంత మంది సిబ్బంది లేకపోవడంతో సహాయక చర్యలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. దీంతో అపార్టుమెంట్లు, నివాసాల కింద చిక్కుకున్న తమ వారిని రక్షించడానికి ఆప్తులే ...మిగతా 2లో



# జంతర్మంతర్ వద్ద సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష

**ఢిల్లీ, జూన్ 28:** కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన నిరసనకు పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సంఘీభావం ప్రకటించారు. జంతమంతర్‌లో నిరాహారదీక్ష ప్రారంభించారు. నీట్ పరీక్షలో అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని సీజేపీ జూన్ 20 నుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన చేపట్టిన సంగతి తెలిసిందే.

ఆదివారం వాంగ్‌చుక్ సహా వందలాది ఉద్యమకారులు, విద్యార్థులు, రైతు సంఘాల నాయకులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించిన తర్వాతా నిరాహార దీక్షను ప్రారంభించారు. దీక్ష ప్రారంభానికి ముందు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేతో కలిసి వాంగ్‌చుక్ రాజ్‌ఘాట్ వద్ద మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. మరోవైపు ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్‌కు చెందిన కొందరు రైతు సంఘం నాయకులను జంతర్ మంతర్ వద్దకు రాకుండా పోలీసులు గృహ నిర్బంధం చేశారని అభిజీత్ దీప్కే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇది ఈ ఒక్క పరీక్ష కోసం చేసే ఉద్యమం మాత్రమే కాదని.. విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకొచ్చే ఉద్దేశంతో చేపట్టిన ఉద్యమంగా పేర్కొన్నారు.

# రాములోరి సొమ్ముతో జల్సాలు..

## అయోధ్య చోరీ కేసులో విస్తుపోయే విషయాలు

**అయోధ్య, జూన్ 28:** అయోధ్య విరాళాల చోరీ కేసులో విస్మయపరిచే విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటి వరకు ఈ కేసులో 8 మందిని అరెస్టు చేయగా వారిలో ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. వారి సొంతూరికి వెళ్లి దర్యాప్తు చేయగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. దాతల విరాళాలు, విలువైన వస్తువులను లెక్కించేందుకు తొలుత అక్కడ పనికి కుదిరిన అనుకల్ప్ మిశ్రా అధికారులను బతిమాలి తన బావ లవ్‌కుశ్ మిశ్రాను పనిలోకి రప్పించాడు. తన బృందంలో సభ్యుడిగా చేసుకున్నాడు. ఈ చోరీల ప్రధానసూత్రధారి అనుకల్ప్ మిశ్రాగానే సిట్ అధికారులు చెబుతున్నారు.

విచారణలో భాగంగా సిట్ అధికారులు అయోధ్యలోని అనుకల్ప్ సొంతూరికి వెళ్లి గ్రామస్థులను ప్రశ్నించగా.. మొన్నమొన్నటి వరకు సాదాసీదాగా ఉన్న మిశ్రా కుటుంబ పరిస్థితి ఒక్కసారిగా మారిపోయిందని చెప్పారు. ఇల్లు, స్కార్పియో వాహనం కొనుగోలు చేసినట్లు తెలిసింది. అతడి జీవన విధానం కూడా మారిపోయిందని అక్కడున్నవారు తెలిపారు. సొంతూరికి దగ్గర్లో విలాసవంతమైన ఓ ప్రాపర్టీని కూడా కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఊరి చివరన ఓ ఫాంహౌస్ కూడా నిర్మించినట్లు పేర్కొన్నారు.

ఇటీవల గ్రామంలో ఏడు రోజుల పాటు పండగ నిర్వహించినట్టు అనుకల్ప్ మిశ్రా తాత రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. మతగురువులను రప్పించి ఉపన్యాసాలు కూడా ఇప్పించినట్లు చెప్పారు. అయితే, ఈ కేసు గురించి తనకు తెలియదన్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు కూడా హాజరైనట్లు చెప్పారు.. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ కూడా వచ్చారన్నారు. ఇంత భారీ స్థాయి కార్యక్రమం నిర్వహించేందుకు డబ్బు ఎలా వచ్చిందన్న దానిపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు. బ్యాంక్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పని చేసిన అనుకల్ప్ మిశ్రా.. మూడేళ్ల క్రితం విరాళాలను లెక్కించే బృందంలో ఉద్యోగిగా చేరాడు. ఆ తర్వాత తన బావ లవ్‌కుశ్ మిశ్రాను అక్కడికి తెచ్చుకున్నాడు. ఆ తర్వాత వీరిద్దరూ కలిసి నిధులను చోరీ చేసినట్లు అనుమానాలున్నాయి. లవ్‌కుశ్ మిశ్రా సొంత గ్రామానికి కూడా అధికారులు వెళ్లగా.. ఇటీవలే రూ.లక్షతో కొత్త బైక్ కొనుగోలు చేసినట్లు తెలిసింది. మొత్తం 8 మంది నిందితుల ఆర్థిక పరిస్థితులు, వారి ఆస్తుల గురించి సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. త్వరలోనే నివేదిక ఇవ్వనున్నారు.

# మళ్లీ మాదే... అధికారం

(మొదటి పేజీ తరువాయి)

తిరుగుతున్నారంటూ కేటీఆర్, హరీశ్ రావులను ఉద్దేశించి ఫైర్ అయ్యారు. ఏది ఏమైనా ప్రజా పాలనకు నాలుగు కోట్ల ప్రజల ఆశీర్వాదం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

మూసీలో ఉండే కాలుష్యం కంటే బీఆర్ఎస్ నేతల కడుపులో ఉండే కంపే ఎక్కువగా ఉందని సీఎం విమర్శలు గుప్పించారు. తెలంగాణ కోసం ఎంతో మంది బిడ్డలు త్యాగం చేశారని, తెలంగాణ సమాజం బీఆర్ఎస్‌ను క్షమించదన్నారు. తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను ఉప్పు పాతర వేశారని, తెలంగాణ అభివృద్ధిపై శాసన సభలో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన దొడ్డు బియ్యం బర్రెలకు పెట్టుకునేవారన్నారు. తాము ఏడాదికి రూ.16వేల కోట్ల వ్యయంతో సన్న బియ్యం ఇస్తున్నామని, కేసీఆర్ తింటున్న సన్న బియ్యాన్నే ఈ రోజుల తెలంగాణలోని పేదలు కూడా తింటున్నారు. పేదవాడి ఆత్మగౌరవం ఇందిరమ్మ ఇళ్లని, దాదాపు నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. పేదోడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తే మీకు కడుపు మంట ఎందుకు? అని బీఆర్ఎస్ నేతలను సీఎం సూటిగా ప్రశ్నించారు.

కల్వకుంట్ల కుటుంబ అవినీతిని చూసే ప్రజలు ఆ కుటుంబాన్ని శాశ్వతంగా బహిష్కరించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మళ్లీ వారికి పదవులు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తన మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు ఇవ్వలేదని ఆరోపించారు. కానీ, తాము అధికారంలోకి వచ్చాక ఏటా రూ.16 వేల కోట్లు ఖర్చు చేస్తూ నిరుపేదలకు సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ పేదల గురించి పట్టించుకోలేదని.. వాళ్లు మాత్రం ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని విమర్శించారు. ప్రతి గ్రామంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తుంటే బీఆర్ఎస్ వాళ్ల కడుపు మండుతోందని తెలిపారు. 30 నెలల్లోనే రైతులు ఖాతాల్లో రూ.1.56 లక్షల కోట్లు జమ చేసి అన్నదాతలను దన్నుగా నిలిచామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

ఎస్ఎల్బీసీని పదేళ్లు పడావ్ పెట్టిన దుర్మార్గులు బీఆర్ఎస్ పాలకులంటూ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. తులసి వనంలో గంజాయి మొక్కలాగా సూర్యాపేటలో ఒక జానెడు ఉన్న వ్యక్తి మిగిలిండని, వచ్చే ఎన్నికల్లో ఆయనను కూడా గెలవనియ్యబోమని సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేశారు.రూ. 13 వేల కోట్ల రూపాయలతో 6,300 కిలో మీటర్ల ఆర్ అండ్ బీ రోడ్ల కు శంకుస్థాపన చేసుకుంటున్నామన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు గతమే కానీ భవిష్యత్తు లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆ పార్టీకి ఉప్పుపాతర వేశామని.. మళ్లీ మొక్క కూడా మొలవనీయ్యమని ప్రజలే అంటున్నారని కామెంట్ చేశారు. అధికారం పోయిన అక్కసుతో మూసీ కాలుష్యం కంటే కడుపులో విషం నింపుకున్నారని ఫైర్ అయ్యారు.



అదేవిధంగా పదేళ్ల బీఆర్ఎస్ పాలన.. రెండున్నరేళ్ల తమ పాలనపై చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. స్పీకర్‌కు లేఖ రాయండి.. మేనిఫెస్టోలపై అడిగినన్ని రోజులు అసెంబ్లీ వేదికగా చర్చిద్దామని సీఎం సవాల్ విసిరారు. ఎనిమిది లక్షల 11 వేల కోట్ల అప్పులతో తెలంగాణను పదేళ్లలోనే 100 యేళ్లకు సరిపోయే విధ్వంసం చేసిన మిమ్మల్ని ఏమనాలని, బీఆర్ఎస్ దోపిడిని ఏ విధంగా సహించాలని సీఎం సీరియస్ అయ్యారు. గజ్వేల్ లో కేసీఆర్ 1000 ఎకరాల్లో ఫామ్ హౌస్ , జన్వాడలో కొడుకు ఫామ్ హౌస్ , శంకర్ రెడ్డి పల్లిలో బిడ్డ ఫామ్ హౌస్ లు కట్టుకున్నారని ఎద్దేవ చేశారు.

రాష్ట్రంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా , రైతు బోనస్ తో పాటు అనేక కార్యక్రమాలతో లక్షా యాభై ఆరు వేల కోట్ల రూపాయలను రైతుల కోసం ఖర్చు చేశామని సీఎం లెక్కలు చెప్పారు. వ్యవసాయాన్ని పండుగ చేసి రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నామని, ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రం ముందుంజలో ఉన్నామన్నారు. ఇది మా నిబద్ధత అని కేంద్ర ప్రభుత్వానికి ఎన్నో సార్లు విజ్ఞప్తి చేసి యూరియా తెప్పిస్తున్నామన్నారు. 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రికార్డు సృష్టించామని, కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకపోయినా రికార్డు స్థాయిలో ధాన్యాన్ని పండించామన్నారు.

దాదాపు లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే అది కూలేశ్వరం అయ్యిందని, హరీష్ రావు కాదు కాళేశ్వర్ రావు అని ఆ నాడు పిలిపించుకున్నాడని గుర్తు చేశారు. అదే కాళేశ్వరం కూలిపోతే అటు దిక్కు కూడా చూడలేదన్నారు. రాష్ట్రంలోని పేదల ఇళ్ల కు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వాళ్ల కళ్లకు కనిపించలేదా ? అని సీఎం బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు.

రెండున్నరేళ్ల పాలనలో ఎన్నో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేసినందుకు ప్రజా పాలన పోవాలా అని సీఎం రేవంత్ అన్నారు. మూడు లక్షల ఎకరాలకు ఎస్ ఎల్ బీసీ నుంచి నీళ్లు తెస్తున్నందుకు ప్రజా పాలన పోవాలా, మూసీ మురికి వల్ల నల్గొండ ఆడబిడ్డలకు కన్ను,కాలు వంకర పిల్లలు పుడుతున్నారని మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు దిగిపోవాలా అని సూటిగా ప్రశ్నించారు. భార్య,భర్తల మధ్య ఫోన్లు కూడా విన వాళ్లను దేంతో కొట్టాలని, అలాంటి పాపాల భైరవుడు మళ్లీ రావాలా, ప్రశ్నపత్రాలను లీక్ చేసి కోట్లు సంపాదించుకున్న వాళ్లు మళ్లీ రావాలా అని ఎద్దేవ చేశారు. రేషన్ కార్డులు అడిగితే పేదలను కొట్టించినోడు మళ్లీ రావాలా, పదేళ్లు కాంగ్రెస్ కార్యకర్తలను కేసులు పెట్టి వేధించినందుకు పాపాల భైరవులు మళ్లీ రావాలా..? అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వంలో ఎవరినైనా ఇబ్బంది పెట్టామా..? రెండున్నర మా పాలన, పదేళ్ల బీఆర్ఎస్ పాలన, 12 యేళ్ల బీజేపీ పాలన పైన చర్చ జరపాలన్నారు.

బిల్లా రంగాలు ఊరురూ తిరిగి అబద్దాలు చెపుతున్నారని, ఫామ్ హౌస్ లో కూర్చున్న శుక్రాచార్యుడు, ఊరూరు తిరుగుతున్న సుభావుడు,మారీచుడు ఎవరూ నిజం మాట్లాడటం లేదని సీఎం రేవంత్ పేర్కొన్నారు. సింగరేణిలో టెండర్ కాకుండానే సింగరేణి ని కొల్లగొట్టారని అబద్దాలు చెపుతున్నారన్నారు. మీ జాతకం అంతా తెలంగాణ ప్రజలకు తెలుసని, ఉద్యమంలో పిల్లల ప్రాణాలను తీసుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలా తెలంగాణను కొల్లగొట్టారో ప్రజలకు తెలుసన్నారు. ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు నమ్మరని, వచ్చే ఎన్నికల నాటికి ఎస్ ఎల్ బీ సి ని పూర్తి చేస్తామన్నారు. ఒట్టేసి చెపుతున్న మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని, మూసీ ప్రక్షాళనకు ఎవరు అడ్డు వచ్చినా మూసీలో వేసి తొక్కుతానని సీఎం తేల్చిచెప్పారు. ఈక్రమంలో 2024 నుంచి 2034 వరకు మళ్లీ కాంగ్రెస్‌దే అధికారమని సీఎం తేల్చిచెప్పారు.

# రహదారులకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్తో పాటు ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్ రెడ్డి, బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎవరిని రక్షించగలిగినా అద్భుతమే!

(మొదటి పేజీ తరువాయి)

రంగంలోకి దిగుతున్నారు. తమకు దొరికిన పరికరాలతో శిథిలాలను తొలగిస్తున్నారు. భూకంప మృతుల సంఖ్య 1,430కి చేరుకుందని, 3,360 మందికి



గాయాలయ్యాయని ప్రభుత్వం తెలిపింది. జాడ తెలియని 69 వేల మందిపైనే తీవ్ర ఆందోళన నెలకొంది. వీరంతా శిథిలాల కింద చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. వీరిని రక్షించడానికి తొలి 48 నుంచి 78 గంటలే కీలకమని సహాయక సంస్థలు చెబుతున్నాయి. సమయం మించిపోయిందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'ఇప్పుడిక ఎవరిని రక్షించినా అది అద్భుతమే అవుతుంది' అని వెనెజువెలా జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు జార్జ్ రోడ్రిగ్జ్ తెలిపారు. భూకంప ప్రభావిత ప్రాంతాలకు సహాయక సిబ్బంది చేరుకోవడంలో ఆలస్యమవుతుండటంతో బాధితుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు థాంక్స్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని పలు అంశాలను ప్రస్తావించారు. నాగాలాండ్ విమెన్ ఫుట్‌సల్ లీగ్ గురించి వివరించారు. ''పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇటీవల దేశ ప్రజలకు కొన్ని విజ్ఞప్తి చేశాను. సాధ్యమైన మేర కొంతకాలం పాటు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని చెప్పాను. నా పిలుపునకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. సందేశాల ద్వారా వారి అనుభవాలను పంచుకున్నారు. ఇంతకాలం సొంతవాహనాల్లో వెళ్లినవారు.. ఇప్పుడు ఇతరులతో కలిసి వెళ్తున్నారు. ఈసారి విదేశీ ప్రయాణాలు వాయిదా వేసుకున్నామని పలువురు సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తున్నారు'' అని మోడీ సంతోషం వ్యక్తంచేశారు.




అలాగే యువత క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో నాగాలాండ్ రాష్ట్రం స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ''ఆ రాష్ట్రంలో 'నాగాలాండ్ బేబీ లీగ్' నడుస్తోంది. 5 నుంచి 12 ఏళ్ల మధ్య వయసులో ఉన్న చిన్నారుల్లో స్ఫూర్తి నింపి.. వారు క్రీడలవైపు మొగ్గుచూపేలా చేస్తోన్న అసాధారణ లీగ్ అది. అదే రాష్ట్రంలో నాగాలాండ్ విమెన్ ఫుట్‌సల్ లీగ్‌ను నిర్వహిస్తున్నారు. ఫుట్‌సల్ పదం చాలామందికి కొత్తగా ఉంటుంది. ఇండోర్ ఫుట్‌బాల్‌ను అలా పిలుస్తారు. ప్రతి జట్టులో కేవలం ఐదుగురు ఆటగాళ్లు మాత్రమే ఉంటారు. సాధారణ ఫుట్‌బాల్ మైదానంతో పోలిస్తే.. వారు ఆడే స్థలం చాలా చిన్నగా ఉంటుంది. దీంతో ఆటగాళ్లు చాలావేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆడబిడ్డల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇది అద్భుతమైన వేదికగా నిలుస్తోంది'' అని నరేంద్ర మోడీ కొనియాడారు.

**హర్గిలా ఆర్మీని కొనియాడిన ప్రధాని..**

అంతరించిపోతున్న హర్గిలా పక్షిని రక్షించడంలో అస్సాం 'హర్గిలా ఆర్మీ' చేస్తోన్న కృషిని ప్రధాని మోదీ కొనియాడారు. ఒకప్పుడు ఈ పక్షిని అశుభంగా భావించేవారు. కానీ, ఇప్పుడు అది ఆ రాష్ట్రంలోని గ్రామాలకు ఒక గుర్తింపుగా మారిపోయింది. '' ప్రకృతిని శుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించిన ఈ పక్షిని ఒకప్పుడు చూడటానికి కూడా ఇష్టపడలేదు. దాని గూడులున్న చెట్లను కూడా కొట్టివేసేవారు'' అని ప్రధాని వెల్లడించారు. ఆ మూఢనమ్మకాన్ని జీవశాస్త్రవేత్త పూర్ణిమా దేవి బర్మన్ మార్చివేశారన్నారు. దాంతో ఇప్పుడు ఆ పక్షిని కాపాడేందుకు హర్గిలా ఆర్మీనే సిద్ధమైందని చెప్పారు.

# పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు..

- పాక్ సంప్రదింపులు!

**ఇస్లామాబాద్, జూన్ 28:** పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. గత రెండు రోజుల నుంచి పరిస్థితులు మళ్లీ మొదటికే వస్తున్నాయి. చమురుతో పనామా జెండాతో వెళుతున్న ట్యాంకర్‌పై ఇరాన్ డ్రోన్లు దాడి చేసినట్లు ఆరోపించిన అమెరికా బలగాలు.. ప్రతిదాడికి దిగడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ఇరాన్ కూడా దాడులు ఆపకపోవడంతో.. బదులుగా హర్మూజ్ జలసంధి సమీపంలోని టెహ్రాన్ లక్ష్యాలపై యూఎస్ బలగాలు బాంబులు పేల్చాయి. ఈ తరుణంలో ఇరాన్- అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదర్చడంలో కీలకంగా వ్యవహరించిన పాకిస్థాన్ మళ్లీ రంగంలోకి దిగింది.



పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిస్థితులపై పాకిస్థాన్ డిప్యూటీ ప్రధాని ఇషాక్ దార్, బహ్రెయిన్ విదేశాంగశాఖ మంత్రి రషీద్ అల్ జయాని ఫోన్లో మాట్లాడుకున్నారు. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించినట్లు పాకిస్థాన్ విదేశాంగశాఖ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన పెంపొందించడంలో పాక్ నిర్మాణాత్మక పాత్రను అల్ జయానీ అభినందించినట్లు పేర్కొంది. మరోవైపు అమెరికా, ఇరాన్ ప్రతినిధులతో ఇషాక్ దార్ మాట్లాడినట్లు సమాచారం. ఉద్రిక్తతలకు తావివ్వకుండా ఎంవోయూకు కట్టుబడి ఉండాలని చెప్పినట్లు తెలుస్తోంది. పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు చెలరేగుతున్న నేపథ్యంలో గల్ఫ్ దేశాలైన బహ్రెయిన్, కువైట్లు బిక్కుబిక్కుమంటున్నాయి. గతంలో ఈ రెండు దేశాలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో విరుచుకుపడింది. భారీ స్థాయిలో, ప్రాణ, ఆస్తినష్టం జరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. తాజాగా మరోసారి ఇరాన్ దాడులకు తెగబడుతుందన్న ఉద్దేశంతో ముందస్తుగానే మధ్యవర్తిగా ఉన్న పాక్ను సాయం కోరినట్లు తెలుస్తోంది. మరోవైపు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే ఇరాన్ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అమెరికా అధ్యక్షుడు హెచ్చరించారు. ఈసారి ఆ దేశపు ఉనికే ప్రమాదంలో పడుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో 'బెంగాల్' తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో మంది పార్టీ కార్యకర్తలు తమ ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. తెలంగాణకు లీడర్లు ఎంతో దూరం లేరని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి మూలలోనూ కమలం వికసించి, భగవాధ్వజం ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై బీజేపీ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని, ప్రజావ్యతిరేక పద్ధతులను అవలంబిస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్లో ఎన్నో ఆటంకాలు ఎదురైనా తీవ్రంగా సంఘర్షణ చేసి ఎలాగైతే విజయం సాధించామో, తెలంగాణలోనూ అదే పునరావృతం అవుతుందన్నారు. బెంగాల్లో పార్టీని గెలిపించిన సునీల్ బన్సల్ ఇక్కడే ఉన్నారని, తెలంగాణలో కూడా అంతకన్నా ఎక్కువ కష్టపడి పార్టీని గెలిపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.



ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షిస్తున్న 'వికసిత భారత్' లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలి అంటే తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నితిన్ నబీన్ స్పష్టం చేశారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉండే 'డబుల్ ఇంజన్ సర్కార్' వస్తేనే తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ ప్రజల అసలైన కలలు సాకారం కావాలన్నా, ఒక వికసిత తెలంగాణ నిర్మాణం జరగాలన్నా ప్రజలంతా బీజేపీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరగబోయే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు.

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం కోసం క్యాడర్‌ను బలోపేతం చేయనున్నట్లు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితీన్ నబీన్ తెలిపారు. మూడు రోజుల పాటు పర్యటనలో భాగంగా క్యాడర్‌ను బలోపేతం చేసేలా పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించున్నారు. ఈనెల 29న ఘట్కేసర్‌లోని వీబీఐటీ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగే విద్యార్థుల సదస్సులో పాల్గొననున్నారు. తర్వాత వరంగల్ పర్యటనలో భాగంగా గిరిజన సంఘాల నేతలతో, పోలింగ్ బూత్ అధ్యక్షులతో సమావేశమవుతారు. తదుపరి జూన్ 30న ఘట్‌కేసర్‌లో రాష్ట్ర కార్యవర్గం, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణను దిశానిర్దేశం చేసి, అనంతరం ఢిల్లీకి తిరిగి వెళ్లనున్నారు.

# కేతన్ బతికే ఉన్నాడనగానే.. సియా ముఖంలో రంగులు మారాయి..!


**పూణె, జూన్ 28:** పూణె వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్‌ను హత్య చేసిన తర్వాత అతడి కాబోయే భార్య సియా గోయల్ ప్రవర్తన అనుమానాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఆమె తీరును చూసిన కేతన్ సోదరికి తొలుత అనుమానం రావడంతో దీనిపై ఆ కుటుంబం దృష్టిపెట్టింది. ఫలితంగా హత్య కుట్ర మొత్తం బయటకు వచ్చింది. కేతన్‌ను కోటపై నుంచి తోసేసిన తర్వాత సమాచారం అందుకున్న సహాయక బృందాలు కేతన్ను దేహాన్ని తరలించాయి. ఆ సమయంలో సంఘటనా స్థలానికి చేరిన ఓ పోలీసు అధికారిణి కేతన్‌లో ఇంకా జీవం ఉందని.. వేగంగా ఆసుపత్రికి తరలించాలని వ్యాఖ్యానించడంతో.. సియా ముఖంలో రంగులు మారినట్టు కేతన్ తండ్రి విశాల్ అగర్వాల్ వెల్లడించారు. అనంతరం ఆమె ప్రవర్తన కూడా మారిందన్నాడు. ఆ తర్వాత నుంచి సియా కుటుంబ సభ్యులు అడిగే ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వడం మానేసిందన్నారు. 18వ తేదీన ఉదయం 10.30 సమయంలో కేతన్ కిందపడిపోగా మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో సహాయక బృందాలు అక్కడికి చేరాయి. 1.30 సమయంలో కేతన్ మృతదేహాన్ని తరలించారు. ఇంటికి వచ్చాక.. సియాను కేతన్ సోదరి కొన్ని ప్రశ్నలు గుచ్చిగుచ్చి అడిగింది. అసలు సియా ఎక్కడ కూర్చుంది..? కేతన్ ఎలా పడిపోయాడు..? ఏ కాలు జారింది..? కోటలోని ఆ ప్రదేశం వద్దకు ఎలా చేరుకొన్నారు..? అని అడిగింది. వీటికి సియా నుంచి ఎటువంటి సమాధానం రాలేదు. దీనికి తోడు సియా ఏడుపు నాటకీయంగా అనిపించింది. ఆ మర్నాడు ఇంటికి వచ్చినప్పుడు కేతన ఏ కాలు జారి పడిపోయాడు అని కుటుంబ సభ్యులు మళ్లీ ప్రశ్నించారు. కానీ, సియా నుంచి మౌనమే సమాధానంగా ఎదురైంది. అంతలో.. ఈ పెళ్లి సంబంధం కుదిర్చిన సియా అత్త అక్కడికి వచ్చి ఆమెను తీసుకెళ్లింది. దీంతో కేతన్ కుటుంబ అనుమానం బలపడింది. సియా ప్రవర్తనతో విశాల్ అగర్వాల్ కుటుంబం మొత్తం ఏదో తేడాగా ఉందన్న అభిప్రాయానికి వచ్చారు. సంఘటనను విశ్లేషించుకొని.. సీసీటీవీ దృశ్యాలను పరిశీలించారు. ఘటనా స్థలం నుంచి వస్తున్న వేళ సియా కనీసం కన్నీరుకూడా పెట్టుకోకుండా ఉండటం చూసి వారి అనుమానం మరింత పెరిగింది. ఇటీవల సియా సోదరుడు సాహిల్‌ను పోలీసులు విచారించారు. ఈ క్రమంలో హంతకులు చేతన్, సియాకు చాలా రోజులుగా పరిచయం ఉన్నట్లు సాహిల్ వెల్లడించాడు. స్థానిక క్రికెట్ మ్యాచ్లు చేసేందుకు వెళ్లిన వేళ వీరిద్దరి మధ్య పరిచయం ఏర్పడినట్లు చెప్పాడు. ఇప్పటికే చేతన్‌ను అరెస్టు చేసిన పోలీసులు అతని బైకు, హుడీ, హెడ్‌ఫోన్‌లనుస్వాధీనం చేసుకొన్నారు.



# చైనా పర్మిట్ లేక చిక్కుకుపోయిన యాత్రికులు

- అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోండి
- యాత్రికులకు విదేశాంగ శాఖ కేంద్రం అడ్వైజరీ

**ఢిల్లీ, జూన్ 28:** ప్రైవేటు టూర్ ఆపరేటర్లపై ఆధారపడి కైలాస్-మానస్ సరోవర్ యాత్రకు వెళ్తున్న భారతీయ పౌరులను ఉద్దేశించి విదేశాంగ శాఖ అడ్వైజరీ చేసింది. ఈ మొత్తం ప్రయాణాన్ని పూర్తి చేయడానికి అవసరమైన అన్ని పత్రాలు పొందిన తర్వాతే భారత్ నుంచి బయల్దేరాలని సూచించింది. చైనాలోకి



ప్రవేశించడానికి అవసరమైన పర్మిట్, వీసాలు లేకుండా ప్రైవేటు టూర్ ఆపరేటర్లను నమ్మి వెళ్లి పలువురు భారతీయ యాత్రికులు నేపాల్లో చిక్కుకుపోయారు. సహాయం చేయాలంటూ వారి నుంచి అభ్యర్థనలు వచ్చిన నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. యాత్ర ప్రారంభించడానికి ముందు టూర్ ఆపరేటర్ వివరాలను ధ్రువీకరించుకోవాలని సూచించింది. నేపాల్లో చిక్కుకున్న భారతీయ యాత్రికులకు సహాయం చేయాలంటూ ఎన్సీపీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలే కేంద్రాన్ని నేపాల్, చైనాలోని భారత ఎంబసీలను ఎక్స్ వేదికగా కోరారు. 52 మంది భారత పౌరులు చిక్కుకున్నారని ఆమె చెప్పారు. ఈ క్రమంలోనే కేంద్రం స్పందించింది. కరోనాతో ఐదు సంవత్సరాలు ఈ యాత్రకు అంతరాయం ఏర్పడగా.. గత ఏడాదే పునఃప్రారంభమైంది. ఈ ఏడాది జూన్ 20న తొలిబ్యాచ్ నాథులా పాస్ మీదుగా చైనాలోకి ప్రవేశించింది.

# తెలంగాణతో బీఆర్ఎస్‌కు పేగుబంధం తెగిపోయింది

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్‌లో ఉన్న గుంటనక్కే పాలుపోసి పెంచుతోందన్నారు. తెలంగాణ అస్తిత్వం పై దాడులు జరుగుతున్నప్పటికీ బీఆర్ఎస్ స్పందించకపోవడం వెనుక అదే కారణమని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో అవాకులు, చేవాకులు పేలిన వారే ఇప్పుడు మళ్లీ తెలంగాణ అస్తిత్వంపై కుట్రలు చేస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ విద్యాసంస్థలు, ఇతర సంస్థలకు ప్రోత్సాహం అందిస్తున్నది బీఆర్ఎస్‌లోని ఆ గుంటనక్కే అని ఆరోపించారు. ఇటీవల తెలంగాణపై అవమానకర వ్యాఖ్యలు వచ్చినా ఆ పార్టీ మౌనంగా ఉంటోందన్నారు. తెలంగాణ అస్తిత్వంపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని,బీజేపీ కూడా తెలంగాణ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తెలంగాణలోని ప్రభుత్వ డెయిరీల నుంచి పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులు, విద్యాసంస్థలకు పాల సరఫరా జరిగేలా ప్రభుత్వం జీవో జారీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఆ సంస్థల్లో ధోబీలు, హెయిర్ కటింగ్, ఫర్నిచర్ సరఫరా, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు.

ఇడుపు కాగితం సినిమా టైటిల్ వివాదంపై కవిత స్పందించింది. ఆ పదానికి అర్థం ఏమిటో పవన్ కళ్యాణ్ బాగా చెప్పగలరని వ్యాఖ్యానించారు. తెలంగాణ భాష, యాసను అవమానించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు. ఒకరి భాషను మరొకరు గౌరవించుకోవాలని కవిత సూచించారు.తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం హామీ ఇచ్చిన 250 గజాల స్థలం కోసం జూలై 2న ఉప్పల్ భగాయత్‌లో పెద్ద ఎత్తున భూపోరాటం చేపడతామని కవిత ప్రకటించారు. ఉద్యమకారులు, విద్యార్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ హక్కులు, అస్తిత్వ పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్..హెచ్ఆర్ఎస్ అవుతుంది

● మంత్రి కోమటిరెడ్డి జోస్యం



హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి): నిన్న టీఆర్ఎస్, ఇవాళ బీఆర్ఎస్.. అదే పార్టీ రేపు హెచ్ఆర్ఎస్ అవుతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జోస్యం చెప్పారు. నల్గొండలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో ఆదివారం నిర్వహించిన సభలో కోమటిరెడ్డి మాట్లాడుతూ హెచ్ఆర్ఎస్ అంటే హరీశ్‌రావు రాష్ట్ర సమితి అని అర్థమని వివరించి చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల మూసీ కష్టాలు త్వరలోనే తొలగుతాయని, మూసీ పునరుజ్జీవంతో జిల్లాలో కాలుష్యాన్ని తగ్గిస్తామని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్, అంతకుముందు కిరణ్‌కుమార్‌రెడ్డి నల్గొండ జిల్లాకు నిధులు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఇప్పుడిప్పుడే నిధులు వస్తున్నాయన్నారు. నల్గొండ జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు "హ్యామ్ రోడ్లకు టెండర్లు పిలవకముందే అవినీతి జరుగుతోందంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారని, పూటకో పేరు మార్చుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తోందని ఎద్దేవ చేశారు. కేసీఆర్ పదేళ్లపాటు నల్గొండ జిల్లాను మోసం చేశారని, గతంలో కుర్చీ వేసుకుని ప్రాజెక్టులు కట్టిస్తామని మాటతప్పారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదని, కేసీఆర్ పదేళ్లపాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం ఇస్తోందని, రేషన్ కార్డుపై సన్నబియ్యం ఇచ్చే ప్రభుత్వం మరొకటి లేదన్నారు. ప్రతి గ్రామంలో 30-40 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని, ఆయా ఇళ్లకు రూ.5లక్షల చొప్పున అందిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 12 సీట్లనూ గెలుస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.


# త్వరలో తెలంగాణలో అధికారం

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



3హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి): త్వరలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లిలో ఆదివారం జరిగిన బీజేపీ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలేనని విమర్శించారు. హైదరాబాద్ ను ఈ రెండు పార్టీలు మజ్లిస్‌కు దారాదత్తం చేశాయని మండిపడ్డారు. హైదరాబాద్ ప్రజలు ఆలోచించి బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపడితే కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు ఎందుకు ఉలిక్కిపడుతున్నాయని ప్రశ్నించారు. ఇంటింటి సర్వేకు వెళ్లేది తెలంగాణ ఉద్యోగస్తులేనని, ఉద్యోగులపై కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు నమ్మకం లేదా అని ప్రశ్నించారు. ఉద్యోగస్తులను అవమానించేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పాతబస్తీలో అనేక దొంగనోట్లు ఉన్నాయని అక్కడ రోహింగ్యాలు, బంగ్లాదేశ్ నుండి వచ్చిన వాళ్లు ఉన్నారన్నారు. ఈ దేశం కానివాళ్ల పేర్లు ఓటర్ లిస్టులో ఉండటానికి వీలు లేదన్నారు. హైదరాబాద్ ను రక్షించడం కోసం ప్రజలంతా ఎస్ఐఆర్ లో పాల్గొనాలని అన్నారు. ఇది వరకు ఎస్ఐఆర్ ఏడెనిమిది సార్లు జరిగిందని అప్పుడు లేని ఇబ్బంది ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ఏ జిల్లా అయినా, ఏ రాష్ట్రం అయినా హైదరాబాద్ లో ఉంటే వాళ్లు ఓటు హక్కును ఇక్కడికి మార్పించుకోవచ్చన్నారు. ఎప్పుడైనా ఓటరు తాము నివాసం ఉంటున్న ప్రాంతానికి ఓటును మార్చుకోవచ్చని వివరించారు.

# గాంధీభవన్ 'ప్రజలతో ముఖాముఖి' కమిటీ



హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి) : గాంధీభవన్‌లో ప్రతి బుధవారం మంత్రులు, ప్రజాప్రతినిధులతో నిర్వహించే 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు టీపీసీసీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇంచార్జిగా పార్టీ సీనియర్ నేత సంగిశెట్టి జగదీశ్వర్ రావు, కన్వీనర్‌గా మద్దుల గాల్ రెడ్డిని నియమిస్తూ మహేశ్ కుమార్ గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలో సభ్యులుగా హైమావతి, మద్దెల సంతోష్ ముదిరాజ్, వంశీకృష్ణ పెండ్యాల నియమితులయ్యారు. మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమన్వయం చేసుకోవడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. అంతేకాకుండా, ప్రజలు ఇచ్చే అర్జీలపై సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సమస్యల పరిష్కారానికి తుది చర్యలు తీసుకునేలా ఈ కమిటీ పనిచేస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఘనంగా పీవీ జయంతి నరసింహారావు వేడుకలు



హైదరాబాద్,జూన్ 28(మనం,ప్రత్యేక ప్రతినిధి) : భారతరత్న, మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని పీవీ జ్ఞానభూమి (పీవీ ఘాట్) వద్ద వివిధ పార్టీలకు చెందిన నేతలు ఘనంగా నివాళులర్పించారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పీవీ సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ ఆర్థిక సంస్కరణలకు పునాది వేసిన మహానేతగా పీవీ నరసింహారావు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశానికి సమర్థవంతమైన నాయకత్వం అందించి భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడిగా ఆయన సేవలను కొనియాడారు. పీవీ నరసింహారావు ఆశయాలు, విలువలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చేసిన సేవలను దేశ ప్రజలు ఎప్పటికీ మరువలేరని నేతలు పేర్కొన్నారు. అనంతరం పీవీ సమాధి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, సీనియర్ రాజకీయ నాయకుడు కే. కేశవరావు , భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, దైవజ్ఞ శర్మలు తదితరులు పాల్గొన్నారు.

**మనందరికీ గర్వకారణం:**

ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు, బహుభాషా కోవిదుడు, రాజనీతిజ్ఞుడు భారతరత్న పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. గడ్డు కాలంలో దేశాన్ని భారీ సంక్షోభం నుండి గట్టెక్కించిన నరసింహారావు తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమని అన్నారు. పీవీ జయంతి సందర్భంగా ట్విట్టర్ వేదికగా ఆయనకు ఘన నివాళులర్పించారు. తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలను కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహించిందని తెలిపారు. వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరు పెట్టిందని పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్‌కు పీవీ మార్గ్ అని పేరు పెట్టడమే కాకుండా.. పీవీ అజరామర కీర్తిని చాటిచెప్పే విధంగా వారి ఎత్తయిన విగ్రహాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.

# మున్నూరు కాపు మహాసభ ఖ్యాతిని పెంచేలా పాలన

- అక్రమాలకు ఏమాత్రం తావు లేదు
- అందరూ మహాసభ గొడుగు కిందకి రావాలి
- మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి శ్రీనివాసరావు
- కాచిగూడ లో పాలకమండలి కార్యవర్గ సమావేశం
- పలు కీలక తీర్మానాలకు ఏకగ్రీవ ఆమోదం



హైదరాబాద్, జూన్ 28(మనంన్యూస్): ఎంతో గొప్ప చరిత్ర ఉన్న మున్నూరు కాపు మహాసభ ఖ్యాతిని మరింత పెంచేలా తమ పాలన కొనసాగుతోందని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి శ్రీనివాసరావు తెలిపారు. తమ హయాంలో అక్రమాలకు ఏమాత్రం తావు లేదని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు విడివిడిగా ఉన్న మున్నూరు కాపు అన్ని సంఘాలు ఏదో ఒక రోజు మహాసభ గొడుగు కిందికి వచ్చి తీరుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం కాచిగూడ లోని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన పాలకమండలి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. తీర్మానాలు: మున్నూరు కాపుల ప్రధాన వృత్తి వ్యవసాయం కావున, ఆర్థికంగా వెనుకబడిన మున్నూరు కాపు రైతులకు ఆర్థిక సాయం అందించాలన్న తీర్మానాన్ని ఆమోదించారు. 2.ఆర్థికంగా వెనుకబడిన మున్నూరు కాపు వర్గాల విద్యార్థులకు ఆర్థిక సహా యం అందించాలని తీర్మానించారు. 3.రాజకీయ పార్టీలకు అతీతంగా, ఆర్థికంగా, సామాజికంగా,రాజకీ యంగా మున్నూరు కాపులు ఎదగడానికి మ హాసభ అన్ని విధాలా సహకరిస్తుందని తీర్మానించారు. ఈ కార్యవర్గ సమావేశంలో మహాసభ ప్రధాన కార్య దర్శి గండు సతీష్ కుమార్, కార్యదర్శులు చల్మల్లి మహేష్ కుమార్, తోట శంకర్, గుండం రమేష్, బండారి శ్రీధర్, ఉప్పరి రమేష్ కుమార్, అల్లాడి సాయి, కటకం మహేష్, దయానంద్ బాబు, ఉపాధ్య క్షులు దువ్వ చందు, చెపూరి వెంకటేష్, ఆకుల యాదయ్య, కార్యాలయ కార్యదర్శి ఆకుల రాకేష్, మహాసభ కన్వీనర్లు దండు నరేందర్, సకుర్ ఉదయ్ చందర్, కార్య వర్గ సభ్యులు గర్దాస్ అంజయ్య, మించు నర్సింగ్, ఏనుగుల హరీష్, బండి వరుణ్, లోగిశెట్టి పద్మనాభం, పత్తి అనిల్, అమరం శ్యామ్, ముల్లే మహేష్, షేరీ మంజుభార్గవి, అడ్వకేట్ అన్నపూర్ణ,బండారు జ్యోతి, గిరిమాజి భాగ్యవతి, రామచంద్ర రెడ్డి, చిట్టి గారి నర్సింగ్ రావు, పిల్లి వెంకటేశ్వర్లు,వంశీ, రాఘవేందర్ ,షాకెల్లీ, మొలల వెంకటేష్ , సప్పిడి వెంక టేష్ , ఆకుల వెంకటేష్ , సామల వినోద్, కాసాల నర్సింగ్ రావు, నాయిని నరేష్ కుమార్, సుంకరి తిరుపతయ్య, సోమా రాజు అరవింద్ తదిత రులు పాల్గొన్నా రు.

# న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలి

● రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఎన్ జయ సూర్య



పలమనేరు జూన్ 28 మనం న్యూస్: చట్టాల ద్వారా ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడుతూ న్యాయ వ్యవస్థ పై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలిని రాష్ట్ర హైకోర్టున్యాయమూర్తి,జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి ఎన్. జయ సూర్య పేర్కొన్నారు. ఆదివారం పలమనేర్ పట్టణంలో కోర్టు సముదాయ భవనమునందు ఒకవవ అదనపు సివిల్ జడ్జి( జూనియర్ డివిజన్) కం-ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ భవన సదుపాయం ప్రారంభించారు.రెండవ వ అదనపు సివిల్ జడ్జి( జూనియర్ డివిజన్) కం- ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ భవన సదుపాయంపలమనేర్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కొన్ని మౌలిక వసతుల పనులను ప్రారంభించారు, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు, అనంతరం మొక్కను నాటారు. కోర్టులోని ప్రత్యేక సమావేశం మందిరంలో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జస్టిస్ డి.రమేష్, జస్టిస్ కె.మహేశ్వరరావు,జస్టిస్ టిసిడి శేఖర్, జిల్లా జడ్జ్ అరుణ సారిక, పలమనేర్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇషాద్ అలీ ఖాన్ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా ఎస్పీ తుషార్ డు డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు అడ్మినిస్ట్రేషన్ జస్టిస్ మరియు జిల్లా జడ్జి ఎన్ జయసూర్య మాట్లాడుతూపలమనేరులో మెరుగైన మౌలిక సదుపాయాలతో న్యాయస్థాన భవనం నిర్మించారన్నారు. న్యాయవాదులలో నూతన ఉత్సాహాన్ని పెంపొందించడానికి, ప్రజలకు న్యాయ వ్యవస్థ పై నమ్మకం కలిగించడంలో భాగంగా స్వయంగా కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందన్నారు.పలమనేరు న్యాయస్థాన ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒకటో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు మరియు రెండో అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులను ప్రారంభించిన సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ పలమనేరు బార్ అసోసియేషన్కు అభినందనలు తెలిపారు.

# పరిశోధనలే సమాజాభివృద్ధికి పునాది



● డాక్టర్ హెచ్. వినోద్ భట్

చిత్తూరు, జూన్ 28 మనం న్యూస్ : సమాజ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన పరిశోధనలు నిర్వహించి, వాటిని అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రచురించడం ద్వారా పరిశోధకులు విద్యా రంగంలో విశిష్ట గుర్తింపు పొందగలరని ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ అన్నారు. ది అపోలో యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ రీసర్చ్ ఆధ్వర్యంలో 'ది డాక్టరల్ జర్నీ: ఎసెన్షియల్ స్కిల్స్ ఫ్రమ్ రీసెర్చ్ టు పబ్లికేషన్' అంశంపై నిర్వహించిన నాణ్యమైన పరిశోధన, అంతర్జాతీయ ప్రచురణల వర్క్షాప్ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినోద్ భట్ మాట్లాడుతూ, పీహెచ్డీ పరిశోధన అనేది కేవలం డిగ్రీ సాధించే ప్రక్రియ మాత్రమే కాదని, సమాజానికి ఉపయోగపడే కొత్త విజ్ఞానాన్ని సృష్టించే బాధ్యత అని అన్నారు. పరిశోధకులు శాస్త్రీయ దృక్పథంతో, నైతిక విలువలను పాటిస్తూ పరిశోధనలు నిర్వహించాలని సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాల జర్నల్స్లో పరిశోధనా వ్యాసాలను ప్రచురించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిజిగ్నేట్ వైస్ చాన్సలర్ డా. నితిన్ ఎం. నాగర్కర్, రిజిస్ట్రార్ అనిల్ కుమార్ ఎస్., స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డా. జగదీశన్, వర్క్షాప్ కన్వీనర్, స్కూల్ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి, పరిశోధన విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.బి. హిమాబిందు, వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, పీహెచ్డీ గైడ్లు, పీహెచ్డీ పరిశోధక విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరిశోధన నుంచి అంతర్జాతీయ స్థాయి ప్రచురణ వరకు అనుసరించాల్సిన ఉత్తమ విధానాలపై ఈ వర్క్షాప్లో పరిశోధకులకు ఆచరణాత్మక మార్గదర్శనం అందించారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

కుక్కునూరు, జూన్ 28( మనం న్యూస్ ): స్థానిక మండల పరిధిలో కివ్వక సచివాలయం కార్యాలయం ఆవరణలో ఆదివారం వైద్య సిబ్బంది పల్స్ పోలియో చుక్కల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా మంత్రి గోపాల కృష్ణ మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో నిర్మూలనలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమీపంలోని పోలియో కేంద్రాలకు చిన్నారులను తీసుకువచ్చి చుక్కలు వేయించాలని కోరారు.ఒక వేల ఈరోజు ఏదయినా కారణంచే పోలియో చుక్కలు వేయడం కుదరకపోతే సంబంధిత వైద్య సిబ్బంది మీ గృహాలకు వచ్చి స్వయంగా వేస్తారని కావున తల్లిదండ్రులు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి స్నేహ, ఏఎన్ఎం సీతా,ఆశ కార్యకర్తలు బోళ్ల నాగమణి, సుజాత, రాజమ్మ పలువురు పాల్గొన్నారు.

# పాత్రికేయులు వృత్తి నైపుణ్యతలను పెంచుకుని సేవలందించాలి



● మంత్రి నిమ్మల రామానాయుడు

పాలకొల్లు,జూన్ 28,మనం ప్రతినిధి: పాత్రికేయులు ఎప్పటికప్పుడు నిరంతరం వృత్తి నైపుణ్యతను పెంచుకుని సేవలందించాలని ఏపీ రాష్ట్ర జలవణరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో సీఆర్ మీడియా ప్రెస్ అకాడమీ చైర్మన్ అధ్యక్షతన చైర్మన్ ఆల పాటి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజులపాటు శిక్షణ తరగతుల ముగింపు సభలో మంత్రి నిమ్మల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో పాత్రికేయులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా రెండు రోజులపాటు పునఃశ్చరణ శిక్షణ పొందిన పాత్రికేయులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అంతకుముందు రెండో రోజున శిక్షణ కార్యక్రమంలో క్రైం వార్తలు ఇవ్వడంపై మంగేష్,రూరల్ వార్తలు సమర్పణపై డి సోమసంద్రం,వాసవి తదితరులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి పాత్రికేయులు హాజరయ్యారు.

# వాహనంపై ప్రసన్న వేంకటేశ్వరస్వామి దివ్యదర్శనం

- సకల లోకాల పాలకుడిగా భక్తులకు అభయమిచ్చిన స్వామి వారు
- వైభవంగా కళ్యాణోత్సవం
- సోమవారం రాత్రి గరుడ సేవ




తిరుపతి జూన్28 మనం న్యూస్: అప్పలాయగుంటలో జరుగుతున్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు సర్వభూపాల వాహనంపై విచ్చేసి భక్తులకు దివ్య మంగళ దర్శనమిచ్చారు.రాత్రి 7 గంటలకు ప్రారంభమైన వాహనసేవలో గోవింద నామస్మరణల మధ్య స్వామివారు ఆలయ మాడవీధుల్లో విహరించారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని దివ్యానుగ్రహాన్ని పొందారు. అంతకుముందు ఉదయం 9.30 నుండి 11 గంటల వరకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. వైభవంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి కళ్యాణోత్సవంసాయంత్రం 4 గంటలకు శ్రీవారిని కళ్యాణ మండపానికి వేంచేపు చేయగా, 4.30 నుండి 6.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆర్జిత కళ్యాణోత్సవం వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, గోవింద నామస్మరణల మధ్య అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ దివ్యోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వీక్షించి స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది.

**సోమవారం ఉదయం మోహినీ అవతారం - రాత్రి గరుడసేవ**

జూన్ 29న సోమవారం ఉదయం 8 గంటలకు పల్లకిపై మోహినీ అవతారంలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. అదే రోజు రాత్రి 7.30 గంటలకు బ్రహ్మోత్సవాల్లో అత్యంత విశిష్టమైన గరుడ వాహనసేవలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారు భక్తులను అనుగ్రహించనున్నారు.

గరుడసేవకు అధిక సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో టీటీడీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ వాహనసేవలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న పర్యాటక మంత్రి కందుల దుర్గేష్

తిరుమల జూన్ 28 మనం న్యూస్: సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలోనూ అగ్రగామిగా దూసుకుపోవాలని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ప్రార్థించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆలయ సాంప్రదాయాల ప్రకారం ఆదివారం నిడదవోలు నియోజకవర్గ జనసేన నేతలతో కలిసి స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.అత్యంత నిష్ఠతో 'చాతుర్మాస దీక్ష'ను స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీక్ష ఎటువంటి విఘ్నాలు లేకుండా, నిరాకంటంగా, దిగ్విజయంగా పూర్తికావాలని ఆ శ్రీనివాసుడిని వేడుకున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల శ్రేయస్సు కోసం ఆయన పడుతున్న తపన, చేస్తున్న కృషి సంపూర్ణంగా సఫలీకృతం కావాలని, అందుకు ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుఖసంతోషాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. మన ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా, అత్యంత వేగంగా పుంజుకుని, ప్రజలందరి ఆకాంక్షలకు ప్రతిరూపమైన అద్భుత రాజధానిగా త్వరలోనే సాకారం కావాలని స్వామివారి పాదాల చెంత ప్రార్థించినట్లు ఆయన వెల్లడించారు. 'రాష్ట్ర సంక్షేమం, ప్రజా రాజధాని నిర్మాణంపై శ్రీవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆశిస్తున్నానన్నారు.

## సమానతకు ఊపిరి పోయాలి..!

కాలే కడుపుల తండ్లాటలో
సగటు బ్రతుకు మాడిపోకూడదు
చలువదనాల భరోసా నీడలో
కలకాలం జీవించేలా చేయాలి
అంటీ అంటని అవరోధాల కింద
నమ్మకం నలిగిపోకూడదు
ఇచ్చిన మాటకు ఊతమై నిలవాలి
ఎవరు ఏమన్నా సరే
యుద్ధం మొదలైపోయినా సరే
కోరలు చాచే బల్ల కింద చేతులలో
అమాయకత్వం నలిగిపోకూడదు
ఎర్రపొద్దును అడ్డు పెట్టి
మలిపొద్దుకు న్యాయం జరగాలి
గోడ కింద గుసగుసలకు
నోరు నొక్కి మూత పెట్టాలి
ధర్మానికి కవచంలా ఊతమై కదలాలి
చిన్నచూపు చురుకుదనానికి
కోరలు తెంచి ముందుకెళ్ళాలి
బడుగు గుడిసెల్లో బ్రతుకు దీపం వెలగాలి
గింజులాటల్లో పొద్దు గడిపే తనానికి
కళ్లెం తొడిగి దారిలో పెట్టుకోవాలి
గీత గీసే హద్దులకు చరమగీతం పాడి
సమానతకు పట్టాభిషేకం చేయాలి
ఎవరు ఏమనుకున్నా సరే
కింద చూపు తనాన్ని తొక్కిపెట్టి
న్యాయ దేవత కళ్ళకు గంతలు విప్పాలి
హక్కులపై ఉక్కపాద ధోరణికి
పిడికిలి బిగిస్తూ నినదిస్తూ కదలాలి
అక్రమాల పుట్టల్ని పెకిలిస్తూనే
నిక్కచ్చి స్వభావానికి ఆజ్యం పోయాలి
ఎదుగుదలకు అడ్డుకట్ట వేసే తాంత్రికానికి
ఎదురేగుతూ పోరాటం చేయాలి
వితండవాదపు తాండవానికి
నియంత్రణకై లక్ష్మణ రేఖ గీయాలి
వాగ్ధానపు వక్ర ఘాటు విస్తరించకముందే
సమాజాన్ని జాగృతం చేయాలి
ఎవరు ఏమన్నా సరే
మానవతను బ్రతికించడం కోసం
సమానతకు ఊపిరి పోయాలి
తారతమ్యాల గోడలను
అడ్డు తొలిగిస్తూ అడుగుల్ని కదపాలి

**- నరెద్దుల రాజారెడ్డి**
9666016636

# విశ్వహితమే పరమ ధర్మమన్న 'విశ్వంభర'



తెలుగు సాహిత్య చరిత్రలో మైలు రాయిగా నిలిచిన గ్రంథం 'విశ్వంభర'. కవి సామ్రాట్, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సి. నారాయణరెడ్డి 1992లో రచించిన ఈ మహాకావ్యం 24 అధ్యాయాలు, 2036 పద్యాలతో అలరారుతుంది. 1996లో దేశ అత్యున్నత సాహిత్య పురస్కారం జ్ఞానపీఠ్ అవార్డు ఈ కావ్యానికే దక్కింది. విశ్వమానవ సౌభ్రాతృత్వం, ధర్మసంస్థాపన ఈ కావ్యానికి ప్రాణం.

సినారె ఈ కావ్యానికి మహాభారతం చివరి ఘట్టాన్ని,అంటే కురుక్షేత్ర యుద్ధానంతర కాలాన్ని వస్తువుగా ఎంచుకున్నారు. కృష్ణుడు, రుక్మిణి, సత్యభామ, ఉద్ధవుడు ప్రధాన పాత్రలు. యుద్ధం అయిపోయింది. కానీ యుద్ధం తర్వాత ఏమి మిగిలింది? లక్షలాది మంది సైనికుల కళేబరాలు, అనాథలైన పిల్లలు, విధవలైన స్త్రీలు, శిథిలమైన రాజ్యాలు.

ఈ నేపథ్యంలో కృష్ణుడు 'ధర్మసంస్థాపన' ఎలా చేస్తాడు? అధికారం చేతికి వచ్చిన తర్వాత మనిషి ధర్మం తప్పకుండా ఎలా ఉండాలి? స్త్రీ-పురుష సంబంధాలు, రాజు-ప్రజ సంబంధాలు, మనిషి-ప్రకృతి సంబంధాలు ఎలా ఉండాలి? అనే ప్రశ్నలకు సినారె పౌరాణిక పాత్రల నోట ఆధునిక సమాధానాలు చెప్పించారు. ఇది కృష్ణుడి జీవిత చరిత్ర కాదు. యుద్ధానంతర పునర్నిర్మాణ కావ్యం. 1945లో రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచం ఎదుర్కొన్న సమస్యలకు, నేడు రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధాల మధ్య మనం అడుగుతున్న ప్రశ్నలకు సినారె 1992లోనే సమాధానం రాశారు.


'విశ్వంభర' సాంప్రదాయ పద్య కావ్యం. శతక, ద్విపద, తేటగీతి, సీస, మత్తేభ, శార్దూల పద్యాలు కావ్యానికి అందం తెచ్చాయి. సినారె సంస్కృత సమాసాలు వాడినా, అవి కఠినంగా అనిపించవు. కారణం ఆయన భాషలోని లయ, మాధుర్యం.
'విశ్వంభర వినుమా, విశ్వహితమే పరమ ధర్మము'
విశ్వజనీనమగు ప్రేమయే విశ్వసౌభ్రాతృత్వ మూలము
ఇలాంటి పంక్తులు చదువుతుంటే కావ్యం చదవడం లేదు, ఒక మంత్రం జపిస్తున్నట్టు అనిపిస్తుంది. ప్రతి అధ్యాయం ఒక ప్రత్యేక సమస్యను చర్చిస్తుంది. 'ధర్మవిచారణ', 'స్త్రీమహిమ', 'ప్రకృతి వందనం', 'యుద్ధానంతర వేదన' వంటి అధ్యాయాలు స్వతంత్ర వ్యాసాలుగా చదవదగినవి. ఈ నిర్మాణం వల్ల పాఠకుడు అలసిపోడు. ప్రతి అధ్యాయం చివరలో ఒక కొత్త ఆలోచన మిగులుతుంది.

'విశ్వంభర' కావ్య సారం ఇదే. కులం, మతం, జాతి, దేశం అనే కుంపట్లు మనిషి సృష్టించినవే. నిజానికి 'మానవుడే కులం, మానవత్వమే మతం' అని సినారె కృష్ణుడి నోట చెప్పించారు. యుద్ధంలో ఓడిపోయిన కౌరవుల భార్యలను, అనాథ పిల్లలను కృష్ణుడు ఎలా ఆదుకుంటాడో చూపించి, ఓడినవాడు శత్రువు కాదు, మనిషే అనే సందేశం ఇచ్చారు.

నేడు సరిహద్దుల పేరుతో కొట్టుకుంటున్న ప్రపంచానికి ఇంతకంటే పెద్ద సందేశం ఏముంటుంది? కురుక్షేత్రం తర్వాత పాండవులకు అధికారం వచ్చింది. కానీ అధికారం రాగానే మనిషి మారుతాడు. సినారె ఈ ప్రమాదాన్ని కృష్ణుడి ద్వారా హెచ్చరిస్తారు. 'రాజు ధర్మం తప్పితే రాజ్యం నాశనం అవుతుంది' అని స్పష్టంగా చెప్పారు. నేటి రాజకీయ నాయకులు, కార్పొరేట్ అధినేతలు, అధికారులు - అధికారం ఉన్న ప్రతి ఒక్కరూ చదవాల్సిన పాఠం ఇది. అధికారం అంటే దోచుకోవడం కాదు, భరించడం అని 'విశ్వంభర' అనే పేరే గుర్తు చేస్తుంది.

### ఆరంభం

నేను పుట్టక ముందే
నెత్తి మీద నీలి తెర
కాళ్ళ కింద ధూళి పొర
ఆ తెరకు అద్దిన అద్దాల బిళ్లల్లో
మిణుగురులు కనురెప్పలు మిటకరించాయి
చిచ్చుముద్దల్లోంచి
చిమ్ముకొచ్చిన పచ్చి వెలుగులు
పాలమీగడల్లా పరుచుకున్నాయి
బురద నవ్వింది కమలాలుగా
పువ్వు నవ్వింది భ్రమరాలుగా
పుడమి కదిలింది చరణాలుగా
జడిమ కదలింది హరిణాలుగా
నీటికి రెక్కలు మొలిచి నింగినందుకుంది
నింగికి అడుగులు కదిలి నేలనందుకుంది
వేయి తోటలను నరికిన చేయి
పూయిస్తుందా ఒక్క పువ్వును
ఉర్వీతలాన్ని వణికించిన శక్తి
ఒక్క హృదయాన్ని జయిస్తుందా...
మనసుకు తొడుగు మనిషి
మనిషికి ఉడుపు జగతి
ఇదే విశ్వంభరా తత్వం
ఇదే అనంత జీవిత సత్యం....




1990లలోనే సినారె స్త్రీ పాత్రలను ఎంతో ప్రగతిశీలంగా చిత్రించారు. రుక్మిణి ఆదర్శపత్ని, త్యాగమూర్తి అయితే, సత్యభామ తెగువ కలిగిన, ప్రశ్నించే స్త్రీ. సత్యభామ కృష్ణుడితో 'ధర్మం' గురించి వాదిస్తుంది. భర్త మాట వినే బొమ్మ కాదు, స్వతంత్ర ఆలోచన కలిగిన భార్యగా ఆమెను చిత్రించడం సినారె గొప్పదనం. యుద్ధానంతరం విధవలైన స్త్రీల బాధను, వారికి సమాజం ఇచ్చే అవమానాన్ని సినారె కంటతడి పెట్టుకుంటూ వర్ణించారు. 'స్త్రీమహిమ' అధ్యాయం స్త్రీవాద సాహిత్యానికి దీటుగా నిలుస్తుంది.

సినారె కురుక్షేత్ర యుద్ధాన్ని వీరగాథగా చిత్రించలేదు. యుద్ధం తర్వాత మిగిలిన శవాల కుప్పలు,రక్తపు కాలువలు, ఏడుస్తున్న పిల్లలను చూపించి 'యుద్ధం పరిష్కారం కాదు' అని గట్టిగా చెప్పారు. 'గెలిచినవాడు ఎవడు? ఓడినవాడు ఎవడు? రెండు వైపులా తల్లులు ఏడుస్తున్నారు కదా' అనే భావం కావ్యమంతా ప్రతిధ్వనిస్తుంది. నేడు ప్రపంచంలో జరుగుతున్న ప్రతి యుద్ధానికి ఇది వర్తిస్తుంది.

'విశ్వంభర' అంటే భూమిని భరించేవాడు. కాబట్టి భూమి తల్లి. సినారె 'ప్రకృతి వందనం' అధ్యాయంలో చెట్లు, నదులు, పర్వతాలను దేవతలుగా పూజించమన్నారు. 1992లోనే పర్యావరణ విధ్వంసం గురించి ఆందోళన చెంది, 2026లో మనం ఎదుర్కొంటున్న గ్లోబల్ వార్మింగ్ సమస్యకు ఆనాడే పరిష్కారం సూచించారు. 'ప్రకృతిని దోచుకోకు, పోషించు' అనేది కావ్యంలోని మరో ముఖ్య సందేశం.సంస్కృత పదాలు వాడినా అవి తెలుగు మట్టి వాసన కోల్పోలేదు. కొత్త పదాలు సృష్టించారు. పాత భావాలకు కొత్త రూపం ఇచ్చారు. ఉదాహరణకు 'విశ్వజనీన ప్రేమ' అనే పదబంధం సినారె సృష్టే. ఇది 'సార్వత్రిక'కు సరైన తెలుగు పదంగా నిలిచిపోయింది.

1992లో రాసినా 2026లో కూడా ప్రాసంగికం. యుద్ధం, అధికారం, పర్యావరణం - ఈ మూడు సమస్యలు శాశ్వతం. పురాణాన్ని తీసుకుని నేటి సమస్యలు చర్చించిన తీరు అపూర్వం. ఈ కావ్యం వల్లనే సినారెకు 1996లో జ్ఞానపీఠ్ వచ్చింది. తెలుగువారికి దక్కిన రెండవ జ్ఞానపీఠ్ ఇది.


సోషల్ మీడియా యుగంలో మనం 'లైక్'ల కోసం బతుకుతున్నాం. ద్వేషం, విద్వేషం, ట్రోలింగ్ పెరిగిపోతున్నాయి. దేశాలు సరిహద్దుల కోసం కొట్టుకుంటున్నాయి. ప్రకృతిని నాశనం చేస్తున్నాం.ఇలాంటి సమయంలో 'విశ్వంభర' చదివితే మనకు మూడు విషయాలు అర్థమవుతాయి. కులం కాదు, డబ్బు కాదు, మానవత్వమే పెద్దది. పదవి వచ్చిందని విర్రవీగకు, సేవ చేయి. భూమి తల్లిని దోచుకోకు, కాపాడు అని అంతర్లీన అర్థం ప్రబోధిస్తోంది. సినారె చివరి అధ్యాయంలో చెప్పినట్టు 'ధర్మం అంటే గుడిలో దీపం పెట్టడం కాదు. ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టడం. దుఃఖంలో ఉన్నవాడికి ధైర్యం చెప్పడం'.

'విశ్వంభర' ఒక పుస్తకం కాదు.ఇది తెలుగువారి సాంస్కృతిక పరమైన అమూల్యమైన ఆస్తి. ప్రతి ఇంట్లో, ప్రతి లైబ్రరీలో, ప్రతి పాఠశాలలో ఉండాల్సిన గ్రంథం. కవి సినారె ఈ కావ్యం ద్వారా మనకు ఇచ్చిన వరం 'విశ్వహితమే పరమ ధర్మము' అనే సూత్రం. మనం ఈ సూత్రాన్ని పాటిస్తే చాలు, ప్రపంచంలో సగం సమస్యలు తీరిపోతాయి.ప్రతి తెలుగు విద్యార్థి తన జీవితంలో ఒక్కసారైనా 'విశ్వంభర' చదవాలి. చదివి, ఆచరించాలి. అప్పుడే సినారె కలానికి నిజమైన నివాళి.

**- సుధాకర్.ఏ.వి**
9000674747

# ముళ్ళపూడి నవ్వులలో సత్య సందేశం

తెలుగు సాహిత్యంలో హాస్యాన్ని ప్రబోధకంగా, సామాజికంగా, మానవీయంగా మలచిన సృజన శీలుల్లో ముళ్ళపూడి వెంకటరమణ అగ్రగణ్యులు. నవ్వుల్లోనూ జీవన పాఠాలు, మాటల్లోనూ మానవతా విలువలు నిక్షిప్తమై ఉండేలా ఆయన రచనలు సాగేవి. హాస్యాన్ని అపహాస్యంగా కాక, ఆత్మ విశ్లేషణకు దారితీసే సాధనంగా మార్చిన కళాకారుడిగా వెంకటరమణ చిరస్మరణీయులయ్యారు.



1931 జూన్ 28న తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరంలో జన్మించిన ఆయన చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయారు. కుటుంబ పోషణ బాధ్యత తల్లిపై పడి, చిన్ననాటి నుంచే జీవితాన్ని సమీపంగా అనుభవించే పరిస్థితులు ఏర్పడ్డాయి. రాజమండ్రిలో బాల్యం, మద్రాసులో విద్యాభ్యాసం సాగినా - చదువు కన్నా జీవితమే ఆయనకు గొప్ప గురువు అయింది. తెలుగు భాష మీద ప్రేమ, సాహిత్యంపై ఆసక్తి ఆయనను రచయితగా తీర్చిదిద్దాయి.

వెంకటరమణ రచనా ప్రస్థానం చిన్న కథలతో మొదలై, నవలలు, వ్యాసాలు, బాల సాహిత్యం, సినీ సంభాషణలు తదితర రంగాలకు విస్తరించింది. మానవ సంబంధాల సౌమ్యత, మధ్య తరగతి జీవన విశేషాలు, సమాజపు ద్వంద్వ ధోరణులపై హాస్యమయం అయిన లోతైన వ్యాఖ్యానం ఆయన రచనల విశిష్టత. తేటతెల్లమైన భాష, నుడికారంలో నైసర్గిక ప్రవాహం, పాత్రల సహజత - ఇవన్నీ కలగలిసి ఆయన రచనలను అందరికి ఆప్యాయంగా మలిచాయి. 'బుడుగు' అనే చిన్నారి పాత్ర ఆయనకు అజరామర గుర్తింపును తీసుకు వచ్చింది. పిల్లవాడి అమాయకపు దృష్టికోణం ద్వారా పెద్దల ప్రపంచాన్ని అన్వయించడం, వ్యంగ్యంగా కాక తార్కికంగా చూపడం ఆ రచన విశిష్టత. పిల్లలు నవ్వుతూ చదివే కథల్లో పెద్దలకు జీవితాన్ని అర్థం చేసుకునే సందేశాలుండేవి. 'కొసరు కొమ్మచ్చి', 'చింత చిగురు', 'ఇంట్లో పుట్టిన బిల్లు', 'కొత్త జగత్తు', 'అరగంటా అందాల తీన్మార్' వంటి రచనలు కూడా తనదైన హాస్య చిత్రణకు నిలువెత్తు ఉదాహరణలు.

వెంకటరమణ కాలమిస్టుగానూ ఖ్యాతి గాంచారు. ముఖ్యంగా 'ఆంధ్ర జ్యోతి'లో 'రమణక్కి రామాయణం' శీర్షికతో వచ్చిన వ్యాసాలు సామాజిక అంశాలను సరళంగా, వినోదాత్మకంగా సమీక్షించేవి. ఆయన కలం సామాన్యుడి శబ్దానికి ప్రతిధ్వనిలా మారింది. చక్కటి చమత్కారం, వ్యంగ్యం, విలక్షణమైన హాస్య వర్ణన ఆయన శైలిలో అంతర్లీనంగా కలిసి ఉండేది. ఆనందవాణి, ఆంధ్రభూమి, విశాలాంధ్ర వంటి పత్రికల పాఠకులందరికీ ఆయన పేరు సుపరిచితమైంది. వెంకటరమణ సాహిత్య జీవితంలో బాపు పాత్ర అనన్య సామాన్యం. బాపు బొమ్మలకు వెంకటరమణ పదాలు జోడైనపుడు ఆ కలయిక కళాపరంగా, సాహిత్యపరంగా ఒక కొత్త తరహా శైలిని తెలుగు ప్రపంచానికి పరిచయం చేసింది. ఈ ఇద్దరి అనుబంధం స్నేహానికి, సృజనాత్మకతకు, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలిచింది. వీరిద్దరి కలయిక వల్లే ఎన్నో బాల సాహిత్య రచనలు, బొమ్మల పుస్తకాలు, ముద్రిత రూపాల్లో వెలుగులోకి వచ్చాయి.

సినీరంగంలో కూడా ఆయన ప్రభావం అంతే విస్తృతమైనది. బాపు దర్శకత్వంలో రూపొందిన 'ముత్యాల ముగ్గు', 'సీతాకోక చిలుక', 'పెళ్లి పుస్తకం', 'స్వర్ణ కమలం', 'రాధాకృష్ణ', 'అభిలాష' వంటి చిత్రాలకు ఆయన రచనలు, సంభాషణలు హృదయాన్ని తాకేలా ఉండేవి. తెలుగు భాషకు ఒదిగిన సంభాషణలు, ముద్దు ముద్దుగా పలికే పద ప్రయోగాలు ఆయన సంభాషణల్లో ప్రధాన ఆకర్షణ. ఆ సినిమాల్లో భావోద్వేగం, హాస్యం, సంస్కృతి అన్నీ కలగలిసి ఒక సౌందర్యాన్ని సృష్టించేవి. ఆయన రచనల్లో హాస్యం ఎప్పుడూ హుందాగా, పరిమితి కోల్పోకుండా, చింతనకు ఆహ్వానం ఇచ్చేలా ఉండేది. ద్వేషం లేకుండా విమర్శించ గలిగిన తీరే ఆయన రచనా శైలికి ఉమ్మడి లక్షణం. హాస్యం అనేది ఓ జ్ఞాన పరమైన ప్రకటనగా రూపాంతరం చెందుతుంది. ఈ తత్వాన్ని ప్రతిపాదించిన రచయితలలో ఆయన ముందు వరుసలో నిలిచారు. తెలుగు సాహిత్యంలో హాస్యాన్ని తక్కువ చేసి చూడడాన్ని ఆయన రచనలు ఖండించాయి. ఆయన రచనల శక్తి - ఒక హాస్యపు పదంతో కన్నీటి కారక సత్యాన్ని కూడా చెప్పగలిగే సామర్థ్యంలో ఉంది. చిన్న కథలు, కాలమ్ వ్యాసాలు, బాల కథలు, సినిమాల సంభాషణలు - అన్ని రూపాల్లోనూ ఆయన తనదైన ముద్ర వేసుకున్నారు. ఆయన రచనా సంపద తెలుగుకు ఒక సాంస్కృతిక సంపద. పాఠకుల హృదయంలో చిరకాలం నిలిచిపోయేలా చేసిన శక్తి ఆయన పదాల్లో, భావాల్లో, హాస్యంలో ఉంది. 2011 ఫిబ్రవరి 24న ఆయన భౌతికంగా కన్ను మూసినా, ఆయన కలం సృష్టించిన సాహిత్యం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. ముళ్ళపూడి వెంకటరమణ రచయితగా మాత్రమే కాకుండా, ఒక యుగ కర్తగా, తెలుగు హాస్యానికి ఓ అపూర్వ, అపురూప పాత్రధారుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతారు.తెలుగు పాఠకుల హృదయంలో నవ్వుల వెనక నిగూఢమైన జీవన సత్యాన్ని ప్రతిబింబించిన చిరస్థాయి కాంతివంతమైన కలం - ముళ్ళపూడి వెంకటరమణకే సొంతం.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

# బాల గేయ సాహిత్య ఆద్యులు గిడుగు సీతాపతి

బాల సాహిత్యరచయితల్లో ప్రథముడిగా, ప్రముఖుడిగా భావించ బడతారు గిడుగు వెంకట సీతాపతి.



1800 సంవత్సరానికి పూర్వం బాల సాహిత్యమనేది ఎక్కువగా కనిపించేది కాదు. ఉన్నా అది లిఖితం కానిదే. జానపద సాహిత్యంలో అంతర్భాగమై ఉండేది. 1819లో పిల్లల కోసం విక్రమార్కుని కథలు పుస్తకం అచ్చయ్యింది. ఆనాటి నుంచి బాలసాహిత్యం ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సాహిత్యంగా వచ్చింది. 20వ శతాబ్ది ప్రారంభంలో అధునిక తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలు ఆంగ్ల భాషా సాహిత్య ప్రభావ కారణంగా పరిణమించినట్లే బాలసాహిత్య ప్రక్రియ కూడా ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల వచ్చింది. పిల్లలు చదివి అర్థం చేసుకో గల సాహిత్యం ఈ వికాస దశలోనే వెలువడింది. బాల సాహిత్యంతో గిడుగు వెంకట సీతాపతికి విడదీయ రాని సంబంధం ఉంది.

సీతాపతి 1885వ సంవత్సరం జనవరి28 వ తేదీన విశాఖపట్నం జిల్లా భీమునిపట్నం తెలుగు వ్యావహారిక భాషోద్యమసారథి అయిన గిడుగు వెంకటరామ మూర్తి దంపతులకు జన్మించారు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చరిత్రలో పట్టభద్రులై కొంతకాలం పర్లాకిమిడిలో చరిత్ర ఉపన్యాసకులుగా పని చేశారు. వ్యావహారిక భాషోద్యమం లోను, సవర భాషోద్ధరణ లోను తండ్రికి కుడిభుజంగా నిలిచి విశేషానుభవం గడించారు. రైతుబిడ్డ, స్వర్గసీమ, పల్నాటి యుద్ధం, భక్తిమాల వంటి కొన్ని చలనచిత్రాల్లోను మరియు కొన్ని నాటకాల్లోను నటించారు. మాగంటి బాపినీడు సంపాదకత్వంలో వెలువడిన ఆంధ్ర సర్వస్వానికి అనేక వ్యాసాలు రాశారు. తెలుగులో భాషాసమితి ఏర్పడినప్పుడు తెలుగు విజ్ఞాన సర్వస్వానికి ప్రధాన సంపాదకుడిగా నియమితులయ్యారు. చరిత్ర - రాజనీతి శాస్త్ర సంపుట సంపాదక వర్గంలో ప్రముఖ పాత్ర పోషించారు. సూర్యరాయాంధ్ర నిఘంటువు చివరి దశలో ఆయన సంపాదకత్వం వహించారు. ఆయన రచనల్లో ముఖ్యమైనవి భారతీ శతకం, సరస్వతీ విలాసం, కొద్దిమొర్ర కువలయావళీ నాటిక మొదలై నవి. బైబిల్ మూడు సువార్తల్ని సవర భాషలోకి అనువదించారు. కేంద్ర సాహిత్య అకాడమీ వారి అభ్యర్థనపై తెలుగు సాహిత్య చరిత్రను ఇంగ్లీషులోకి అనువదించారు. '' తెలుగులో చంధోరీతులు' అనే గ్రంథానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి పురస్కారం లభించింది. ఆయనను ఆంధ్రవిశ్వకళా పరిషత్ కళా ప్రపూర్ణ బిరుదుతో గౌరవించింది. గిడుగు ఇంగ్లీషు రచనల్లోని విశిష్టతను గుర్తించి వాషింగ్టన్లోని అంతర్జాతీయ అకాడమీ డి.లిట్ ప్రదానం చేసింది. సీతాపతి రాసిన రచనలన్నీ ఒక ఎత్తు కాగా, బాలల కోసం సృష్టించిన సాహిత్యం మరొక ఎత్తు. ఈయన చిలకమ్మ పెళ్లి, ఎలుకా - పిల్లి, రైలుబండి, ఈగా-సాలీడు మొదలైన రచనలు 1907-1909 మధ్యకాలంలో 'వివేకవతి' పత్రికలో ప్రచురిత మయ్యాయి. ఆనాడు బాలగేయాలకు అసలు ఆదరణే వుండేది కాదు. రాతలు కాకుండా పిల్లలు మెచ్చేవి చిరకాలం మనసులో నిలిచే కథలు, కబుర్లు తేలిక భాషలో చెప్పాలనేవారు సీతాపతి. తర్వాత 1940 సంవత్సరంలో సీతాపతి ''భారతి' సాహిత్య మాస పత్రికకు సంపాదకులైనప్పుడు బాలలకోసం ఉపయుక్త రచనలు చేయమని కవులకు, రచయితలకు ప్రబోధించారు. అలా ప్రేరేపితులైన, నూతనోత్సాహ భరితులైన కవులు, రచయితలు బాలల కోసం రాసిన గేయాల్ని గేయకథల్ని, చిన్న కథల్ని 1955 సంవత్సరంలో 'బాలానందం' అనే అనే శీర్షికతో పుస్తకరూపంలో ముద్రించారు. 1958 సం.లో బాలవినోదం అనే గేయసంపుటాన్ని ప్రచురించారు. కేంద్ర ప్రభుత్వ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం స్థాపించిన బాలసాహిత్య రచనాలయాల్ని నిర్వహించి యువ రచయితలకు శిక్షణ కూడా యిచ్చారు. ఎందరో, కవులకు రచయితలకు మార్గ దర్శకులయ్యారు.

**- ఆర్కేఎస్**
9440595494

## జ్ఞాపకాల సమాధులు

కొంతమంది మనుషులు
జీవితపు మట్టిబాటల్లో నడిచి
వెళ్లిపోరు
హృదయాల నేలలో విత్తనాలై రాలి,
అక్షయ అరణ్యాలవుతారు!
వారి మాటలు
కాలపు గాలిలో కలిసిపోవు,
వర్షం తాకిన నేల నుంచి ఎగిసే
మట్టి పరిమళంలా మళ్లీ మళ్ళీ
ప్రతిధ్వనిస్తుంటాయి
కొంతమంది నిష్క్రమణ
ఒక మనిషి దూరం కావడం కాదు
ఇంటి దీపస్తంభం ఆరిపోవడం,
ఆకాశపు నడిబొడ్డున నక్షత్రం
రాలిపోవడం!
వారి జ్ఞాపకాలు
గుండెల్లో నిర్మించిన నిశ్శబ్ద
సమాధులు కావు
ప్రతి కన్నీటి చుక్కలో మొలిచే
అమర పుష్పాల తోటలు!
కాలమనే దొంగ
చిత్రాలను దొంగిలించగలడు,
గొంతు స్వరాన్ని చెరిపేయగలడు
కానీ.. ప్రేమతో చెక్కిన
స్మృతులను తాకలేడు.
వారు లేని ఆ కుర్చీ
ఇంకా వారి స్పర్శ కోసం
ఎదురుచూస్తూనే ఉంటుంది
వారు మూసేసిన ఆ పుస్తకం
ఇంకా వారి వేలిముద్రల
వెచ్చదనాన్ని శ్వాసిస్తూనే
ఉంటుంది!
జ్ఞాపకం అంటే...
మరణానికి వ్యతిరేకంగా మనిషి
ప్రకటించిన అత్యంత గొప్ప
తిరుగుబాటు కవిత!
శరీరాలు మట్టిలో లీనమైపోతాయి,
కానీ మంచితనం...
కాలానికి అందని గుహల్లో
అనంత ప్రతిధ్వనిగా నిలిచి
ఉంటుంది.
కొంతమంది మనుషులు
వెళ్లిపోయాక మరింత విరాట్రూపం
దాలుస్తారు
వారి లేమి ఒక శూన్యం కాదు,
మన ఆత్మలో ఉదయించే మరో
సూర్యుడు!
అందుకే...
ప్రేమించిన వారి కోసం జ్ఞాపకాల
సమాధులు కట్టొద్దు,
వారి మంచితనాన్ని జీవితాల్లో
ప్రతిష్టించుకోవాలి!
అప్పుడు వారు
స్మృతుల రాతి ఫలకాలపై నిర్జీవ
అక్షరాలుగా కాదు,
ప్రతి మంచి పనిలో,
ప్రతి ప్రార్థనలో,
ప్రతి హృదయ స్పందనలో,
శాశ్వతంగా జీవిస్తూనే ఉంటారు!




**- యండి. ఉస్మాన్ ఖాన్**

# జ్ఞానపీఠ నవలా సాహిత్య కిరణాలు

### శ్రీ లాల్ శుక్లా హిందీ నవలాకారుడు

హిందీ భాషలో వ్యంగ్య రచయితగా ప్రసిద్ధి పొందిన శ్రీ లాల్ శుక్లా డిసెంబరు 31, 1925న ఉత్తరప్రదేశ్ లోని లక్నో జిల్లా అత్రౌలిలో జన్మించారు. భారతదేశంలో స్వాతంత్ర్యం తరువాత దిగజారుతున్న నైతిక విలువలకు సంబంధించిన ఇతివృత్తాలను నవలలుగా మలిచిన గొప్ప హిందీ రచయిత శ్రీ లాల్ శుక్లా. ఆయన రచనలు భారతీయ గ్రామీణ, గామీణపట్టణ సమ్మిళిత జీవితాల్లోని లోటుపాట్లను వ్యంగ్యంగా ఎత్తిచూపాయి. 25 పైగా పుస్తకాలు రచించించిన ఆయన రాసిన అత్యుత్తమ రచన 'రాగ్ దర్బారీ' నవల. ఆయన రచనలలో 'ఇల్లు' (మకాన్ ), 'సూనీ ఘాట్ సూర్యుడు'(సూనీ ఘాట్ కాసూరజ్) ,'తొలి మజిలీ' (పెహ్లా పడావ్), 'బిస్రాంపూర్ సాధువు' (బిస్రాంపూర్ కా సంత్) ముఖ్యమైన నవలలు.1954లో మొదలయిన ఆయన సాహిత్య వ్యాపకం హిందీ సాహిత్య ప్రపంచంలో ఒక గొప్ప సాహిత్య కృషికి బీజం వేసింది. హిందీ భాషకు ఆయన చేసిన విశేష సేవలకు గానూ అనేక అత్యున్నత పురస్కారాలు అందుకున్నారు. 1969లో సాహిత్య అకాడమీ అవార్డు ఆయన ప్రసిద్ధ నవల 'రాగ్ దర్బారీ'కి దక్కింది. 2009 సంవత్సరానికి గానూ (అమర్ కాంత్తో కలిసి సంయుక్తంగా) భారత ప్రభుత్వం నుండి ప్రతిష్ఠాత్మక పద్మ భూషణ్ పౌర పురస్కారం పొందారు. ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం 'శ్రీ లాల్ శుక్లా స్మృతి ఇఫ్కో సాహిత్య సమ్మాన్' పురస్కారాన్ని రైతుల జీవితాలు, వ్యవసాయం,గ్రామాలను తమ సాహిత్య ఇతివృత్తాలుగా రచనలకు అందిస్తున్నారు. ప్రజల బాధలు అద్దంపట్టేలా గొప్ప సృజన చేసిన శ్రీలాల్ శుక్లా అక్టోబరు 28, 2011న లక్నోలో మరణించారు.

పంజాబీ సాహిత్యంలో అమృతా ప్రీతమ్ తర్వాత భారతదేశ అత్యున్నత సాహిత్య పురస్కారమైన జ్ఞానపీఠ్ అవార్డు అమృతా ప్రీతం తర్వాత రెండవ పంజాబీ రచయిత గురుదయాల్ సింగ్ రాహి అందుకున్నారు. 1957 లో 'భాగన్వాలే' అనే చిన్న కథతో తన సాహిత్య వృత్తిని ప్రారంభించిన ప్రసిద్ధ గురుదయాల్ సింగ్ రాహి జనవరి10,1933న పంజాబ్ ప్రావిన్సులోని బైని ఫాతేలో జన్మించారు. బాల్యంలో సింగ్ పెయింటింగ్ పట్ల ఆసక్తి కలిగి ఉండేవాడు. కాని క్రమంగా అతను విద్యాభ్యాసనపై తన ఆసక్తిని పెంచుకున్నాడు. 1962లో ఉపాధ్యాయుడుగా ఉద్యోగంలో చేరాడు. పట్టుదలతో ఆయన ఇంగ్లీష్,చరిత్రలో తన బి.ఎ, 1967లో ఎం.ఎ చదివాడు. పంజాబీ విశ్వవిద్యాలయం పాటియా లాలో ప్రొఫెసర్గా 1995లో పదవీ విరమణ పొందారు. ఆయన 1964లో 'మార్హి డా దీవా' నవలను ప్రచురించడంతో నవలా రచయితగా గుర్తింపు పొందాడు. పంజాబీ ఫిక్షన్లో మొదటి దళిత హీరో పాత్రను పరిచయం చేసిన నవల ఇది. ఆయన మొత్తం 10 నవలలు, 12 కథల సంపుటాలు, నాటకాలు మరింకా పిల్లల కోసం 9 పుస్తకాలను రచించారు. ఆయన అందుకున్న ప్రముఖ పురస్కా రాలలో జ్ఞానపీఠ్ అవార్డు

1999లో, పద్మశ్రీ పురస్కారం 1998లో,సాహిత్య అకాడమీ అవార్డు1975లో అట్లాగే 1986లో సోవియట్ ల్యాండ్ నెహ్రూ అవార్డు కలవు. గురుదయాల్ సింగ్ పద్మశ్రీ అవార్డు తిరస్కరించే అవకాశాలున్నాయన్న వార్తలు మీడియాలో వచ్చాయి. ఆ వార్తల్ని గురుదయాల్ సింగ్ ఖండించారు. అవార్డుల తిరస్కరణ క్షణికావేశంతో కూడినదిగా అభిప్రాయపడ్డాడు. పేదలు,దళితులు, వెనుకబడిన తరగతుల ప్రజలు కేంద్రంగా రచన చేసిన,జ్ఞానపీఠ పురస్కారం గెలుచుకున్న గురుదయాల్ సింగ్ భటిండాలో ఆగస్టు16,2016న తన 83 సంవత్సరాల వయస్సులో అనారోగ్యంతో మరణించారు.

మళయాల సాహిత్యంలో అత్యంత గౌరవాదరణలు గలిగిన రచయితలలో ఒకరైన ఎమ్.టి. వాసుదేవన్ నాయర్ జూలై 15,1933న కేరళలోని పాలక్కాడ్ జిల్లాలోని కుడల్లూర్ గ్రామంలో జన్మించారు. ఎమ్టి సాహిత్య కృషి వైవిధ్య భరితమైనది. నవలలు, కథానికలు, స్క్రీన్ప్లేలు, యాత్రా రచనలు, సాహిత్య విమర్శ మరియు పిల్లల పుస్తకాలు వంటివి ఇందులో ఉన్నాయి. ఆయన కథలలో చాలా వరకు నాయర్ కుటుం బాల దుస్థితిని ప్రతిబింబిస్తాయి. 1950-1990ల మధ్య కాలంలో ఆయన ఇరవైకిపైగా కథానికల సంపుటాలను రచించారు. ఆయన రచనల సారాంశం చూస్తే 'స్వయంగా అనుభవించే వేదన' ఉంటుంది. 'నాలఅఊట్టు', 'కాలం', 'అసురవిత్తు', 'మంచు', 'రండమూళం', 'విలపయాత్ర', 'అరబి ప్పొన్ను' (ఎన్.పి. మహమద్లో కలిసి రాసినది), 'పాతిరావుమ్ పకల్ వెలి చవుమ్' వంటివి ఆయన రాసిన నవలలు. దాదాపు 18 కథా సంకలనాలు అతని పేరు మీద ఉన్నాయి. 1996లో జ్ఞానపీఠం అవార్డును గెలుచుకున్నారు. 1985లో 'రండమూజం' వాయలార్ అవార్డును, 'స్వర్గం తురక్కున్న సమ యం' 1986లో కేరళ సాహిత్య అకాడమీ అవార్డును కైవసం చేసుకుంది. 'కలాం' 1970లో కేంద్ర సాహిత్య అకాడమీ, 'నాలుకెట్టు'కి కేరళ సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఎమ్.టి2005లో 'పద్మభూషణ్' అందుకు న్నారు. వాసుదేవన్ నాయర్ డిసెంబర్ 25,2024న కేరళలోని కోజికోడ్ లో తుదిశ్వాస విడిచారు.

**- డా.టి.రాధాకృష్ణమాచార్యులు**
9849305871

# పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

- పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



జగిత్యాల, జూన్ 28 (మనం ప్రతినిధి): ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించి పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగిత్యాల పట్టణంలోని మోతెవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ దేశం పోలియో నిర్మూలనలో చారిత్రాత్మక విజయాన్ని సాధించినప్పటికీ, ఆ విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. పోలియో చుక్కలు పూర్తిగా సురక్షితమైనవని, పిల్లల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత అవసరమని తెలిపారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పోలియో రహిత జగిత్యాల జిల్లాగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలియో కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించి తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, పోలియో బూత్లలో కార్యక్రమం సజావుగా కొనసాగుతోందని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య రక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వబోమన్నారు. పోలియో నివారణలో ప్రతి డోస్ ఎంతో విలువైనదని చెప్పారు. ప్రజలు అపోహలను నమ్మకుండా ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండేందుకు పోలియో చుక్కలు అత్యంత ప్రభావవంతమైన రక్షణ అని వివరించారు. ఆరోగ్య శాఖ సిబ్బంది సేవలను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అభినందించారు జిల్లాలోని అన్ని మండలాల్లో పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు ప్రతి పోలియో బూత్ వద్ద అవసరమైన మందులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సుజాత, వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి చుక్క.. ప్రతి చిన్నారికి రక్షణ

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్




పెద్దపల్లి జూన్ 28 (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ, అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత తెలంగాణ సాధించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పోలియో చుక్కలు జీవితాంతం రక్షణ కల్పిస్తాయని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో పోలియో కేంద్రాలను అందుబాటులో ఉంచిందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ రాష్ట్రంలో ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆధునిక ఆసుపత్రిగా అభివృద్ధి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రమోద్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్, కౌన్సిలర్ కొట్టే స్వరూప, పట్టణ కౌన్సిలర్లు, వైద్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధనకు ఐక్యంగా కదలాలి



- బీసీ జేఏసీ జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష
- నేడు బీసీల ఆత్మీయ సమావేశం
- హాజరుకానున్న జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

పెద్దపల్లి,జూన్ 28 (మనం ప్రతినిధి): రాష్ట్రంలో, దేశంలో వెనుకబడిన తరగతుల హక్కుల సాధన కోసం బహుజన వర్గాలన్నీ ఏకతాటిపైకి రావాలని బీసీ జేఏసీ చైర్పర్సన్ దాసరి ఉష పిలుపునిచ్చారు.జూన్ 29న ఉదయం 11 గంటలకు పెద్దపల్లిలోని ఆర్యవైశ్య భవనంలో బీసీల ఆత్మీయ సమావేశం మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.ఈ కార్యక్రమానికి జాతీయ స్థాయిలో బీసీల పక్షాన పోరాడుతున్న ప్రముఖ నాయకులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.ఈ సందర్భంగా శ్రీమతి ఉష మాట్లాడుతూ దేశ జనాభాలో 65 శాతం ఉన్న బీసీలు,ఏ రాజకీయ పార్టీలో ఉన్నా సరైన ప్రాధాన్యత దక్కక చిన్నచూపుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మనం మన హక్కుల కోసం,రిజర్వేషన్ల సమర్థవంతమైన అమలు కోసం, విద్యావంతులైన యువతకు ఉద్యోగ అవకాశాల కోసం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని ఆమె పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీలకు ఉన్నట్లుగా బీసీలకు రక్షణ కల్పించే చట్టాలు లేకపోవడం వల్ల,అగ్రవర్ణాల దాడులు మరియు అగాయిత్యాలు పెరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.నాగర్ కర్నూల్,నల్గొండ వంటి ప్రాంతాల్లో జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు.రేపటి సమావేశానికి బీసీ బిడ్డలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి,తమ ప్రాంత సమస్యలను జాజుల శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లాలని శ్రీమతి ఉష కోరారు. జాతీయ స్థాయిలో ఈ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేలా ఆయన ద్వారా చర్యలు తీసుకునేందుకు ఈ సమావేశం ఒక వేదిక కావాలని ఆమె ఆకాంక్షించారు.ఈ మీడియా సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్,వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్,ముఖ్య నాయకులు బిక్షపతి, కె.రమేష్,కలవేణి రవి,ఆసరి రాజయ్య, అబ్దుల్ మాలిక్,శ్రావణ్,అజీమ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి

- రాజ్యాంగ విలువలను కాపాడుతూ బహుజన సమాజం ఐక్యంగా ముందుకు సాగాలి
- బత్తుల నరేష్ ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు
- ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహణ



జగిత్యాల జూన్ 28(మనం న్యూస్): జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఈ ఆదివారం ఘనంగా జరిగింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బత్తుల నరేష్, ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బత్తుల నరేష్, ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు మాట్లాడుతూ అంబేద్కర్ పేరు కేవలం స్మరించుకోవడానికే కాకుండా ఆయన చూపిన మార్గాన్ని ఆచరణలో అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అణగారిన, వెనుకబడిన వర్గాలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కులు కల్పిం చేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ద్వారా సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి రక్షణ కవచమని, దానిని పరిరక్షించడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్యే ప్రధాన ఆయుధమని, యువత చదువుతో పాటు రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. బహుజన సమాజం కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ఐక్యంగా నిలబడి సామాజిక మార్పుకు కృషి చేయా లని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక న్యాయానికి పునాది వేసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరానికి దిక్సూచిగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమాన హక్కులు, స్వాభిమానం, ఆత్మగౌరవం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. అంబేద్కర్ భావజాలాన్ని గ్రామాలు, పట్టణాల స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఇంటికి చేర్చడం, యువతలో సామాజిక బాధ్యత పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మరియు సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, మట్టిపూలు పత్రిక సంపాదకులు తక్కళ్ళ దేవయ్య, దళిత క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముద్దమల్ల ఆనంద్ ప్రవీణ్ కుమార్, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ గొడిసెల అశోక్ రాజ్, భారతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, జిల్లా దళిత సంఘాల సీనియర్ నాయకులు దుమాల గంగాధర్, సిరికొండ మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, రుద్ర మనోహర్, దాస ఒడ్ల కమలాకర్, సంకె మహేష్, కిష్టంపేట మాజీ సర్పంచ్ జాన గోపి, లక్ష్మణ్,చిర్ర రవి, దేవి అంజి, తదితర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక





సుల్తానాబాద్ జూన్ 28 (మనం న్యూస్): సుల్తానాబాద్ రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో జరిగాయి. ఎన్నికల ప్రక్రియను ఏ. బుచ్చిరెడ్డి, అబ్దుల్ ఖాలీక్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో క్లబ్ ఉపాధ్యక్షులుగా ఏ. రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం. రవీందర్, గేమ్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా డి. రమేష్, ఆర్థిక కార్యదర్శిగా వై. శ్రీధర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎం. రాజేంద్ర ప్రసాద్, డి. దామోదర్ రావు, వీ. రామ్మూర్తి, కే. మైసయ్య, ఎం. ప్రవీణ్ కుమార్, వి లక్ష్మణ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు ఏ. రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, క్లబ్ సభ్యులకు ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలను అందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. సుల్తానాబాద్ రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక సుల్తానాబాద్ రిక్రియేషన్ క్లబ్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగిన వార్షిక సర్వసభ్య సమావేశంలో జరిగాయి. ఎన్నికల ప్రక్రియను ఏ. బుచ్చిరెడ్డి, అబ్దుల్ ఖాలీక్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో క్లబ్ ఉపాధ్యక్షులుగా ఏ. రామేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం. రవీందర్, గేమ్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా డి. రమేష్, ఆర్థిక కార్యదర్శిగా వై. శ్రీధర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఎం. రాజేంద్ర ప్రసాద్, డి. దామోదర్ రావు, వీ. రామ్మూర్తి, కే. మైసయ్య, ఎం. ప్రవీణ్ కుమార్, వి లక్ష్మణ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షుడు ఏ. రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, క్లబ్ సభ్యులకు ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలను అందించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. నూతన నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులకు పలువురు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించిన శాసనసభ విప్ దాట్ల సుబ్బరాజు



ముమ్మిడివరం,జూన్ 28,మనం న్యూస్.: ఐపోలవరం మండలం కేశనకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పోలియో చుక్కల కార్యక్రమం డాక్టర్ ఎం ఎస్ రాజేష్ బాబు మరియు డాక్టర్ ఉమా నాగవర్ష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐ. పోలవరం పంచాయతీ భాణాపురం అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కేంద్రంను శాసనసభ విప్ మరియు శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు ) చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. అదనపు జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ భరత లక్ష్మీ కొమరగిరి కోలావారిమెరకలో మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎంఎస్ రాజేష్ బాబు, డాక్టర్ ఉమా నాగవర్ష, హెల్త్ సూపర్వైజర్ కాటాడి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూటు సూపర్వైజర్ జీవిఎల్ నారాయణ మరియు ఎస్ శ్రీనివాస్, మొబైల్ సూపర్వైజర్ కాటాడి రమేష్, హెల్త్ అసిస్టెంట్స్ సిహెచ్ గణేష్ గౌడ్ మరియు ఎం రమేష్ ఎమ్ ఎల్ హెచ్ పీ లు, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో 98% పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు



బోయినపల్లి, జూన్ 28(మనం న్యూస్ ):- బోయిన్పల్లి పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి దొంగతనం కేసును కేవలం కొద్ది రోజుల్లోనే ఛేదించారు. నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి చోరీకి గురైన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారు. వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ శనివారం ఈ వివరాలను వెల్లడించారు.

పోలీసుల కథనం ప్రకారం.. బోయిన్పల్లి మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కోరెపు పెద్దులు ఈ నెల 25న తన కుటుంబ సభ్యులతో కలిసి ఊరిలో జరుగుతున్న ఒక వివాహ వేడుకకు వెళ్లారు. ఇదే అదనుగా భావించిన దుండగుడు, ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించాడు. బీరువాలో దాచిన సుమారు 3 గ్రాముల బంగారు పుస్తెలు, రూ. 10,000 నగదుతో పాటు ఒక రెడ్మీ మొబైల్ ఫోన్ను ఎత్తుకెళ్లాడు. బాధితుడు ఇంటికి వచ్చి చూసుకునే సరికి దొంగతనం జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన సొత్తు విలువ సుమారు రూ. 35 వేలు ఉంటుందని అంచనా వేశారు.

బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న బోయిన్పల్లి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్ నిపుణులు, సాంకేతిక ఆధారాలు నిఘా సమాచారంతో నిందితుడు సార్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి మధు (21) గా గుర్తించారు. వృత్తిరీత్యా డ్రైవర్ అయిన మధును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, తనే దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు.

నిందితుడి వద్ద నుండి 3 గ్రాముల బంగారు పుస్తెలు, రెడ్మీ మొబైల్ ఫోన్ను పోలీసులు రికవరీ చేశారు. అయితే చోరీ చేసిన రూ. 10,000 నగదును అప్పటికే ఖర్చు చేసినట్లు నిందితుడు ఒప్పు కున్నట్లు పోలీసు లు తెలిపారు నిందితుడు మధు సాధారణ దొంగ కాదని, అతనిపై గతంలోనే వేర్వేరు పోలీస్ స్టేషన్లలో 6 చోరీ కేసులు నమోదై ఉన్నాయని సీఐ తెలిపారు. గతంలో ఇతనిపై పీడీ యాక్ట్ కింద కూడా కేసు నమోదై జైలుకు వెళ్లినట్లు దర్యాప్తులో తేలిందని తెలిపారు నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

కేసు నమోదైన కొద్ది రోజుల్లో నే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడిని పట్టుకున్న బోయిన్పల్లి ఎస్ఐ ఎన్. రమాకాంత్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుళ్లు జగదీష్, భూమయ్య, కానిస్టేబుళ్లు అచ్యుత్, లక్ష్మీనారాయణలను వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రతి చిన్నారికి రెండు చుక్కలు వేసి పోలియోపై శాశ్వత విజయం సాధిద్దాం

- పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి కుటుంబం బాధ్యత
- ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



పోడూరు జూన్ 28 మనం న్యూస్ : పోలియోపై సాధించిన విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాలంటే ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి ప్రతి పల్స్ పోలియో విడతలో తప్పనిసరిగా రెండు చుక్కలు వేయించాలని. పోలియో రహిత భారతదేశాన్ని కాపాడే బాధ్యత ప్రతి తల్లిదండ్రిపైనా ఉందని.ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్యక్రమానికి సహకరించాలి.ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలకు దూరం కాకుండా చూడడమే మనందరి కర్తవ్యం అని ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ పిలుపునిచ్చారు. పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా ప్రకటించినప్పటికీ, కొన్ని దేశాల్లో ఇప్పటికీ పోలియో వ్యాధి కొనసాగుతున్నందున తిరిగి మన దేశంలోకి ప్రవేశించకుండా ముందస్తు రక్షణ చర్యగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు.పోలియోపై దేశం సాధించిన విజయాన్ని శాశ్వతంగా నిలబెట్టాలంటే ప్రతి చిన్నారికి ప్రతి విడతలో పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ డి. సుప్రజ, డాక్టర్ శ్రీ వాసవి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు, జిల్లా నాయకులు రుద్రరాజు రవి రాజు, పోడూరు గ్రామ అధ్యక్షులు బొంతు కాశి విశ్వనాథం, మాజీ ఆసుపత్రి అభివృద్ధి సంఘం అధ్యక్షురాలు రుద్రరాజు సుజాత, సహకార సంఘం అధ్యక్షులు డి. పురుషోత్తముడు, మాజీ ఉపసర్పంచ్ శిలాబోయిన జయరామకృష్ణ, తెలుగు రైతు సంఘం మండల అధ్యక్షులు బొక్క సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కవురు ఈశ్వరరావు, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి కె.బి.కె.ఎస్. రమేష్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి జె. సత్యనారాయణతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణానికి కృషి చెయ్యండి

- ప్రత్తిపాడు బిఎస్పి నేత గునపర్తి అపురూప్
- పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన బీఎస్పీ నేత




శంఖవరం జూన్ 28 మనం ప్రతినిధి: ప్రత్తిపాడు నియోజకవర్గంలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ గునపర్తి అపురూప్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గల శంఖవరం అంబేద్కర్ కాలనీలో ఆదివారం 'పల్స్ పోలియో' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఎస్పి నేత గునపర్తి అపు.రూప్ కొంతమంది చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఏదైనా కారణంతో పోలియో కేంద్రల వద్ద చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారులను గుర్తించి, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎన్ఎం గ్లోరీ,పి. పార్వతి, ఆశ వర్కర్లు జక్కల సూర్యకాంతం, కోగూరి నాగమణి, చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యను ఆయుధంగా మార్చుకోవాలి

**పిల్లుట్లలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ**
**సమానత్వానికి ప్రతీక ఈ విగ్రహం**
**మంత్రి దామోదర్ రాజనర్సింహ**




హైదరాబాద్, జూన్ 28(మనంన్యూస్): మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ విగ్రహం సమానత్వానికి ప్రతీక, సామాజిక న్యాయానికి చిహ్నమని మంత్రి అన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఆశాజ్యోతిగా, ప్రతి యువకుడికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేడ్కర్ జీవితం మనందరికీ ఆదర్శమని మంత్రి తెలిపారు. చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొని, చదువుతో ప్రపంచాన్ని గెలిచారని అన్నారు. 'పుట్టుక మన చేతిలో ఉండదు, కానీ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో మన చేతిలోనే ఉంటుంది' అనేది ఆయన ఇచ్చిన గొప్ప సందేశమని గుర్తు చేశారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ బహుభాషావేత్త అని, ఆర్థిక, రాజకీయ, న్యాయశాస్త్రం, చరిత్ర అన్నింటిలో నిష్ణాతుడని మంత్రి కొనియాడారు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాడారని, అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమించారని తెలిపారు. దేశానికి ఆయన అందించిన అత్యంత గొప్ప కానుక భారత రాజ్యాంగమని, రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, గౌరవప్రదమైన జీవితాన్ని అందించిందని అన్నారు. అందుకే ఆయనను భారత ప్రజాస్వామ్య శిల్పిగా పిలుస్తామన్నారు. బాబాసాహెబ్ చెప్పిన మార్గంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, మానవ గౌరవం కోసం అందరం కలిసి ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు. యువత అంబేడ్కర్ జీవితాన్ని చదవాలని, రాజ్యాంగాన్ని తెలుసుకోవాలని, విద్యను ఆయుధంగా మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జి రాజిరెడ్డి, అంబేడ్కర్ సంఘం నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చుక్కల మందుకు చక్కటి స్పందన

**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో పల్స్ పోలియో 95 శాతం**

గజ్వేల్, జూన్ 28 మనం న్యూస్: చుక్కల మందుకు చక్కటి స్పందన ప్రజల నుండి లభించింది. ఆదివారం ఉదయం నుండి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో అంగన్వాడి కేంద్రాల్లో బస్టాండ్ లో ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద పిల్లలకు చుక్కల మందు వేయించడం కనిపించింది . గజ్వేల్ పట్టణంలోనే కాకుండా మండలంలోని వివిధ గ్రామాల్లో కూడా భారీ సంఖ్యలో కేంద్రాల వద్దకు చిన్న పిల్లల తల్లిదండ్రులు తరలిరావడం వారికి చుక్కల మందు వేయించడం కనిపించింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఈరోజు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో 4,720 మంది పిల్లల గాను 4,442 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని 95 శాతం వ్యాక్సినేషన్ జరిగి గజ్వేల్ మున్సిపాలిటీలో పల్స్ పోలియో కార్యక్రమం జీవితంలో మొదటి రోజు విజయవంతమైందాని సోమవారం, మంగళవారం రోజులు ఇల్లు, ఇల్లు తిరుగుతూ పోలియో చుక్కలు వైద్య సిబ్బంది, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, మిగిలిపోయిన పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని అంగవైకల్యం నుండి విముక్తి పొందాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బల్బీర్ సింగ్ తెలిపా రు.

జాలిగామ గ్రామంలో సర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్ ఉప సర్పంచ్ కొమురయ్య గ్రామ సెక్రెటరీ మహమ్మద్ అజారుద్దీన్ ఏ ఆన్ ఏం అనిత. వార్డు సభ్యుల చిట్యాల ఎల్లం మంకిడి కరుణాకర్ రసముల కర్ణాకర్ నాని ఆశా వర్కర్లు అరుంధతి లవణ్య లు పాల్గొని చిన్నారులకు వేయించడం జరిగింది. గజ్వేల్ పట్టణంలోని వివిధ వార్డుల్లో కూడా కౌన్సిలర్లు పాల్గొని వారి వార్డులోని చిన్నపిల్లలకు చుక్కల మందులు వేయించలా చూశారు.



# న్యాయం జరిగే వరకు పోరాడుతా



యు.కొత్తపల్లి జూన్ 28 ( మనం న్యూస్): రమణక్కపేట గ్రామానికి చెందిన చింతపల్లి శ్రీరామ శంకరిని బిడ్డలు పుట్టలేదని భర్త వదిలేయడంతో భర్త ఇంటి వద్ద గత కొద్ది రోజులుగా ధర్నా చేస్తుంది తనకు న్యాయం జరిగే వరకూ పోరాడతానని చావు రేవు భర్త ఇంటి వద్ద తేల్చుకుంటారని ఆమె ఆదివారం తెలిపారు పిల్లలు పుట్టడం లేదని భర్త మురళి రెడ్డి వేరే యువతని పెళ్లాడి మోసం చేయడం దానిపై నాగులపల్లి లో అత్తవారి ఇంటిముందు గత రెండు రోజులుగా బయటయించి న్యాయం చేయాలని కోరుతుంది ఆమె రెండు కాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన తెలుపుతుండడంతో గ్రామస్తులు ఆమెకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మురళి రెడ్డి దగ్గర బంధువు కావడంతో తమ బంధువులే పిల్లలు పుట్టడం లేదని తన భర్తకు వేరే అమ్మాయితో పెళ్లి జరిపించారని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని శ్రీరామ శంకరి తెలిపారు

# చుక్కల మందుతో పిల్లలకు చక్కని నిండు జీవితం

- రఘునందన్ రావు, ఎంపీ



సిద్దిపేట జూన్ 27; మనం ప్రతినిధిః పోలియో చుక్కల మందును ఐదు సంవత్సరాల వయసు లోపు ఉన్న తమ పిల్లలు తప్పనిసరి వేయించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సిద్దిపేట పట్టణంలోని నాసర్ పుర పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో ప్రారంభ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా తమ పిల్లల జీవితాలను కాపాడుకోవాలని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరి తల్లిదండ్రులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని పోలియో చుక్కలు వేయించుకోవాలని, తమ పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కే. హైమావతి నాసర్పుర పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి విచ్చేసి ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 1995 సంవత్సరం నుంచి పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈరోజు నిర్వహిస్తున్న పల్స్ పోలియోలో ఈరోజు పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తున్నారని, జిల్లాలో అర్హులైన పిల్లల సంఖ్య 94, 321 వీరి కోసం జిల్లావ్యాప్తంగా 568 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేశామని,32 ట్రాన్సిస్ట పాయింట్ల ద్వారా బస్టాండు, రైల్వే స్టేషన్ లో, మరియు 37 మొబైల్ టీం ల ద్వారా ఇటుక బట్టీలు, వలస వచ్చిన, క్వారీ లో పనిచేసే, పిల్లలకు మొదలగు ప్రదేశాల్లో నివసిస్తున్న పిల్లలను మొబైల్ టీం ల ద్వారా వారిని గుర్తించి చుక్కలు వేస్తారని, ఈరోజు చుక్కల కేంద్రానికి రాని పిల్లలకు 29 సోమవారం మరియు 30 మంగళవారము ఆశ, అంగన్వాడి, ఆరోగ్య కార్యకర్తలు, ఇంటింటికి వెళ్లి చుక్కలు వేసుకుని పిల్లలను గుర్తించి చుక్కలు వేస్తారని ఈ అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు వినియోగించుకొని మన జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాశాఖ ఐసిడిఎస్, గ్రామపంచాయతీ ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు వైద్య ఆరోగ్య శాఖతో సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఌట. సిహెచ్ ధనరాజ్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఌట. దీప్తి ప్రియాంక ఌఌట. వినోద్ ్ౖరాఇ, ౠడ ౠఖ్ౢలు డాక్టర్ మహేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్,డెమో నవీన్ కుమార్, ఏఉ సత్యనారాయణ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల బంగారు భవిత కోసం పోలియో చుక్కలు వేయించాలి

- మరో రెండు రోజుల పాటు ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ పంపిణీ
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీ హెచ్ సీ లో పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేసిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, జూన్ -28(మనం ప్రతినిధి ):-పిల్లల బంగారు భవిత కోసం తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. జ పోలియో వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని సుందరయ్య నగర్ అర్బన్ పీ హెచ్ సీ లో ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పల్స్ పోలియో ప్రత్యేక శిబిరం పెట్టి వ్యాక్సిన్ పంపిణీ చేస్తుందని తెలిపారు. పోలియో రహిత దేశమని, 0 నుంచి 5 ఏండ్ల లోపు పిల్లలకు తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. పోలియో రహిత దేశం అలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. పిల్లలు వ్యాక్సిన్ వేసుకుంటే భవిష్యత్తు లో కూడా పోలియో బారి నుంచి రక్షణ ఉంటుందని తెలిపారు. జిల్లాలో మొత్తం ఐదేండ్లలోపు 41,147 మంది పిల్లలు ఉన్నారని, వారందరికీ జిల్లా వ్యాప్తంగా 393 బూత్ లు ఏర్పాటు చేసి వ్యాక్సిన్ పంపిణీకి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయించామని వివరించారు. విద్యా శాఖ, జిల్లా సంక్షేమ శాఖ ప్రచారం, వైద్య ఆరోగ్య శాఖ వ్యాక్సిన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని రద్దీ ప్రాంతాల్లో వ్యాక్సిన్ వేస్తారని పేర్కొన్నారు. మరో రెండు రోజులు వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే వ్యాక్సిన్ పిల్లలకు వేయించాలని, దీంతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు చదువు, ఆటల్లో రాణిస్తారని, వారి బంగారు భవితకు మేలు చేకూరుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, డీఎం హెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగేంద్ర బాబు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం పాటుపడుదాం

- ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పక పోలియో చుక్కలు వేయించాలి
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 28 (మనం బ్యూరో): పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడుతూ ముందుకు వెళ్లాలని అదేవిధంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ సమీపంలో (ఎం సి హెచ్ ) సెంటర్ (దూద్ దవఖాన) లో నిర్వహించిన జాతీయ పల్స్పొలియో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పలువురు చిన్నారులకు చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,...ఐదేళ్ల లోపు బాల బాలికలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం దేశ ఆరోగ్య రంగంలో అత్యంత కీలకమైన ప్రజారోగ్య కార్యక్రమమని పేర్కొన్నారు. దేశాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులను జీవితాంతం పోలియో వ్యాధి నుంచి రక్షించి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించవచ్చునన్నారు. ప్రతి తల్లిదండ్రిలు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తోందని తెలిపారు.

**జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ**

పోలియో రహిత సమాజం కోసం తల్లిదండ్రులు అందరూ తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా పోలియో చుక్కలును వేయించాలని సూచించారు. జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ వైద్య ఆరోగ్యశాఖ జిల్లా వ్యాప్తంగా పిల్లలందరికీ పోలియో చుక్కల మందు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సంధ్య కిరణ్మయి, వైద్య సిబ్బంది, పిల్లలు, తల్లిదండ్రులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

- జిల్లాలో లక్షా 624 మంది చిన్నారులకు పోలియో చుక్కలు
- లక్షా 17 వేల 500 డోసులు రంగంలో సిద్ధం... - 631 పోలియో కేంద్రాల ద్వారా వంద శాతం లక్ష్యం సాధించాలి
- చెంచుపెంటలు, తండాలలో పోలియో చుక్కలపై ప్రత్యేక దృష్టి
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 28 (మనం బ్యూరో): పుట్టిన ప్రతి బిడ్డ ఐదేళ్లలోపు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. నాగర్కర్నూల్ జిల్లాలో పోలియో రహిత సమాజ నిర్మాణమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమన్నారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పిలుపునిచ్చారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన ఆస్పత్రిలో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణతో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో ఏర్పాటు చేసిన పోలియో బూత్లు, వ్యాక్సిన్ నిల్వలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తల సేవలు, రవాణా సౌకర్యాలు, ప్రచార కార్యక్రమాలు తదితర అంశాలపై అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి పోలియో కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ...., పోలియో శాశ్వత వైకల్యానికి దారితీసే అత్యంత ప్రమాదకర వ్యాధి అయినప్పటికీ, కేవలం రెండు చుక్కల వ్యాక్సిన్తో దానిని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. జిల్లాలోని ప్రతి తల్లిదండ్రి తమ ఐదేళ్లలోపు పిల్లలను సమీపంలోని పోలియో కేంద్రానికి తీసుకువచ్చి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకుండా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మొదటి రోజు పోలియో కేంద్రాలకు రాని చిన్నారులను గుర్తించి తదుపరి రోజుల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నల్లమల్ల అటవీ ప్రాంతంలోని గిరిజన తండాలు, మారుమూల గ్రామాలు, వలస కూలీల పిల్లలు, నిర్మాణ కార్మికుల పిల్లలు, బస్టాండ్లు తదితర ప్రాంతాల్లో ఉన్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్థాయి సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. పోలియో రహిత భారతదేశాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. .....ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ..., జిల్లాలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు 1,00,624 మంది చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ పోలియో చుక్కలు వేయించేందుకు 1,17,500 డోసుల పోలియో వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 631 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వీటిలో గ్రామీణ, పట్టణ పోలియో బూత్లతో పాటు బస్టాండ్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాన్సిట్ బూత్లను ఏర్పాటు చేశామని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 20 మండలాలు, 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తూ అయన తెలిపారు. మొదటి రోజు మిగిలిన చిన్నారులను తదుపరి రెండు రోజుల పాటు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయించి 100 శాతం లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో వేసుకోక మిగలొద్దు

- రాష్ట్ర ప్రత్యేక అధికారి వెంకటరమణ
- బిక్కనూరు పీహెచ్సీలో పల్స్ పోలియో బూత్ పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ వెంకటరమణ
- జిల్లాలో 1,03,678 మంది ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల లక్ష్యం.

కామారెడ్డి, జూన్ 28 (మనం జిల్లా ప్రతినిధి): జిల్లాలోని ఐదేళ్లలోపు అర్హులైన 1,03,678 మంది చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని, ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా ఆరోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రత్యేక అధికారి, జాయింట్ డైరెక్టర్ డా. వెంకటరమణ సూచించారు. జాతీయ పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన కామారెడ్డి జిల్లాలో పర్యటించి బికనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పల్స్ పోలియో బూత్ను పరిశీలించారు. అనంతరం ఓ చిన్నారికి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలోని ఐదేళ్లలోపు మొత్తం 1,03,678 మంది చిన్నారులకు 100 శాతం పోలియో చుక్కలు వేయడం ఆరోగ్య శాఖ ప్రధాన లక్ష్యమని చెప్పారు. వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఎం.పీ.హెచ్.ఏలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పని చేసి ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకుండా చూప్రతి ఇంటికి గుర్తులు తప్పనిసరిగా వేయాడాలని ఆదేశించారు. సర్వే తదుపరి ప్రతి ఇంటికి గుర్తులు తప్పనిసరిగా వేయాలి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జె. వెంకటి మాట్లాడుతూ., మొదటి రోజు బూత్లలో, రెండో, మూడో రోజుల్లో ఇంటింటి సర్వే నిర్వహించి పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి ఇటుక బట్టీలు, పరిశ్రమలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాలు, ప్రాజెక్టు ప్రాంతాలు వంటి ప్రత్యేక ప్రాంతాలను విస్తృతంగా సందర్శించి అక్కడ ఉన్న ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని అధికారులను ఆదేశించారు.



పోలియో నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రోహిత్ కుమార్, చలపతి, వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ బ్రిడ్జ్ క్రీడకు కొత్త ఊపు అందిస్తున్న పార్క్సన్స్

- కార్టముండి బోనస్ ప్లేయింగ్ కార్డ్స్




హైదరాబాద్, జూన్28 (మనంన్యూస్): బోనస్ 5వ ఆసియా బ్రిడ్జ్ కప్ అధికారికంగా గోవాలో ప్రారంభమైంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్కు పార్క్సన్స్ కార్టముండి యొక్క బోనస్ ప్లేయింగ్ కారడ్స్ అధికారిక స్పాన్సర్గా మద్దతు అందిస్తున్నాయి. ఈ అసోసియేషన్ ద్వారా భారతదేశపు ప్రముఖ ప్లేయింగ్ కార్డ్స్ బ్రాండ్లలో ఒకటైన బోనస్, ఆసియాలోని అత్యున్నత బ్రిడ్జ్ ఛాంపియన్షిప్తో భాగస్వామ్యం చేసుకుంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న మైండ్ స్పోర్ట్గా బ్రిడ్జ్ క్రీడ పెరుగుతున్న ప్రాధాన్యతను ఈ అసోసియేషన్ మరింత బలోపేతం చేస్తోంది.ఈ అసోసియేష్ను వ్యాఖ్యానిస్తూ, మిస్టర్ కపిల్ కేజ్రీవాల్, సీఈఓ మేనేజింగ్ డైరెక్టర్, పార్క్సన్స్ కార్టముండి ప్రైవేట్ లిమిటెడ్ అయిన ఇలా అన్నారు: నాణ్యత, మన్నిక మరియు విశ్వసనీయత అనే విలువలపై నిర్మితమైన బోనస్, దశాబ్దాలుగా భారతదేశవ్యాప్తంగా తరతరాల కార్డ్ ఆటగాళ్లకు నమ్మకమైన భాగస్వామిగా నిలుస్తోంది. బోనస్ 5వ ఆసియా బ్రిడ్జ్ కప్కు మద్దతు అందించడం మా ఈ గొప్ప వారసత్వానికి సహజమైన విస్తరణ. వ్యూహాత్మక ఆలోచన, మేధస్సు, భాగస్వామ్య సమన్వయం మరియు నైపుణ్యాల సమ్మేళనమైన బ్రిడ్జ్, కార్డ్ ఆధారిత పోటీలలో అత్యున్నత స్థాయిని ప్రతిబింబించే క్రీడ. ఈ ప్రతిష్ఠాత్మక ఛాంపియన్షిప్ సందర్భంగా ఆసియాలోని అత్యుత్తమ ఆటగాళ్లలో పలువురు ప్రత్యేకంగా రూపొందించిన బోనస్ ప్లేయింగ్ కార్డులను ఉపయోగిస్తూ భారతదేశంలో పోటీ పడుతుండటం మాకు ఎంతో గర్వకారణం. పార్క్సన్స్ కార్టముండిలో, కార్డులు కేవలం వినోదానికి మాత్రమే పరిమితమైనవి కావని మేము విశ్వసిస్తున్నాము. అవి నేర్చుకోవడం, పరస్పర అనుబంధాలను పెంపొందించడం మరియు మేధో వికాసాన్ని ప్రోత్సహించే శక్తివంతమైన సాధనాలు. బ్రిడ్జ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాతో మా భాగస్వామ్యం ద్వారా, బ్రిడ్జ్ను ఒక ప్రతిష్ఠాత్మక మేధో క్రీడగా మరింత విస్తృత గుర్తింపు పొందేలా చేయడంతో పాటు, ముఖ్యంగా యువతలో ఈ క్రీడ పట్ల అవగాహన మరియు భాగస్వామ్యాన్ని పెంపొందించాలని మేము ఆశిస్తున్నామని తెలిపారు.

## గ్రామాల్లో ఘనంగా పల్స్ పోలియో ప్రారంభం



**కొణిజర్ల, జూన్ 28 (మనం న్యూస్):** మండలంలోని గుండ్రాతిమడుగు, గద్దలగూడెం విక్రం నగర్ గ్రామపంచాయతీల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. గుండ్రాతిమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని సిద్ధిక్నగర్లో సర్పంచ్ గొల్లమందల ఆదిత్య చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం తల్లిదండ్రులు, గ్రామ పెద్దల బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.విధంగా గద్దలగూడెం విక్రం నగర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భూక్యా సునీత రాంలాల్ నాయక్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. 'నిండు జీవితాలకే రెండు చుక్కలు' అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, చిన్నారుల ఆరోగ్య రక్షణ కోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో గుండ్రాతి మడుగులో ఉపసర్పంచ్ పగిడిపల్లి జయ, ఆశా వర్కర్ పగిడిపల్లి దేవమణి, అంగన్వాడీ ఆయా గొల్లమందల మరియమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గద్దలగూడెంలో ఉపసర్పంచ్ సైదారావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేశ్వరరావు, ఆశా వర్కర్ రామాదేవి, అంగన్వాడీ టీచర్ విజయతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా ప్రజా ప్రభుత్వం

**రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**30న చింతకాని మండలంలో రైతు ఆశీర్వాద సభ**

**చింతకాని మండలంలో నిర్వహించే రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్ల ను పరిశీలించిన మంత్రి**



**చింతకాని, జూన్ 28(మనం న్యూస్):** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సాహసోపేత నిర్ణయాలతో అన్నదాతలకు కొండంత అండగా నిలుస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్న 'రైతు ఆశీర్వాద సభ' ఏర్పాట్లను ఆదివారం ఆయన వ్యవసాయ శాఖ కార్యదర్శి కే. సురేంద్ర మోహన్, కమిషనర్ గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను అధికారులతో కలిసి సమగ్రంగా పరిశీలించిన మంత్రి, భారీ వర్షాలు కురిసినా కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా జర్మన్ హ్యాంగర్లు, తగిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ₹మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ₹, వర్షాకాలం నేపథ్యంలో భారీ వర్షాల సూచనలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టిందని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా రైతు ఆశీర్వాద సభ అనుకున్నదానికంటే మరింత ఘన విజయాన్ని సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారీ సంఖ్యలో రైతులు సభకు హాజరవుతారని, ఈ సభ రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం గత రెండున్నరేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ రైతు పక్షపాత ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో తీసుకున్న సాహసోపేత నిర్ణయాల వల్ల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసి ప్రభుత్వం రైతుల పట్ల తన నిబద్ధతను చాటుకుందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల సమన్వయంతో, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం అందరూ కలిసి ఈ రైతు ఆశీర్వాద సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విజయవంతమైన కార్యక్రమంగా నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం లక్ష్యాలతో ప్రజా ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కేవలం రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలో మరిన్ని వేలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేస్తామని చెప్పారు. కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోనే నేరుగా నిధులు జమ చేస్తున్నామని, గ్రామీణ ప్రాంతాల్లో 2.5 లక్షల ఇళ్లు, పట్టణ ప్రాంతాల్లో లక్ష ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కాళేశ్వరం, సీతారామ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర రహదారుల అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లను ముఖ్యమంత్రి మంజూరు చేయడం అభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గాడితప్పిన ప్రభుత్వ విద్య..



- విద్యావ్యవస్థ అస్థవ్యస్థం
- పర్యవేక్షణ సూన్యం
- ఉపాధ్యాయులదే ఇష్టారాజ్యం
- దుమ్మా కొడితున్నా పట్టింపు ఏది
- ఇలా అయితే చదువులు సాగేదెలా
- బడులమూతపై కలెక్టర్ సీరియస్
- విచారణకు ఆదేశం


సందుదొరికిందా మూతే...
వరుస సెలవులతో శనివారం ఉపాధ్యాయుల డుమ్మా
- ఒకే రోజు తెరుచుకోని ఐదు ప్రభుత్వ పాఠశాలలు
- రాళ్లాపురం, కిష్టారంపాడు పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిల్
- మధ్యాహ్న భోజనం పెట్టినట్లు కలరింగ్
- పట్టించుకోని అధికారులు

మనం https://www.manamepaper.com/clip/267679 Telangana (28-6-2026)

**చర్ల, జూన్ 28 (మనం న్యూస్) :** ప్రభుత్వ విద్య గాడితప్పింది. అంతంత మాత్రపు చదువులతో ముక్కుతూ మూలుగుతూ ముందుకు సాగుతున్న వేళ ఉపాధ్యాయుల తీరు ఆ శాఖకు కళంకం తెచ్చిపెట్టింది. మారుమూల అటవీప్రాంత గ్రామాలలో అదికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్కడి ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు తాజాగా వెలుగు చూసిన ఘటనలే నిదర్శనం. బడులు తెరిచిన రోజే ఎర్రంపాడు పాఠశాల తలుపులు తెరుచుకోని ఘటన మరవకముందే శనివారం పదిదినం వేళ ఏకంగా ఐదు ప్రభుత్వ పాఠశాలు మూతపడటం ఆశాఖకు మాయనిమచ్చని మిగిల్చింది. అదికారుల అలసత్వం ఆదివాసీ చిన్నారులకు శాపంగా మారింది. మండల వ్యాపితంగా 86 వివిద యాజమాన్యాల క్రింద గల ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అందులో 3,800 లకు పైగా విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో 90 శాతం మంది పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులే. ఈ 86 పాఠశాలలో 30 కు పైగా పాఠశాలలు అటవీప్రాంత గ్రామాలలో ఉండటం, ఈ గ్రామాలు మండలానికి దూరంగా అడవులలో ఉండటంతో ఇక్కడి ఉపాధ్యాయులు ఆడిందే ఆటగాసాగుతోందనే విమర్శలు ఉన్నాయి. విద్యాశాఖ అదికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇక్కడి ఉపాధ్యాయులు తరచుగా విదులకు గైర్హాజరవుతారనే విమర్శలు ఉన్నాయి. అదికారులు ఏడాదికి ఒకటి రెండు సార్లు కూడా తనిఖీ చేయని పాఠశాలలు ఇక్కడ ఎన్నో ఉన్నాయి. దీనికి తోడు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న చోట ఒకరు విదులలో ఉంటే మరొకరు ఇంటి దగ్గర ఉండటం సర్వసాధారణంగా మారింది. వీటిని పర్యవేక్షించే స్కూల్ కాంప్లెక్స్ ప్రదానోపాద్యాయులు, పే సెంటర్ల ప్రదానోపాద్యాయులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండటం అక్కడి ఉపాధ్యాయులకు అవకాశంగా మారింది. శనివారం పనిదినం అయినప్పటికీ చిన్నమిడిసిలేరు స్కూల్ కాంప్లెక్స్ పరిదిలోని రాళ్లాపురం, గోరుకొండ, బట్టిగూడెం, కిష్టారంపాడు గ్రామాలలోని మండల పరిషత్ పాఠశాలల మూతపడటం కాంప్లెక్స్ ప్రదానోపాద్యాయురాలి పనితీరుకు నిదర్శనంగా కనిపిస్తోంది. కొండెవాయి పాఠశాల మద్యాహ్నం నుండి మూతపడగా ఇందులో రాళ్లాపురం, కిష్టారంపాడు పాఠశాలల విద్యార్థులు మద్యాహ్న భోజనానికి నోచుకోకపోవడం గమనార్హం. మూతపడ్డ ఐదు పాఠశాలలు మండల పరిషత్ యాజమాన్యంలోకి వచ్చేవి కావడం మండల విద్యాశాఖ అదికారి పనితీరును ఎత్తిచూపుతోంది. స్థానిక అదికారులు, జిల్లా స్థాయి అదికారులు ఎవరూ పట్టించుకోరనే ధైర్యంతోనే తరచూ పాఠశాలలు మూతపడుతున్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. మెజారిటీ ప్రాదమిక పాఠశాలలోని విద్యార్థులకు చదవడం, వ్రాయడం కూడా రాదంటే ప్రభుత్వ ఉపాధ్యాయుల పనితీరును, భోదనను అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే ప్రభుత్వం ఉపాధ్యాయుల పిల్లలతో పాటు పేద విద్యార్థులు కూడా ప్రైవేటు బడులవైపు మరలుతున్నారంటే ఇటువంటి నిర్లక్ష్యపు ఉపాధ్యాయులే కారణమనే విమర్శలు ఉన్నాయి. అనేకమంది ప్రైవేటు వైపు మరలడంతో నానాటికీ ప్రభుత్వం పాఠశాలలో విద్యనభ్యసించే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. అయినా ఉపాధ్యాయుల తీరు మారకపోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులలో ఆగ్రహం తెప్పిస్తోంది. బడుల మూతపై కలెక్టర్ సీరియస్ విచారణకు ఆదేశాలు ఒకే రోజు చర్ల మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలలు మూతపడటంపై జిల్లా కలెక్టర్ అంకిత్ సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఆయా పాఠశాలకు గైర్హాజరయిన ఉపాధ్యాయుల వివరాలు, ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ఆదారంగా విచారణ జరిపి నివేదిక సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అదికారి వాసంతిని ఆదేసించారు. దీంతో ఆమె ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని మండల విద్యాశాఖ అదికారి పరిటాల వెంకటరమణను ఆదేసించారు. ఒకవేళ ఉపాధ్యాయులకు సెలవు మంజూరు చేసినట్లయితే ఒకే రోజు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్న చోట ఇద్దరికి ఎలా సెలవు మంజూరు చేసారు. సింగిల్ టీచర్ ఉన్న చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎందుకు చేయలేదంటూ ఆమె నిలదీసినట్లు తెలుస్తోంది.

ఆదివారం సెలవు దినం కావడంతో ఎంఈవో సోమవారం ఆయా పాఠశాలలకు వెల్లి విచారణ నిర్వహించి ఉన్నతాధికారులకు నివేదిన సమర్పించనున్నారు.

## రైతు ఆశీర్వాద సభకు తరలిరండి



- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు

**దమ్మపేట, జూన్ 28 (మనం న్యూస్)** రైతులే దేశానికి వెన్నెముక అని వారి సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రకటించారు.ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం వద్ద జరుగుతున్న రైతు ఆశీర్వాదసభకు తరలిరావాలని రైతులకు పిలుపు నిచ్చారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ రైతు ఆశీర్వాదసభ అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు చూడటానికి,ఆధునిక వ్యవసాయ విధానాలను రైతులకు పరిచయం చేయడానికి ఒక అద్భుతమైన వేదికగా నిలవనుందని అన్నారు.ఈ చారిత్రాత్మక సభకు అన్ని జిల్లా నలుమూలల నుండి రైతులు, ప్రజలు,పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి,రైతుల పట్ల మనకు ఉన్న గౌరవాన్ని చాటాలని మంత్రి తుమ్మల కోరారు.

## కొణిజర్ల పిహెచ్సిని సందర్శించిన రాష్ట్ర అబ్జర్వర్



**కొణిజర్ల,జూన్ 28(మనం న్యూస్ )** పల్స్ పోలియో కార్యక్రమాన్ని రాష్ట్ర అబ్జర్వర్ బ్రహ్మానందరావు ఆదివారం కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్సీలోని పోలియో బూత్తో పాటు కొణిజర్ల బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన పోలియో బూత్ను తనిఖీ చేసి, కార్యక్రమం నిర్వహణపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రతాప్ సంపత్, డీవీఎల్ఎం రమణ, కొణిజర్ల పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మోనికా శృతి, సీహెచ్వో దుర్గ మల్లీశ్వరి, సూపర్వైజర్ రోజారాణి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**భారీగా తరలివచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి**



**చింతకాని, జూన్ 28(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో ఈ నెల 30న నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా రైతులు భారీ సంఖ్యలో ఈ సభకు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతుల కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో సభకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నీరు నిల్వ కాకుండా అవసరమైన చర్యలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ సదుపాయాలు, వాహనాల రాకపోకల నిర్వహణ, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఇతర మౌళిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యుడు రాందాసు నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దయపల్లి గ్రామ ప్రజలు విసకీటకాల భయంతో బిక్కు బిక్కు మంటూ

- ఊరు మధ్యలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, పేరుకుపోయిన చెట్లు
- తమ గోడును చెప్పుకున్న వినిపించుకొని గ్రామ అధికారులు
- గ్రామంలో డప్పు సాటింపు చేపట్టాం.... సర్పంచ్, సెక్రెటరీ
- రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తాం... గ్రామ సర్పంచ్
- విష కీటకాల బారినపడి ఇదివరకే ఇద్దరు మృతి
- ప్రాణాలు పరిచేతులో పెట్టుకుంటూ రోజులు గడుపుతున్న రెండో వార్డ్ ప్రజలు
- నేడు గ్రామ సమస్యలపై పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ ను కలవనున్న ప్రజలు
- సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో సమస్యకు పరిష్కారం దొరికేనా



**ఉమ్మడి మహబూబ్ నగర్ జూన్ 28 (మనం బ్యూరో):** పెద్దాయి పల్లి గ్రామంలో ఓ మధ్యలో దాదాపు ఒక ఎకరం పొడవునా పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం, ఎత్తయిన చెట్లు పెరగడంతో విష కీటకాలు అందులో స్థావరాలను ఏర్పాటు చేసుకొని నిత్యం ఇండ్ల మధ్యలోకి విష పాములు, తేళ్లు, జెర్రీలు వస్తుండడం పట్ల గ్రామంలో ఉన్న రెండో వార్డు ప్రజలు బిక్కు బిక్కు మంటూ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని రోజులు గడిచేస్తున్నామని కాలనీ వాసులు ముక్తకంఠంతో ఆవేదన వెలిబుచ్చుతున్నారు. మహబూబ్ నగర్ జిల్లా బాల్నగర్ మండలం పెద్దాయిపల్లి గ్రామంలో దాదాపు 1000 కి పైగా జనాభా ఉన్నది. ఆ గ్రామంలో రెండో వార్డులో దాదాపు 15 ఇండ్లకు పైగా 45 మంది జనాభా కలిగి ఉంది. ముఖ్యంగా ఆ కాలనీలో ఎస్సీ, బిసి, మైనార్టీ వారే ఉన్నారు. ప్రశ్నించేవారు లేకపోవడంతో ఎవరు మా దరి చేరడం లేదని వారు ఆరోపిస్తున్నారు. రెండో వార్డు లో గత ఆరేడు సంవత్సరాల నుండి కాలనీ మధ్యలో వేపుగా పెరిగిన కంప చెట్లు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం ఎప్పుడు దర్శనం ఇస్తుంటదని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తపరచారు. ఇట్టి విషయంపై గ్రామ సర్పంచ్, సెక్రటరీ కి సమస్యలపై విన్నవించుకున్న ఫలితం లేదని కాలనీవాసులు క్షేత్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.

### పాముకాటుకు ఇద్దరు బలి

పెద్దాయి పల్లి గ్రామం రెండో వార్డు లో ఇళ్ల మధ్య పెరిగిన పొదలు, కంపచెట్లు, చెత్తాచెదారం సంవత్సరాల పాటు ఉండడం పట్ల అందులో విష కీటకాలు ఆవాసంగా చేసుకొని రాత్రి వేళలో ఇండ్ల మధ్యలోకి చేరడం పట్ల వసపుల రాజు, (27), సాకలి మహేష్ (27) లు ఇద్దరు పాముకాటుకు గురై మరణించారని కాలనీవాసులు ఫైజియా, తాహెర్, అలివేలు, శ్రీను, పద్మ, జనార్ధన్, భీమయ్య, కవిత, ఆంజనే యులు, పద్మమ్మలతో మరి కొంతమంది కాలనీవాసులు తెలిపారు. ఇండ్ల మధ్యలో పేరుకుపోయిన కంప చెట్లు, పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం, ఉండడం పట్ల విష కీటకాలు రోజురోజుకు మరింత ఎక్కువగా అవుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. రాత్రి వేళలో ఇండ్లలో నిద్రించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని భయం భయంగా నిద్రిస్తూ రోజులు గడిపేస్తున్నామని రెండో వార్డు ప్రజలు తీవ్ర ఆవేదనతో ఆదివారం 'మనం తెలుగు దినపత్రిక' తో తమ గోడును చెప్పుకున్నారు.

### గ్రామ సర్పంచ్ గాయత్రి వివరణ

పెద్దాయి పల్లి గ్రామ సర్పంచ్ బి. గాయత్రి మనం దిన తెలుగు పత్రిక ఉమ్మడి మహబూబ్ బ్యూరో ఫోన్ ద్వారా వివరణ కోరగా... గ్రామంలోని రెండో వార్డులో ఒక ఎకరం వరకు ఇండ్ల మధ్యలో పిచ్చి మొక్కలు పెరగడం వాస్తవమే అన్నారు. ఆ ల్యాండ్ వాళ్లకు ముందస్తుగా సమాచారం కూడా ఇవ్వడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. వాస్తవానికి ఇండ్ల మధ్యలో





చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు పేరుకపోవడంపై కాలనీ వాసులు మా దృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు. తక్షణమే మేము స్పందించి గ్రామంలో డప్పు వాయింపు, ప్రకటనలు వేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం ఉన్న చోట్ల ప్రతి ఒక్కరు శుభ్రం చేసుకోవాలని ముందస్తుగానే సమాచారం అందించడం జరిగిందన్నారు. ఆదివారం సాయంత్రం వరకు రెండో వార్డులో ఉన్న సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని మనం దినపత్రికతో సర్పంచ్ గాయత్రి వివరంగా తెలిపారు.

### గ్రామ సెక్రెటరీ శ్రీను వివరణ

గ్రామంలో ఇది వరకే పాముకాటుకు ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని గ్రామస్తులు మాకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. వాస్తవానికి గ్రామంలో ఒక అతను మాత్రమే పాముకాటుకు మృతి చెందాడన్నారు. మరొకతను తను అనారోగ్య సమస్యలతో మృతి చెందాడని తెలిపారు. రెండో వార్డులో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు ఆ ల్యాండ్ కు సంబంధించిన వారికి సమాచారం చేర్చడం జరిగిందన్నారు. సోమవారం వరకు ల్యాండ్ సంబంధించిన వారు స్పందించకుంటే నోటీసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. స్పందించకుంటే వారిపై గ్రామ కంఠం చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని మనం దినపత్రికతో చారవాణి ద్వారా తెలిపారు. నేడు గ్రామ సమస్యలపై జిల్లా కలెక్టర్ ను కలవనున్న ప్రజలు పెద్దాయి పల్లి గ్రామం రెండో వార్డులో ఎన్నో సంవత్సరాలుగా సమస్యలు పరిష్కారం కాకపోవడం పట్ల సంబంధిత గ్రామ అధికారులకు ఎవరికి చెప్పిన ఫలితం లేకపోవడం పట్ల నేడు సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ను గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున కలవనున్నారు. అదేవిధంగా దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు విఫలం కావడం పట్ల గ్రామ ప్రజలు సోమవారం ప్రజావాణిలో వినతులు ఇవ్వనున్నట్లు ముక్తకంఠంతో రెండో వార్డు ప్రజలు పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కరించకుంటే కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేస్తామని కాలనీ ప్రజలు క్షేత్రస్థాయిలో డిమాండ్ వ్యక్తం చేశారు.

## శశి మేఘనకు ఘనంగా సత్కారం

**అమలాపురం జూన్ 28 మనం ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం విజయవాడలో ఆదివారం నిర్వహణలో మార్చి 2026 పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లలో 26 జిల్లాలలో ప్రధమ స్థాయి లో మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సత్కరించారు. డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమజిల్లా నుండి 598 మార్కులు సాధించిన పడవల శశి మేఘన ను రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘ అద్యక్షుడు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అధ్యక్షత న జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో మాజీమంత్రి నిమ్మల కృష్ణప్ప, మాజీ ఐ ఏ ఎస్ తొగర్ల చిరంజీవులు,తలిదండ్రులు పడవల విశ్వప్రసాద్,రాజ్యలక్ష్మి ల సమక్షంలో శశి మేఘన కు 11,348 రూపాయల నగదు,ప్రసంసాపత్రం, జ్ఞాపిక లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోసంఘ కార్యదర్శి మాడిశెట్టి శివశంకరయ్య, కోశాధికారి కొండపల్లి పరమేశ్వర రావు, నిమ్మల అంబరీష్, చంగల మహేష్, ముప్పన వీర్రాజు,బండ్ల బాబు, బల్ల వెంకటరమణ,పిచ్చిక శ్యామ్, బళ్ల వెంకటేశ్వర రావు, కార్టూనిస్ట్ మాడా రాము, మన్నెం సతీష్, అల్లక తాతారావు, చంగల మహేష్, అల్లాడ సత్యనారాయణ తదితర దేవాంగ ప్రముఖులు పాల్గొని శశి మేఘనను అభినందించారు.



## డిజిటలైజేషన్ సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలి



**అనంతపురం , కలెక్టరేట్ జూన్ 27:** మనం న్యూస్ః బిఎల్ఓ లు బాధ్యతగా తమ పరిధిలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ సమన్వయంతో త్వరితగతిన పూర్తి చేయాలి... అలసత్వం వహిస్తే చర్యలు తప్పవనీ, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓ లు నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం అనంతపురము పట్టణంలోని ఆరట్స్ కళాశాలలో అనంతపురము రూరల్, అర్బన్, రాప్తాడు, బీకే సముద్రం తదితర దగ్గరలోని మండలాల బిఎల్ఓ లు తమ పరిధిలోని ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ పురోగతి 80 శాతం కన్నా తక్కువ ఉన్న వారికి అవగాహన కల్పించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారు అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్ తో కలిసి పరిశీలించారు. వారి పరిధిలోని ఓటర్లకు ఫోన్ చేసి వారు అందుబాటులో లేకపోవడానికి కారణాలు, వారి గృహ సంఖ్య నందు లేకపోవడం తదితర కారణాలు తెలుసుకుని వారికి ఈఎఫ్ ఫారాలు పంపిణీ, వివరాల నమోదు చేసే అంశం సమన్వయం చేసుకుని పురోగతి చూయించాలని ఆదేశించారు. ఈఎఫ్ ఫారాలు పూరింపు, డిజిటలైజేషన్ అంశాలను పరిశీలించి వారిని పలు వివరాలు అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. నేటి మధ్యాహ్నానికి పురోగతి ఉండాలని తెలిపారు. మెప్మా, డిఆర్డిఎ ప్రతినిధులు వారి పరిధిలోని గృహాల సందర్శన చేసి వారికి ఎస్ఐఆర్ పై తెలిపి బి ఎల్ ఓ ఈఎఫ్ ఫారాలు ఇస్తారని వాటిని పూరించడం తెలిపి మళ్ళీ వారికి అప్పగించాలని, బిఎల్ఓ వివరాలు తెలపమని చెప్పామని తద్వారా త్వరితగతిన మరియు పూర్తి అవగాహనతో ఎన్యూమరేషన్ పూర్తికి అవకాశం ఉందని బిఎల్వో లు, బిఎల్ఎ సమన్వయంతో ఉదయం గృహ సందర్శనలు అయ్యాక మధ్యాహ్నం పైన ఒక కామన్ ప్రాంతం పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మలోలా, ఈఆర్ఓ రామ్మోహన్, మున్సిపల్ కమిషనర్ జశ్వంత్ రావు, ఉదయకుమార్, రాజా, ఎలక్షన్ డిటి కనక రాజు, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

## పజలను ఇబ్బంది పెడుతున్న విద్యుత్ అధికారులు

**జూపాడుబంగ్లా జూన్ 28 (మనం న్యూస్)** జూపాడు బంగ్లా మండలంలో గత రెండు రోజుల నుంచి వాన లేదు గాలి లేదు అయినా రాత్రివేళలో విద్యుత్ బంధు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఎం మండల కన్వీనర్ ఎం కర్ణ ఆరోపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో వాన లేకుండా గాలి లేకున్నా రాత్రి వేళలో విద్యుత్ బందు చేయడంతో పసి పిల్లలు, ప్రజలు, దోమల కాటుతో డెంగు మల్లేరియా లాంటి విష జ్వరాలు సోకే ప్రమాదాలు ఉన్నాయని రాత్రి వేళలో విద్యుత్ లేకుంటే దొంగతనాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అని ఆయన తెలిపారు,విద్యుత్ అధికారులు వీటిని దృష్టిలో ఉంచుకొని రాత్రి వేళలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రషీద్. పెద్ద శివన్న గోపి స్వామి దాస్. ఖాదర్ బాషా. గొల్ల రోశన్న తదితరులు పాల్గొన్నారు



## సభ్యత్వం నుంచి నాయకత్వం వరకు ప్రతి కార్యకర్త ఎదగాలి




- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**కౌతాళం జూన్ 28 మనం న్యూస్:** జనసేన పార్టీ కార్యచరణ సమావేశంలో కర్నూలు పార్లమెంట్ ప్రతినిధులు సభ్యత్వం నుంచి నాయకత్వం వరకు ప్రతి కార్యకర్త ఎదగాలి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళగిరిలో ఘనంగా జనసేన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ సమావేశంలో హాజరైన మంత్రాలయం నియోజకవర్గం నుంచి హాజరైన జనసేన సారథులు మంగళగిరిలోనే సికె కన్వెన్షన్ హాల్లోనే జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధ్యక్షతన నిర్వహించిన జనసేన నిర్మాణ సారతల సమాచార సేకరణ కమిటీ కార్యచరణ సమావేశం శనివారం అత్యంత ఘనంగా జరిగింది.ఈ ప్రతిష్టాత్మక సమావేశంలో కర్నూల్ పార్లమెంట్ కమిటీ తరఫున మంత్రాలయం నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు ఎస్. రామాంజనేయులు కే. అబ్దుల్ ఖాదర్ జిలకర గణేష్ ప్రతినిధులుగా హాజరయ్యారు 12 సంవత్సరాల క్రితం ఎటు చూసినా ఒంటరి ప్రయాణం చేతిలో దీపం లేకపోయినా గుండె నిండా ధైర్యంతో జనసేన ప్రాణం మొదలైంది ఆరోజు ఆ ప్రయాణానికి తోడుగా లక్షలాదిమంది జనసైనికులు విశ్వాసం అంకితభావం జత కలిసి నేడు ఆశయాల అఖండ జ్యోతిగా నిలిచాయి ఆ వెలుగు భావితరాలకు దారి చూపే ధ్రువతారగా నిలపడడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు, కర్నూల్ పార్లమెంట్ సారధులకు ఆత్మీయ భేటీ సమావేశంలో అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లాకు చెందిన సారధులతో ఆత్మీయంగా సమావేశమయ్యారు .
ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ బలపేతం సంస్థగత నిర్మాణం పై పలు కీలక సూచనలు చేశారు బలమైన సంస్థ గత నిర్మాణమే జనసేన విజయానికి అసలైన పునాది అని తెలిపారు.

## చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసిన ఖాసింవలి



**నందవరం, జూన్ 28 మనం న్యూస్ః** నందవరం మండల పరిధిలోని స్థానిక మాచాపురం గ్రామంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం జూన్ 28న విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల టిడిపి కన్వీనర్ కాసింవాలి మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఐదేళ్లలోపు వయసున్న చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయడం జరిగింది. ఒకవేళ ఆదివారం రోజున పల్స్ పోలియో చుక్కలు మరిచిపోతే వైద్య సిబ్బంది జూన్ 29 మరియు 30 తేదీల్లో ఇంటింటికీ వచ్చి చుక్కల మందు వేస్తారు.పల్స్ పోలియో ఐదేళ్ల లోపు వయసు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి పల్స్ పోలియో చుక్కలు వేయని పిల్లల కోసం, జూన్ 29, 30 తేదీల్లో ఆశా వర్కర్ల మరియు వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపడతారు.రెగ్యులర్ టీకాలు తీసుకున్నప్పటికీ, పల్స్ పోలియో చుక్కలు అదనపు రక్షణను అందిస్తాయి తెలియజేశారు. వైద్య సిబ్బంది పర్యటన లేదా ఇతర సందేహాల కోసం మీ స్థానిక అంగన్వాడీ కేంద్రం లేదా ఆశా వర్కర్లను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడేసబ్ మరియు గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పోలియో రహిత తరాన్ని నిర్మిద్దాం

- తెలుగుదేశం పార్టీ నేత కప్పట్రాళ్ల మల్లికార్జున



**దేవనకొండ, జూన్ 28,( మనం న్యూస్)ః** మండలం పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామ సచివాలయం నందు ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కప్పట్రాళ్ల మల్లికార్జున మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుందని, ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యవంతమైన బాలలే సమాజ అభివృద్ధికి బలమైన పునాది అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సందు పాలెం లాలప్ప, పెద్ద కౌలుట్లయ్య, కౌలుట్ల,సుంకన్న, రవికుమార్, రాముడు, గిడ్డయ్య, వైద్య సిబ్బంది, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం సరస్వతి,ఆశా కార్యకర్త తిమ్మక్క, అంగన్వాడీ సిబ్బంది లక్ష్మీదేవి, వేరేశమ్మ గ్రామ సచివాలయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వరుణుడు కరుణించేనా? పంటలు పండేనా!..

- ఈసంత్సరం వరిపంటకు గడ్డుకాలమేనా?..
- అన్నదాతలకు శాపంగామారిన ప్రతికూల వాతావరణం!..



**కౌతాళం, జూన్ 28, మనం న్యూస్** భూమిని నమ్ముకొని చెమటను చిందించి,అన్నంపెట్టే అన్నదాత గుండెల్లో మళ్లీ భయం గుబులు మొదలైంది.ప్రతీ ఏటా ఈపాటికి ఏజెన్సీ ప్రాంతంలోని వరినారుమళ్లు,పొలాలు,పచ్చని పైర్లతో కలకలాడాల్సిన పొలాలు,చెరువుల నిండి జలకలతో నిండుగా ఉండాల్సిన చెరువులు,ప్రస్తుత వాతావరణ మార్పులతో వెలవెల పోతున్నాయి.అన్నదాతలు ఆకాశంవైపు కళ్ళుకాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.ఈ ఏడాది చూడబోతే,వరిపంటలకు గడ్డుకాలం ఎదురయ్యే పరిస్థితి కనిపిస్తోంది.ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే వరిపంటలకు గడ్డుకాలమేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.నైరుతి రుతుపవనాలు సకాలంలో ప్రవేశించినా ఆశించినస్థాయిలో వర్షాలుకురవకపోవడంతో వరిసాగుపై తీవ్రప్రభావం చూపుతుంది.అప్పుడప్పుడు పడుతున్న చినుకులు భూమి తడవడానికే తప్ప సాగుకి పునాది వేసే పరిస్థితి లేదు.ధీంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అన్నదాతలు జూన్ నెలలో అడపాదడపా పడిన కొద్దిపాటి జల్లులకు కనీసం త్రాగేందుకు పశువులకు చెరువుల్లో నీరులేని పరిస్థితి ఏర్పడింది.భూమిలో సరైన తేమ లేనందున కొన్నిచోట్ల వరినారుమళ్లను కూడా సిద్ధం చేసే పరిస్థితిలేదు.ఇప్పటి వరకు కనీసం సగటువర్షపాతం కూడా నమోదు కాకపోవడంతో అన్నదాతలకు తీవ్రమైన వత్తిడిలో రైతులు ఆందోళన చెందుతున్నారు.భూగర్భ జల మట్టాలు పడిపోయి అన్నదాతలకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.సరైన వర్షాలు లేకపోవడంతో రైతన్నలు నిరాశ చెందుతున్నారు.ఏది ఏమైనా పంటలు పండాలంటే పుష్కలంగా వర్షాలు కురావాల్సిందే,చుట్టూ జీవనధులు ఉన్నా ఇబ్బందులు తప్పడంలేదు.పోలవరం ప్రాజెక్టుతో బలమైన భూములు ముంపునకు గురికావడంతో దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారు

## సిఎంను విమర్శించే స్థాయి మీదికాదు

- ఎం ఎల్ ఏ మాటల్లో దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది
- బిసి ల్లో నాయకులను తయారు చేశారా
- మంత్రాలయం నియోజకవర్గం 438కోట్లు మంజూరు...



**మంత్రాలయం జూన్ ,28,మనం న్యూస్** .మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి రూ.438 కోట్లు మంజూరు చేసిన ఘనత సీఎం నారా చంద్రబాబు కే దక్కిందని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు . ఆదివారం మండలం మాధవరం గ్రామం ఆఫీస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, టిడిపి హయాం లో బిసి లకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చామన్నారు. నీ వెంట ఉన్న బీసీకు ను నామమాత్రంగానే అధికారం ఇచ్చావు. అధికారమంతా మీ కుటుంబ సభ్యులనే నాయకులుగా పెట్టారు.మిమ్మును ప్రజలు నమ్మే పరిస్థితులు లేవు నాలుగు సార్లు ఎం ఎల్ గా ఉన్న మీరు గుర్తు ఉండిపోయే పని ఏదైనాచేశారా అని ప్రశ్నించారు. మీ ప్రభుత్వ హాయంలో జాబ్ కాలండర్ అంటూ ఎన్నికల హామీల్లో చెప్పారు. సంవత్సరాా జాబ్ క్యాలెండర్ లేదు. ఎమ్మెల్యే మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉందన్నారు. -ప్రస్తుత ప్రభుత్వం లో డి ఎస్ సి, పోలీస్ ఉద్యోగాలు ఇచ్చాము. మంత్రాలయం లో శాదిఖానా, ఇండోర్ స్టేడియం, గురుకుల పాఠశాల మంజూరు చేశాము :-రూ. 438 కోట్లు అభివృద్ధికి మంజూరు చేశారు. మీ ప్రభుత్వ హాయంలో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడారు.ప్రస్తుతం రాజధాని అమరావతి ని అభివృద్ధి చేస్తున్నాము -బిసి బిడ్డగా ఎం ఎల్ ఏ సీట్ ఇస్తే ఓర్చుకోలేక పోతున్నారు. మీ ఏడు గ్రామాల ప్రజలకు త్వరలోనే స్వాతంత్రా కల్పిస్తామని తెలిపారు. :సిఎం ను విమర్శించే సమయం లో ఆలోచించి మాట్లాడలన్నారు.ఆర్ డి ఎస్, సాగు, తాగునీరుకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి చావిడి వెంకటేష్ లక్ష్మయ్య మల్లయ్య చాపల నాగేష్ , తదితరులు ఉన్నారు.

## పోలియోకు శాశ్వత అడ్డుకట్ట



**నందికొట్కూర్ (మనం న్యూస్)** రెండు చుక్కల మందు పోలియోకు శాశ్వతంగా చికిత్స అవుతుందని నందికొట్కూరు పట్టణంలోని సంత గేటు స్కూల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ముస్లిం మైనార్టీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సౌదీ చాంద్ సందర్భముగా వివరించారు. ఆదివారం నాడునందికొట్కూరు పట్టణంలో పగిడ్యాల రోడ్డు మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల (సంత గేట్) పాఠశాలలో వైద్య ఆరోగ్య శాఖ, ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో' కార్యక్రమం లో పాల్గొని 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేసిన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య. సౌదీ చాంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ: జూన్ 28న నిర్వహించే పల్స్ పోలియో-2026 కార్యక్రమంలో 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు పట్టణ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ అధికారులు వైద్య అధికారులు పాల్గొనడం జరిగింది.

## భాస్కరాపురం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**జూపాడుబంగ్లా జూన్ 28 (మనం న్యూస్)** నంద్యాల జిల్లాను మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు ఆత్మకూరు డి ఎస్పి రామాంజి నాయక్,వారి పర్యవేక్షణలో నందికొట్కూర్ రూరల్ ఇన్స్పెక్టర్ టి. సుబ్రమణ్యం, సూచనల మేరకు మాదక ద్రవ్యాల బెడదను సమాజం నుండి పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు నిరంతర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. జూపాడుబంగ్లా మండలంలోని, భాస్కరపురం గ్రామంలో సబ్ ఇన్స్పెక్టర్ కె.మల్లికార్జున, తమ పోలీసు సిబ్బందితో కలిసి విస్తృతమైన కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ను విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తున్న ఈడిగా నాగేషులు, కుమారుడు, ఈడిగ సోమశేఖర్ గౌడ్, వయసు 46 సం, అను వ్యక్తి, అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని తెలుసుకొని అతడిని అరెస్ట్ చేసి, సదరు వ్యక్తి దగ్గర నుండి 20- విస్కీ బాటిల్లు 180 ఝుజా క్వార్టర్ బాటిళ్ళ ను స్వాధీనపరుచుకొని, కేసు నమోదు చేసి, అలాగే పత్రాలు సరిగా లేని 15 వాహనాల పై ఫైన్ వేయడం జరిగినది, అదేవిధంగా గ్రామంలో గ్రామ సభను ఏర్పాటు చేసి, మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించి, సంఘవిద్రోహ కార్యకలాపాలకు పాల్పడే లేదా ప్రజా శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది

## ఆర్టీసీ మున్సిపల్ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను తక్షణం ఆపాలి

- రాజకీయపార్టీలు ప్రజాసంఘాలు డిమాండ్.




**హిందూపురం (మనం న్యూస్) జూన్ 28.** హిందూపురం ట్రావెల్స్ కార్యాలయంలో రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు ఆదివారం రౌండ్ టేబులసమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర - కేంద్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో ఏపీఎస్ ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులను, బస్టాండ్లను ప్రైవేటు వారికి అప్పజెప్పడం అనే అంశాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రభుత్వ ఆర్టీసీ సంస్థకు ఆ బస్సులు అప్ప చెప్పాలని ఏ ఒక్క బస్టాండ్ ను ప్రైవేటు పరం చేయకూడదని ఆర్టీసీ ఆదాయంతో బస్టాండ్లలో చార్జింగ్ పాయింట్ను ఏర్పాటు చేయడము నష్టాలు వచ్చినా ప్రైవేటు వారికి ఆర్టీసీ సంస్థ ద్వారానే వారికి లాభం చేకూర్చే విధంగా అన్ని విధాలుగా ప్రైవేట్ సంస్థలు బాగు కోసమే ఈ ప్రైవేటీకరణ అని దుయ్యబట్టారు.దీని తోపాటు పురసేవలను కూడా మున్సిపల్ రంగంలో 975 673 జీవన ప్రకారం 14 పౌర సేవలను ప్రైవేటు వారికి ఇచ్చే ప్రయత్నం సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీలునాయకులు ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి ఏ శ్రీనివాసులు బీఎస్పీ రాష్ట్ర నాయకులు శ్రీరాములు వైయస్సార్సీపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అమానుల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఎరుకల శంకరయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపాల్ ,ఆల్ ఇండియా బి ఎస్ పి పార్టీ జిల్లా అధ్యక్షులు హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బిడ్డకూ రెండు పోలియో చుక్కలు ప్రాణాలకు శ్రీరామరక్ష

**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 28 మనం న్యూస్:** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాలతో గోళ్ల గ్రామంలో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం కళ్యాణదుర్గం గోళ్ల ప్రతి బిడ్డకు వేసే రెండు పోలియో చుక్కలు వారి నిండు ప్రాణాన్ని కాపాడుతాయి అని టీడీపీ మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు కళ్యాణదుర్గం మండలం 'గోళ్ల' గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా పోలియో కేంద్రంలో చిన్నారులకు చుక్కలు వేయించిన అనంతరం టీడీపీ మండల కన్వీనర్ గోళ్ల వెంకటేశులు మాట్లాడుతూ



చిన్నతనంలోనే పోలియో చుక్కలు వేయిస్తే పిల్లలకు జీవితాంతం ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో స్థానికులు, నాయకులు తలారి ఎస్వామి, దేవర్ల సురేష్, లింగమయ్య, నాగభూషణ, దాదులూరి సురేష్, తలారి రమణ, ఎద్దుల మల్లికార్జున, కురువ నారాయణ తదితరులు చురుగ్గా పాల్గొన్నారు.

## పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ పార్థసారథి

**పరిగి (మనం న్యూస్) జూన్ 28.** పెనుకొండ నియోజకవర్గం పరిగి పట్టణంలోని శ్రీ బీరలింగేశ్వర స్వామిని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కె పార్థసారథి. అదే విధంగా అంతకు ముందు ప్రాతః కాలంలోనే మడకశిర నియోజకవర్గం మడకశిర రూరల్ మండలం చందకచర్ల ఆంజనేయ స్వామిని హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాముల వారిని దర్శించి తన చిరకాల స్వప్నమైన



కేంద్రమంత్రి పదవి అబ్బడానికి వరమివ్వాలని మొక్కుబడి తీర్చుకొన్నట్లు నాయకులు, కార్యకర్తలు అభిమానులు చర్చించుకున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగామాజీ ప్రధానమంత్రి పి వి నరసింహారావు జయంతోత్సవం

- మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్

**మడకశిర,జూన్ 28,మనంన్యూస్:**మడకశిర పట్టణం ఆదిరెడ్డిపాళ్యంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం భారత మాజీ ప్రధాన మంత్రి పివి నరసింహరావు జయంతోత్సవంను ఘనంగా నిర్వహించినట్లు మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా పీవీ నరసింహరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగు నేల గర్వించదగ్గ ముద్దుబిడ్డ, నవభారత ఆర్థిక వ్యవస్థకు ఆద్యుడు, మాజీ ప్రధానమంత్రి 'భారతరత్న' స్వర్గీయ పి.వి. నరసింహారావు వారి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. వారి స్ఫూర్తి జాతికి ఎప్పటికీ మార్గదర్శకమని అయన పీవీ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు టీవీఎస్ మంజునాథ్,మందలపల్లి నాగరాజు,లోకేష్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోడిపల్లి మోహన్ కుమార్,మడకశిర పట్టణ అధ్యక్షుడు బాబు ప్రసాద్, నాయకులు సాయి సనత్ ,అనంత,శివ, తదితరులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## జూలై 5. 6న మహా శాంతియుత నిరసన కార్యక్రమాని విజయవంతం చేయండి



- ఏపీ నీట్ అభ్యర్థుల. మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్

**కర్నూలు జూలై 28మనం న్యూస్ః** ఆంధ్రప్రదేశ్లో మెడికల్ సీట్లు పెంచాలని జూలై 5. 6న మహా శాంతియుత నిరసన కార్యక్రమానికి విజయవంతం చేయాలని ఏపీ నీట్ అభ్యర్థుల. మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్ పిలుపునిచ్చారు ఆదివారం బిర్లా కాంపౌండ్ లోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఏపీ నీట్ అభ్యర్థుల మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల పెంపు, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణ కోసం జూలై 5వ తేదీన విజయవాడలోని ధర్నా చౌక్ దగ్గర భారీ శాంతి యుత నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఏపీ నీట్ అభ్యర్థుల అండ్ మెడికోస్ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుసేన్, తెలిపారు. జులై 5 6న జరిగే శాంతితో ధర్నాకు ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి నీట్ ఎగ్జామ్ రాసిన విద్యార్థులు, వారి తల్లిదం డ్రులు భారీ ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మెడికో అండ్ అప్పరెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పూజారి లక్ష్మయ్య , రవికుమార్,శాంతమూర్తి, షఫీ, మహబూబ్ భాష, ఖాయు,దాన వర్ధన్,నాయుడు. రామకృష్ణ. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన ఆఫ్రికా దేశాలు..

ఫిఫా ప్రపంచ కప్ లో ఇప్పటి వరకు ఓ లెక్క.. ఇక నుంచి మరో లెక్క.. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన వరల్ కప్ లో లీగ్ స్టేజ్ ముగిసింది. 48 జట్లు బరిలోకి దిగగా.. నాకౌట్ స్టేజ్ కు 32 అర్హత సాధించాయి. ఇక్కడ్నుంచి ఎవరు గెలిస్తే వారే ముందడుగు వేస్తారు. మిగతా జట్లు ఇంటిముఖం పడతాయి. ఈ క్రమంలో ఆఫ్రికా దేశాలు ఫిఫా ప్రపంచ కప్ లో సరికొత్త చరిత్రను లిఖించాయి. మరి ఆ ఘనత ఏంటి? అలాగే 'రౌండ్ 32'లో తలపడే జట్లేవో కూడా ఓ లుక్కేద్దాం..



నాకౌట్ లో అడుగు పెట్టిన 32 జట్లలో తొమ్మిది ఆఫ్రికా దేశాలు కావడం గమనార్హం. ఒకే వరల్ కప్ లో ఆఫ్రికాకు చెందిన టీమ్ లు రెండు మాత్రమే గతంలో నాకౌట్ కు చేరేవి. అదీనూ 2014, 2022 ప్రపంచ కప్ ల్లో జరిగింది. ఈసారి మాత్రం ఏకంగా 10 టీముల్లో 9 దూసుకొచ్చాయి. అందులో అతిచిన్న దేశం కేప్ వెర్డె కూడా ఉంది. మిగతా జట్లలో మొరాకో, దక్షిణాఫ్రికా, సెనెగల్, ఐవరీ కోస్ట్, ఘనా, ఈజిప్ట్, కాంగో, అల్జీరియా కూడా అర్హత సాధించాయి. ఇక ప్రపంచ కప్ లో సెమీస్ కు చేరిన ఏకైక జట్టు దక్షిణాఫ్రికా. నాలుగేళ్ల కిందట ఖతార్ వేదికగా జరిగిన ఫిఫా వరల్ కప్ లో సఫారీ జట్టు సెమీఫైనల్ లో అడుగు పెట్టింది. మరి ఇప్పుడు ఎన్ని జట్లు వెళ్తాయో చూడాలి. రౌండ్ 32లో గెలిచిన జట్టు రౌండ్ 16కు వెళ్తుంది. అక్కడ నుంచి క్వార్టర్స్ ఫైనల్స్ కు ఎనిమిది టీమ్ లు వెళ్తాయి. క్వార్టర్స్ లో గెలిచిన నాలుగు టీమ్ లు సెమీస్ లో తలపడాయి. అక్కడ్నుంచి ఫైనల్ లో కప్పు కోసం ఢీకొట్టుకుంటాయి.

**రౌండ్ 32 పోరు ఇలా..**

'రౌండ్ 32'కు అర్హత సాధించిన జట్ల మధ్య సోమవారం నుంచి మ్యాచులు ప్రారంభమవుతాయి. మొత్తం 16 మ్యాచుల్లో విజేతలుగా నిలిచిన టీమ్ లు రౌండ్16 లేదా ప్రిక్వార్టర్స్ లో తలపడతాయి. ఓడిన టీమ్ ఇంటిముఖం పట్టాల్సిందే. ఇక్కడ డ్రా అనే మాటే ఉండదు. నిర్ణీత సమయం, అదనపు సమయంలోగా ఎవరూ గోల్స్ చేయకపోతే.. పెనాల్టీ షూటౌట్ ద్వారా విజేతను నిర్ణయిస్తారు.

జూన్ 29: బ్రెజిల్ VS జపాన్, దక్షిణాఫ్రికా VS కెనడా
జూన్ 30: ఐవరీ కోస్ట్ VS నార్వే, జర్మనీ VS పరాగ్వే, నెదర్లాండ్స్ VS మొరాకో
జులై 1: ఫ్రాన్స్ VS స్వీడన్, మెక్సికో VS ఈక్వెడార్, ఇంగ్లాండ్ VS డీఆర్ కాంగో
జులై 2: యూఎస్ఏ VS బోస్నియా, బెల్జియం VS సెనెగల్
జులై 3: స్పెయిన్ VS ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ VS అల్జీరియా, పోర్చుగల్ VS క్రొయేషియా, ఆస్ట్రేలియా VS ఈజిప్ట్,
జులై 4: అర్జెంటీనా VS కేప్ వెర్డె, కొలంబియా VS ఘనా



## సిరీస్ క్లీన్ స్వీప్ చేసిన ఐర్లాండ్

### ఒక్క పరుగు తేడాతో టీంఇండియా ఓటమి..

బెల్ ఫాస్ట్ వేదికగా భారత్ తో జరిగిన ఉత్కంఠభరిత రెండో టి20 మ్యాచ్ లో ఐర్లాండ్ జట్టు ఘన విజయం సాధించింది. చివరి బంతి వరకు ఉత్కంఠ రేపిన ఈ పోరులో ఐర్లాండ్ కేవలం ఒక్క పరుగు తేడాతో విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో రెండు టీ20ల సిరీస్ ను ఐర్లాండ్ 2-0 తేడాతో సొంతం చేసుకుని, టీమిండియాపై చారిత్రాత్మక క్లీన్ స్వీప్ నమోదు చేసింది. ఐర్లాండ్ నిర్దేశించిన 155 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 153 పరుగులకు మాత్రమే పరిమితమై ఓటమి చవిచూసింది.భారత ఇన్నింగ్స్ లో యువ బ్యాటర్ తిలక్ వర్మ 55 పరుగులతో అద్భుత హాఫ్ సెంచరీ చేసి జట్టును గెలిపించేందుకు గట్టిగా పోరాడాడు. మిగిలిన వారిలో శివమ్ దూబె 20 పరుగులు, చివర్లో హర్షిత్ రాణా 21 పరుగులతో వేగంగా ఆడి ఆశలు రేకెత్తించినప్పటికీ జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. మిగతా కీలక బ్యాటర్లు తక్కువ పరుగులకే అవుట్ కావడం జట్టు విజయవకాశాలను దెబ్బతీసింది. ఒత్తిడి సమయాల్లో వికెట్లు కోల్పోవడంతో భారత్ లక్ష్యానికి రెండు పరుగుల దూరంలోనే నిలిచిపోయింది. ఐర్లాండ్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ భారత బ్యాటర్లను కట్టడి చేశారు. ముఖ్యంగా జై మూంద్రా, మాథ్యూ హోలార్డ్ అద్భుత బౌలింగ్ ను ప్రదర్శించి చెరో 3 వికెట్లు పడగొట్టి భారత ఇన్నింగ్స్ వెన్ను విరిచారు. వారికి తోడుగా హంఫ్రేస్, హ్యారీ టెక్టర్ చెరో వికెట్ తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. చివరి ఓవర్లలో ఐర్లాండ్ బౌలర్లు కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ తో బౌలింగ్ చేసి పట్టుబిగించడంతో, భారత్ కు పరాజయం తప్పలేదు.

## టీ20 వరల్డ్‌కప్ నుంచి భారత్ అవుట్

ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్-2026 టోర్నీలో భారత జట్టు ప్రయాణం ముగిసిపోయింది. ఆస్ట్రేలియాతో ఆదివారం తప్పక గెలవాల్సిన మ్యాచ్లో భారత్ ఓటమి పాలైంది. లండన్లో లార్డ్స్ వేదికగా టాస్ గెలిచిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్ అర్ధ శతకం (56)తో అదరగొట్టగా.. ఓపెనర్లు స్మ ృతి మంధాన (38), షఫాలీ వర్మ (34) రాణించారు. వన్డౌన్లో వచ్చిన జెమీమా రోడ్రిగ్స్ 34 పరుగులు చేసింది. అయితే, ఆఖరి ఓవర్లో ఆమె రిటైర్డ్ అవుట్గా వెనుదిరగగా.. రిచా ఘోష్ ఆమె స్థానంలో వచ్చింది. అయితే, రిచా ఒక్క పరుగే చేయగా.. దీప్తి శర్మ నాలుగు పరుగలతో అజేయంగా నిలిచింది.

ఆస్ట్రేలియా బౌలర్లలో కెప్టెన్ సోఫీ మోలినెక్స్ రెండు వికెట్లు దక్కించుకుంది. ఇక లక్ష్య ఛేదనకు దిగిన ఆసీస్కు ఆదిలోనే రేణుకా సింగ్ షాకిచ్చింది. ఓపెనర్ జార్జియా వోల్ (4)ను స్వల్ప స్కోరుకే వెనక్కి పంపింది. అయితే, బెత్ మూనీ (22), ఫోబీ లిచిఫీల్ (22) నిలకడగా ఆడుతూ స్కోరు బోర్డును ముందుకు నడిపారు. అయితే,



ఎలిస్ పెర్రి (56), ఆష్లే గార్డ్నర్ (53 నాటౌట్) అద్భుత అర్ధ శతకాలతో దుమ్మురేపారు.

ఈ క్రమంలో 19 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసి ఆసీస్ జయభేరి మోగించింది. తమతో పాటు గ్రూప్-ఎ నుంచి సౌతాఫ్రికాను సెమీస్కు తీసుకువెళ్లింది. ఇక ఆసీస్ చేతిలో ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైన భారత్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

## వరల్ రోయింగ్ కప్ లో భారత్ సరికొత్త చరిత్ర..

భారత ఆర్మీకి చెందిన ఉజ్వల్ కుమార్, లక్షయ్ చరిత్ర సృష్టించారు. 2026 వరల్ రోయింగ్ కప్- ఐఐఐలో భారత్ స్వర్ణం గెలుచుకుంది. వరల్ రోయింగ్ కప్ ఈవెంట్ లో ఫస్ట్ టైమ్ బంగారు పతకం సాధించింది. లైట్ వెయిట్ మెన్స్ డబుల్ స్కల్స్ ఫైనల్ లో భారత్ జోడీ 6:26.09 నిమిషాల్లో రేస్ ను పూర్తి చేసింది. హాంకాంగ్ (6:27.14), నెదర్లాండ్స్ (6:27.36) తర్వాత స్థానాల్లో నిలిచాయి. ఉజ్వల్ కుమార్, లక్షయ్ భారత ఆర్మీలో విధులు నిర్వర్తిస్తున్నారు. లాసెర్న్కు వెళ్లిన 18 మందితో కూడిన స్క్వాడ్ లో 17 మంది ఆర్మీకి చెందినవారే కావడం గమనార్హం. మరొకరు నేవీకి చెందిన అథ్లెట్. గత కొన్నేళ్లుగా రోయింగ్ పై మిలటరీ భారీగానే వెచ్చించింది. అథ్లెట్లకు సదుపాయాలను కల్పించి ప్రోత్సహించింది. రోయింగ్ కప్ లో ఫైనల్ కు చేరిన భారత్ కు గట్టిపోటీనే ఎదురైంది. కానీ, వీరిద్దరూ ప్రత్యర్థులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా టీమ్ఇండియాను విజయతీరాలకు చేర్చారు.




## 'రౌడీ జనార్ధన' కోసం స్పెషల్ సాంగ్?

విజయ్ దేవరకొండ హీరోగా దర్శకుడు రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న సినిమా 'రౌడీ జనార్ధన'. ఈ సినిమాలో ఓ ఐటెం సాంగ్ అనుకుంటున్నారు. ఈ సాంగ్ లో విజయ్ దేవరకొండతో కలిసి డాన్స్ చేయడానికి ఓ బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ను తీసుకోబోతున్నారని తెలుస్తోంది. మరి ఇప్పుడు విజయ్ దేవరకొండ సరసన ఏ హీరోయిన్ స్పెషల్ సాంగ్ చేస్తోందో చూడాలి. అన్నట్టు ఈ సినిమాలో వచ్చే ఫ్లాష్ బ్యాక్ లో విజయ్ దేవరకొండ ఫుల్ యాక్షన్ మోడ్ లో కనిపిస్తాడట.



పైగా విజయ్ దేవరకొండ యాక్షన్ సీన్స్ సినిమా మొత్తంలోనే మెయిన్ హైలైట్ గా ఉంటాయట. స్టార్ ప్రొడ్యూసర్ దిల్రాజు నిర్మిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరో రాజశేఖర్ కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. అన్నట్టు రాజశేఖర్ పాత్ర అండ్ ఆయన లుక్ మునుపెన్నడూ చూడని రీతిలో ఉంటుందట. కాగా ఈ సినిమా కథ గ్రామీణ నేపథ్యంలో సాగనుంది. ఈ సినిమాలో విజయ్కు జోడీగా కీర్తి సురేశ్ నటించనుంది. మొత్తానికి ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. మరి ఈ సినిమా ఏ రేంజ్ లో ఉంటుందో చూడాలి.



## ఆగస్టు నుంచి స్టార్ట్ కానున్న 'జార్జ్ క్రిష్'!





దర్శకుడు శ్రీను వైట్ల - హీరో శర్వానంద్ కాంబినేషన్ లో రాబోతున్న సినిమా 'జార్జ్ క్రిష్'. ఆగస్టు మొదటి వారం నుంచి ఈ సినిమా ఫస్ట్ షెడ్యూల్ లో ఓపెనింగ్ సన్నివేశాలను చిత్రీకరిస్తారని, అనంతరం ఆగస్టు నాలుగో వారంలో జరగబోయే రెండో షెడ్యూల్ లో హీరో - హీరోయిన్ల పై లవ్ సీన్స్ ను షూట్ చేస్తారని తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో 'మ్యాడ్', '8 వసంతాలు' ఫేమ్ అనంతిక సనీల్ కుమార్ హీరోయిన్ గా ఫిక్స్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. కానీ, ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. మరో భాగ్యశ్రీ బోర్సే పేరు కూడా బలంగా వినిపిస్తోంది.

కాగా గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ కామెడీ 'విశ్వం' ఏవరేజ్ గా నిలిచింది. దీంతో, ఎలాగైనా మళ్ళీ టాలీవుడ్ లో తన తర్వాత సినిమాతో బిజీ అయ్యేందుకు శ్రీనువైట్ల తెగ కష్ట పడుతున్నాడట. ఈ క్రమంలోనే శర్వాకి కథ చెప్పాడు. కాగా తెలియని వయసులో ఆవేశంలో చేసిన ఓ పని కారణంగా హీరో లైఫ్ లో జరిగే డ్రామా చాలా బాగుంటుందట. అనిల్ సుంకర ఈ సినిమాను నిర్మించనుంది.

## ఆ తిరస్కారంతోనే 'కల్కి'లో బుజ్జి పాత్ర: కీర్తి సురేశ్



ప్రపంచ సినీప్రియుల్ని అలరించిన చిత్రం 'కల్కి 2898ఏడీ'. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం విడుదలై నేటితో రెండేళ్లు పూర్తయింది. ఇందులో తన గొంతుతో బుజ్జి పాత్రకు ప్రాణం పోసి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది నాయిక కీర్తి సురేశ్. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ''నాగ్ అశ్విన్ ఈ సినిమాలో బుజ్జి కాకుండా మరో పాత్రను చేయమని ఆఫర్ చేశారు. కానీ దాని పట్ల నాకెందుకో అంత నమ్మకం కలగలేదు. కానీ ఆ తర్వాత రోజు ఆయన నన్ను మరో అద్భుతమైన పాత్ర ఉంది.. కనీసం అదైనా చేస్తావా? అని అడిగారు. తన సినిమాలో కచ్చితంగా ఏదో ఒక విధంగా భాగమవుతానని నాకు తెలుసు. నిజానికి.. మొదటి పాత్రను తిరస్కరించినందుకు సంతోషంగా ఉంది. దానివల్లే బుజ్జి పాత్రను చేయగలిగాను. దీనికి కేవలం నా స్వరం మాత్రమే అందిస్తే చాలని చెప్పారు నాగ్ అశ్విన్. అప్పుడు నాకు సరిగ్గా అర్థం కాలేదు. అందుకే షూటింగ్ లో నేను పాల్గొనాల్సిన అవసరం లేదా? అని అడిగాను. ''అవసరం లేదు..నాకు కేవలం మీ గొంతు మాత్రమే కావాలి'' అని చెప్పారు. ఇదేదో కొత్తగా ఉందని వెంటనే ఓకే అన్నాన''ని చెప్పుకొచ్చింది కీర్తి.

## నా ఎదుగుదలకు కారణం అదే - కంగనా రనౌత్

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ 'కంగనా రనౌత్' వివాదాస్పద విషయాలతో ఘాటైన వ్యాఖ్యలతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. పైగా ఆమె సోషల్ మీడియాలో ఎప్పుడూ ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటుంది. ఐతే, రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కంగనా మాట్లాడుతూ.. 'ఎప్పటి నుంచో నా పై ఎంతోమంది ఎన్నో విమర్శలు చేస్తూ వస్తున్నారు. నేను రాజకీయ నాయకురాలిగా ఉన్నప్పటికీ.. ఆ విమర్శలు నన్ను వదలడం లేదు. కానీ, హిందీ సినీరంగంలో నా దశాబ్దాల కెరీర్ ను వెనక్కి తిరిగి చూసుకుంటే.. నా ఎదుగుదలకు మనసుకు హత్తుకునే కథలే ముఖ్య కారణం. నా కెరీర్ లో అలాంటి కథలకే నేను ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాను. అందుకే, నేను నటీనటుల కంటే పాత్రలే గొప్పవి అని నమ్ముతాను. ఐతే, అలాంటి గొప్ప పాత్రలు మన దగ్గరకు రావడానికి ఎంతో సహనం, ఓర్పు అవసరం. ప్రధానంగా కొన్ని స్టార్ల రొటీన్ సినిమాలకు 'నో' చెప్పడం నేర్చుకోవాలి. ఈ క్రమంలో ఎంతోమందికి మనం టార్గెట్ అవ్వొచ్చు. ఒక్కోసారి వాళ్ళు మనకు దక్కాల్సిన సినిమాలను కూడా మనకు రాకుండా చేయొచ్చు. అయినా, నచ్చని కథలను దూరంగానే పెట్టాలి. అప్పుడే.. రెగ్యులర్ హీరోయిన్ లిస్ట్ లో ఏ హీరోయిన్ ఉండదు. నేను నా కెరీర్ ను అలాగే బిల్ చేసుకున్నాను' అంటూ కంగనా రనౌత్ తెలిపింది. సహజంగా విమర్శలు చేసే అలవాటు ఉన్న కంగనా.. ఇలాంటి కామెంట్స్ చేయడంతో.. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.


## మెగాస్టార్ 'విశ్వంభర' పై కొత్త అప్ డేట్ !

మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ట కాంబినేషన్ లో రాబోతున్న చిత్రం విశ్వంభర. వాస్తవానికి ఈ చిత్రం జనవరి 2025లో ప్రేక్షకుల ముందుకు వస్తుందని భావించారు, కానీ, ఈ సినిమా విడుదల వాయిదా పడుతూ వస్తోంది. మరి ఈ గ్రాండ్ ఫాంటసీ డ్రామా ఎప్పుడు విడుదల అవుతుంది అనేది ఇంకా క్లారిటీ లేదు. తాజాగా వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం.. ఈ సినిమాలోని విఎఫ్ఎక్స్ వర్క్ పూర్తి అయిందని.. ఆ విజువల్స్ ను టీమ్ అంతా చూసిందని.. మెగాస్టార్ చిరంజీవి కూడా చూశారని.. చిరుకి కూడా ఆ విజువల్స్ బాగా నచ్చాయని తెలుస్తోంది.

కాగా ఈ సినిమాలో త్రిష కృష్ణన్ కథానాయికగా నటిస్తోంది. అన్నట్టు 'జగదేకవీరుడు అతిలోకసుందరి' సినిమాలోని వినోదం, 'హిట్లర్' లోని సెంటిమెంట్ ఈ సోషియో ఫాంటసీ సినిమాలో కనిపిస్తాయని తెలుస్తోంది. కాగా సృష్టి, స్థితి, లయ ఈ మూడింటి నేపథ్యంలో ఈ కథ సాగుతుందట. ఈ భారీ చిత్రానికి ఆస్కార్ విన్నర్ కీరవాణి సంగీతం అందిస్తుండగా యూవీ క్రియేషన్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు. ఈ చిత్రంలో ఆషిక రంగనాథ్, రమ్య పసుపులేటి, ఇషా చావ్లా మరియు అశ్రిత వేముగంటి నందూరి కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# విచ్చలవిడిగా... దోపిడి...!



- జోరుగా ప్రైవేట్ స్కూళ్ల వ్యాపారం
- కాసుల మత్తులో చోద్యం చూస్తున్న జిల్లా విద్యాశాఖ
- కాగితాలకే పరిమితమైన ప్రభుత్వ జీవోలు
- విద్యార్థి సంఘాలపై యాజమాన్యాల కన్నెర్ర
- పోలీసుల ప్రమేయంతో కేసుల నమోదు
- వాణిజ్య వ్యాపార కేంద్రాలుగా మారిన కొన్ని ప్రైవేటు పాఠశాలు
- ప్రవేట్ ఉపాధ్యాయుల బోధన అర్హతపై తనిఖీ ఎక్కడ

సూర్యాపేట జూన్ 28 (మనం ప్రతినిధి) ప్రవేట్ పాఠశాలలపై... సూర్యాపేట జిల్లా విద్యాశాఖ పట్టి పట్టనట్టు కనబడుతుంది.. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో.... యదేచ్ఛగా అధిక ఫీజులు... పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు ఇతర వస్తువులపై... పాఠశాల యాజమాన్యం తనకు ఇష్టం వచ్చిన రీతిలో... ధరలు ఫిక్స్ చేసి.. నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి... ముక్కు పిండి డబ్బులు వసులు చేస్తుండడం పరిపాటిగా మారింది... కాస్త కూసో... ఆర్థికంగా స్థిరపడ్డ కుటుంబాల తల్లిదండ్రులు ఎలాగో అలా నెట్టుకొస్తూ... పాఠశాల యాజమాన్యం అడిగినంత ముట్టజెప్పి.. ప్రైవేట్ పాఠశాలకు పంపుతుంటే... ప్రతిరోజు... కూలి నాలి చేసుకుంటూ.. తమల జీవితాంతం కష్టపడకుండా... చదువుకొని ఉన్నత స్థితిలో.. ఉండాలని ఒక చిన్న కోరికతో.. ఎన్ని ఇబ్బందులు. పడ్డా కష్టం వచ్చినా భరిస్తూ తమ పిల్లలకు.. మంచి విద్యను అందించాలని .. సంకల్పంతో.. నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులు... ప్రైవేట్ పాఠశాలలు ఆశ్రయిస్తుంటే... ఆ నిరుపేద కుటుంబాల తల్లిదండ్రుల.. ఆశ..అవసరాలను ఆసరాగా తీసుకొని... ప్రవేట్ పాఠశాల యాజమాన్యాలు... ఫీజుల నుండి మొదలుకొని.. ఇతర వస్తువుల. విద్యార్థులకు అంట గడుతు.. అధిక మొత్తం డబ్బులను వసూలు చేస్తూ.. వ్యాపార వాణిజ్య కేంద్రంగా ప్రవేట్ పాఠశాలలు మారడం గమనార్ధం... ఈ నేపథ్యంలో వచ్చే చాలీచాలని జీతాలతో.. కుటుంబాన్ని పోషించుకుంటున్న... నిరుపేద కుటుంబాల తల్లిదండ్రుల పిల్లలకు ... ప్రైవేట్ పాఠశాల ద్య..అందని ద్రాక్ష పండులా మారింది... అయితే 2026 విద్యా సంవత్సరం కూడా ప్రతి సంవత్సరం లాగే.. ఈసారి కొన్ని మాత్రమే ప్రవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోకుండా... ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఉండడం... గమనించి ఈసారి నిరుపేద కుటుంబాల పక్షాన... ఈ ప్రైవేటు పాఠశాలల దోపిడీని అడ్డుకునేందుకు... విద్యార్థి సంఘాలు నడుము కట్టాయి... ఇందులో భాగంగానే.... ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా... ప్రవేట్ పాఠశాలల దోపిడీపై గల విప్పేందుకు విద్యార్థి సంఘాలు సిద్ధపడ్డాయి... ఈ తరుణంలో శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం.. అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ ఇతర వస్తువులు అమ్ముతుండగా... విద్యార్థి సంఘాలు...అక్కడికి చేరుకొని.. ఇదే తరహా పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ అధిక ధరలకు విద్యార్థులకు అమ్ముతున్నారనే సమాచారం తెలుసుకున్న... విద్యార్థి సంఘాల నాయకులు హుటాహుటిన అక్కడికి వెళ్లి ప్రశ్నించడంతో... పాటు ధర్నాకు దిగాయి.. పాఠశాల యాజమాన్యం మొదటిగా తమ తప్పులు ఒప్పుకున్న తీరును చరవాణిలో వీడియో రూపంలో విద్యార్థి సంఘాలు బట్టబయలు చేశాయి. తర్వాతి గంటల వ్యవధిలో...ఏంఆలోచించుకున్నారో ఎవరి సలహాసో కానీ... సీన్ రివర్స్ చేసి... పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది... దీంతో పాఠశాల వద్దకు రంగ ప్రవేశం చేసిన స్థానిక పోలీసులు. అప్పటికే నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్న పుస్తకాలు నోట్ బుక్స్ ఇతర సామాగ్రిని.. జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి... అప్పచెప్పేందుకు.. విద్యార్థి సంఘాల నాయకులు పుస్తక సామాగ్రిని తరలిస్తుండగా పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడం... విధితమే... ఇక్కడే.. ప్రజలను ఆలోచింపజేసే ప్రశ్న తలెత్తుతుంది... శ్రీ చైతన్య పాఠశాల అమ్ముతున్న పుస్తకాలను సీజ్ చేసిన... ప్రభుత్వ విద్యాధికారులు... ఇదే రెండు రోజుల వ్యవధిలో త్రివేణి పాఠశాల యాజమాన్యం... అమ్ముతున్న పుస్తకాలను... ఈ తేడాను గమనించిన విద్యార్థి సంఘ నాయకులు... జిల్లా విద్య అధికారిని చరవాణిలో జరుగుతున్న దోపిడీ దృష్టికి తీసుకొచ్చి విద్యార్థి సంఘ నాయకులు ప్రశ్నిస్తే. తమ పరిధి కాదు మున్సిపల్ పరిధి వాణిజ్యం అంటూ.బుకాయించడం. పొంతన లేని సమాధానం.. చరవాణిలో చెక్కర్లు కొడుతుంది అలాంటప్పుడు శ్రీ చైతన్య పాఠశాల పుస్తకాలు అదే ప్రభుత్వ విద్యాధికారులు ఎలా సీజ్ చేస్తారు... అనే వాదన తెర మీదకు వస్తుంది. అంతేకాకుండా... విద్యార్థి సంఘాల నాయకులు. పుస్తకాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి అప్పజెప్పాలి అనే ఉద్దేశంతో ఆటోలో తరలిస్తుండగా అడ్డుపడ్డ పోలీస్ యంత్రాంగం కలుగజేసుకొని మళ్లీ పుస్తకాలను పాఠశాలలో యధావిధి స్థానంలో ఉంచడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది... లోపాయి కారికంగా ఏం జరిగిందో అనే ప్రశ్న విద్యార్థి సంఘాలకు ప్రజలను ఆలోచింప చేస్తుంది .. అంతేకాకుండా రాకెట్ కంటే స్పీడ్ గా విచారణ చేసి... విద్యార్థి సంఘాల నాయకులపై కేసు నమోదు కావడం.. వెనుక ఆంతర్యం ఏమి దాగుందో అనే సందేహం గందరగోళాన్ని సృష్టిస్తుంది.. ఇంత జరిగిన పాఠ్యపుస్తకాల అమ్మకాల నిలుపుదల చెయ్యకపోగా.. అవి యధావిధి స్థానానికి చేర్చడం కొసమెరుపు... ఇటువంటి సంఘటనపై జిల్లా విద్యా శాఖతోపాటు పోలీస్ శాఖ.. అసలు పాఠ్యపుస్తకాలు ఎందుకు అక్కడే ఉంచాల్సి వచ్చిందో... దీనిపై నీకు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది... సమగ్రన విచారణ చేపట్టాలనే డిమాండ్ ప్రజల నుండి వ్యక్తం అవుతుంది.. లేకుంటే ఈ రెండు శాఖలు ప్రజల్లో పలుచనబడే అవకాశం లేకపోలేదు.. ప్రైవేట్ పాఠశాలలుప్రభుత్వ నిబంధనలు బేకాతర్..! ప్రభుత్వ నిబంధన ప్రకారం విద్యాశాఖ 1994లో జీవో నెంబర్ 01 .అమల్లోకి తెచ్చింది.. 2009. జీవో నెంబర్ 90 ప్రకారం ప్రతి ప్రవేట్ పాఠశాల యాజమాన్యం నర్సరీ నుండి పదవ తరగతి వరకు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు ధరల పట్టిక.. బోర్డు ప్రతి ప్రవేట్ పాఠశాలలో పెట్టాలి.. అంతేకాకుండా... జీవో నెంబర్ 16 లో ప్రైవేట్ పాఠశాలలో బోధన చేసే అధ్యాపకులకు కనీసం అర్హత కలిగి ఉండాలి... ఇందులో నర్సరీ నుండి ఎల్కేజీ. యూకేజీ. డిగ్రీ ఒకటి నుండి ఐదో తరగతి ప్రైమరీ స్థాయిలో బోధన కు డిగ్రీతోపాటు బిఈడి .. 6 నుండి పదవ తరగతి వరకు.. బిఈడి టెట్లో అర్హత సాధిస్తే ఉపాధ్యాయుడు బోధనకు అర్హుడు.. అని ప్రభుత్వ విడుదల చేసిన జీవోలోనీ నిబంధనలు కచ్చితంగా సూచిస్తుంటే.. దీనిని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఎంతవరకు అమలు చేస్తున్నాయో జిల్లా విద్యాశాఖ అధికారుల తనిఖీ చేస్తే బయటపడుతుంది... మరో విశేషం ఏమిటంటే ఈ బోధన అధ్యాపకుల ప్రవేట్ నియామకం.. అది కూడా పాఠశాల ప్రత్యేక కమిటీ నిర్ణయం అనుగుణంగా ఎంపిక చేయాల్సి ఉంటుంది. దీనితోపాటు యాజమాన్యం విద్యార్థుల దగ్గర నుండి నిర్దేశించిన ఫీజు మినహా మరి ఎలాంటి రుసుము వసూలు చేయకూడదు.. విద్యాశాఖ ప్రైవేట్ పాఠశాలకు అనుమతులు ప్రభుత్వం జారీ చేస్తుంది... ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా సుమారు 72 ప్రవేట్ పాఠశాలలు ఉన్నాయి ఇందులో మెజార్టీ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలు జీవో ప్రకారం నడుస్తున్నాయో లేదో జిల్లా విద్యాశాఖ అధికారులు తనిఖీ చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది.. ఎందుకంటే ఇప్పటికే చాలా పాఠశాలలు నిబంధన ప్రకారం కొనసాగుతుండటం లేదని ఆరోపణలు గుప్పుమంటున్నాయి..



## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

చిలుకూరు జూన్28(మనం న్యూస్): చిలుకూరు మండలంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని మొత్తం 21 పోలియో బూత్ లలో అమలు చేశామని వైద్యాధికారి డా. సుభాష్ తెలిపారు .ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచ్లు తమ తమ గ్రామాల్లో పోలియో బూత్లను ప్రారంభించారు మండలంలో మొత్తం 2,639 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయగా, ఇది లక్ష్యంలో 95 శాతం పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు.అదేవిధంగా, రామాపురం బుడగ జంగాల కాలనీ అధిక ప్రమాద (హై రిస్క్) జనాభా ప్రాంతంగా గుర్తించబడినందున, వైద్యాధికారి ఆధ్వర్యంలోని మొబైల్ బృందం ఇంటింటికీ వెళ్లి 21 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎన్. అంజయ్య, సి. పద్మ, ఎం. పద్మ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పురాతన చింతచెట్టు కూలి ఇల్లు ధ్వంసం రూ.25 లక్షల ఆస్తి నష్టం



- అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని బాధితుల ఆవేదన

మహబూబాబాద్, జూన్ 28(మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం గోపాలగిరి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. శనివారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో గ్రామంలోని భారీ పురాతన చింతచెట్టు అకస్మాత్తుగా విరిగి యనమాల మమత (భర్త: దివంగత వెంకటపతి) నివాస గృహంపై కూలిపోయింది. చెట్టు ఇంటిపై పడటంతో ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. అదే సమయంలో విద్యుత్ తీగలు తెగిపోవడంతో మంటలు చెలరేగి స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న ఇద్దరు వ్యక్తులు అదృష్టవశాత్తూ ప్రాణాపాయం నుంచి తృటిలో తప్పించుకున్నారు. అయితే, ఇల్లు పూర్తిగా ధ్వంసం కావడంతో బాధిత కుటుంబం రాత్రంతా ఆరుబయట గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. బాధితుల కథనం ప్రకారం, ప్రమాదకర స్థితిలో ఉన్న ఈ పురాతన చింతచెట్టును తొలగించాలని సుమారు పది రోజుల క్రితమే పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ మరియు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని, సుమారు రూ.25 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి, ఇంటి పునర్నిర్మాణానికి అవసరమైన నష్టపరిహారం మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. అలాగే గ్రామాల్లో ప్రమాదకరంగా ఉన్న పాత చెట్లను గుర్తించి వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థలో ఉన్న చింతచెట్టును తొలగించాలని ముందుగానే ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించని పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పల్స్ పోలియో కార్యక్రమం



తిరుమలగిరి, జూన్ 28 (మనం న్యూస్): తిరుమలగిరి ఎక్స్ రోడ్ లో ఎమ్మెల్యే మందుల.సామేలు పల్స్ పోలియో కేంద్రాలో పోలియో చుక్కలను ఆదివారం వేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని చెప్పారు.పోలియో చుక్కలు వేయించడం వలన పోలియో వ్యాధి రాకుండా నివారించవచ్చని అన్నారు. ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.పల్స్ పోలియో చుక్కలు వేయించడం వలన ప్రతి బిడ్డ పోలియో వ్యాధికి గురికాకుండా ఉంటారని పోలియో రహిత దేశంగా చూడాలని అన్నారు.

## పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి



నేరేడుచర్ల జూన్ 28 మనం న్యూస్: పోలియో రోహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యమని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పున్న నాగిని తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొనతం చిన్న వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. డా. పున్న నాగిని మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని, ఏ చిన్నారి కూడా పోలియో చుక్కలు తీసుకోకుండా మిగిలిపోకూడదని రెండు రోజులపాటు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేసి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాల్లోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొనతం మంజులా రెడ్డి బోలిశెట్టి లక్ష్మయ్య కొత్త లక్ష్మణ్ వైద్య ఆరోగ్య సిబ్బంది సల్వాది శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

- జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

నలగొండ-- జూన్ 28 (మనం ప్రతినిధి ) జిల్లాలో ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. ఆదివారము స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రము మాన్యం చల్కలో జాయింట్ డైరెక్టర్ డాక్ట ర్ సుపర్నా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే రాహుల్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పద్మ తో కలిసి ఆ పల్స్ పోలియో కార్యక్రమము ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేసినారు. జిల్లాలో ఐదు సంవత్సరముల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని ఆరోగ్య శాఖ అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించినారు. బస్టాండు రైల్వే స్టేషన్లలో 24 గంటలు మూడు రోజులు ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు అక్కడ నిరంతరము పోలియో చుక్కలు వేయినట్లు ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు బూతులలో ఉదయము ఏడు గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు పోలియో చుక్కలు వేసినట్లు జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డాక్టర్ పద్మ తెలిపినారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమ రాష్ట్ర పరిశీలకురాలు జాయింట్ డైరెక్టర్ సూపర్నా, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే రాహుల్, జులై మునైజేషన్ అధికారి డాక్టర్ ఎస్ పద్మ, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ కే నగేష్, డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ నగేష్, డాక్టర్ శంకర్ మరియు ఆరోగ్య విద్య విస్తరణాధికారి అంజయ్య గౌడ్ తో కలిసి పోలియో చుక్కల కార్యక్రమము ప్రారంభించి చిన్నారులకు చుక్కలు వేసినారు.

## విచ్చలవిడిగా... దోపిడి...!

- ఎలక్షన్.. సెలక్షన్..కలెక్షన్
- బీఆర్ఎస్ చేసిన త్యాగం ఇదే
- 'గులాబీ' పాలన మా పాలనపై చర్చకు సిద్ధమా
- అసెంబ్లీ వేదికగా అడిగినన్ని రోజులు చర్చిద్దాం
- నల్లగొండ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





నల్లగొండ జూన్ 28 (మనం ప్రతినిధి ): తన జీవిత ఆశయం మూసి నదిని ప్రక్షాళన చేయడం అని, నాడు తెలంగాణ కోసం మంత్రి పదవి త్యాగం చేసిన నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని.. ఆయన తర్వాత మళ్లీ పదవీ త్యాగం చేసిన ఏకైక వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. కానీ బీఆర్ఎస్ నేతలు తామే త్యాగం చేశామని అంటున్నారని, బీఆర్ఎస్ త్యాగం అంటే ఎలక్షన్, సెలక్షన్, కలెక్షన్ అని ఎద్దేవా చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లాలో సీఎం పర్యటించారు. రూ.13 వేల కోట్లతో ఆర్ అండ్ బి చేపట్టనున్న 6000 కిలోమీటర్ల హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. కనగల్ హ్యామ్ రోడ్ల పైలాను ఆవిష్కరించారు. అనంతరం నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. తెలంగాణ కోసం వందల మంది త్యాగాలు చేసి రాష్ట్రం సాధిస్తే.. ఆ త్యాగాన్ని బీఆర్ఎస్ వాళ్లు తమ ఖాతాలో నిస్సిగ్గుగా వేసుకు న్నారని విమర్శించారు. బీఆర్ఎస్ వాళ్లది. త్యాగమైతే.. ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారిది ఏమనాలని ప్రశ్నించారు. తెలంగాణలో వందేళ్లలో జరగని విధ్వంసాన్ని కల్వకుంట్ల ఫ్యామిలీ సృష్టించిందని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం అవినీతిని చూసే ప్రజలు ఆ కుటుంబాన్ని శాశ్వతంగా బహిష్కరించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మళ్లీ వారికి పదవులు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తన మంత్రివర్గంలో ఒక్క మహిళకు సైతం చోటు ఇవ్వలేదన్నారు. కానీ తాము అధికారంలోకి వచ్చాక ఏటా రూ.16 వేల కోట్లు ఖర్చు చేస్తూ నిరుపేదలకు సన్నబియ్యం ఇస్తు న్నామని చెప్పారు. పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ పేదల గురించి పట్టించుకోలేదని, వాళ్లు మాత్రం ఫామ్ హౌస్లు కట్టుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ కు గతమే కానీ భవిష్యత్తు లేదని ముఖ్యమంత్రి విమ ర్శించారు. ఆ పార్టీకి పాతర వేశామని.. మళ్లీ మొక్క సైతం మొలవనీ య్యమని ప్రజలే అంటున్నారని వ్యాఖ్యానించారు. అధికారం పోయిన అక్కసుతో మూసీ కాలుష్యం కంటే ఎక్కువగా కడుపులో విషం నింపు కున్నారని ఫైర్ అయ్యారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండున్నరేళ్ల తమ పాలనపై చర్చకు సిద్దమా? స్పీకర్కు లేఖ రాయండి.. మేనిఫెస్టో లపై అడిగినన్ని రోజులు అసెంబ్లీ వేదికగా చర్చిద్దాం' అని సవాల్ విసిరారు. నేడు ఫామ్ హౌస్లో ఉన్న కేసీఆర్ తింటున్న సన్న బియ్యమే పేదలు తింటున్నారని, అనుమానం ఉంటే కేటీఆర్ తండాలకు వెళ్లి చూసుకోవచ్చని సూచించారు. ఎస్ఎల్బీసీని పదేళ్లు పడావ్ పెట్టిన దుర్మార్గులు బీఆర్ఎస్ నేతలని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టిందన్నారు.ఐన కాంగ్రెస్ కార్యకర్తలు భయపడలేదని అన్నారు. నల్గొండ జిల్లాలో తాను సీఎల్పీ నేతగా ఉన్నప్పుడు పాదయాత్ర చేశానని, ఇక్కడ సమస్యలన్నీ కూడా తనకు తెలుసు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తున్నామన్నారు. 200 యూనిట్ల వరకు పేదలకు ఫ్రీ కరెంటు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రంలో పాలన చేసి ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే తమ ప్రభుత్వం చాలా జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు.కేసీఆర్ ప్రభుత్వం కాలేశ్వరం ద్వారా వేల కోట్ల రూపాయలు దోచుకుందన్నారు .కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని నాడు సీఎం గా ఉన్న కేసీఆర్ ఎస్ ఎల్ వి సి ని పట్టించుకోలేదన్నారు. నల్గొండ పట్టణాన్ని కార్పొరేషన్ చేసిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 12 స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తిచేసి చరిత్ర సృష్టిస్తామన్నారు. దిండి ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తామన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పూర్తి చేసి ప్రజలకు కానుక కూడా ఇస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీలు కుందూరు రఘువీర్ రెడ్డి ,చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం ,శంకర్ నాయక్ , ఎమ్మెల్యేలు వేముల వీరేశం ఐలయ్య జైలర్ రెడ్డి అనిల్ కుమార్ రెడ్డి బాలు నాయక్ ఉత్తమ్ పద్మావతి, బత్తుల లక్ష్మారెడ్డి నల్గొండ మున్సిపల్ మేయర్ గురు చైతన్య శ్రీనివాస్ రెడ్డి డిప్యూటీ మేయర్ అసరా పల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్ డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి డిసిసి అధ్యక్షులు పూర్ణ కైలాస్ నాయకులు నేటి విద్యాసాగర్ పాలెం రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండు చుక్కలు-ప్రతి చిన్నారి భవిష్యత్తుకు రక్షణ

## పల్స్ పోలియో కార్యక్రమం లో పాల్గొన్న ములుగు జిల్లా అత్మ కమిటీ ఛైర్మన్ చిటమట రఘు



**ఏటూర్ నాగారం, జూన్ 28, మనం ప్రతినిధిః** ఏటూరునాగారం లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల బాధ్యతగా తీసుకోవాలని నిర్లక్ష్యం చేస్తే జీవితాంతం బాధపడవలసి వస్తుందని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలే తప్ప నిర్లక్ష్యం చేరదని తల్లిదండ్రులను కోరారు మీ గ్రామాలలో, పట్టణాలలో గ్రామపంచాయతీలలో, పల్స్ పోలియో చుక్కలు వేస్తున్నారని తెలిసిన వెంటనే చిన్న పిల్లల తల్లిదండ్రులు పోలియో చుక్కలను వేయించుకోవాలని ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు అన్నారమన పిల్లల ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి అని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యదర్శి ఎండి ఖలీల్ ఖాన్, రహిమాన్,ఏఎన్ఎం ఆశా వర్కర్ గొట్టే నాగమణి అంగన్వాడి టీచర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

- చంద్రుపల్లిసర్పంచ్ గుర్సింగ బాపు

**మహాదేవపూర్ జూన్ 28మనం న్యూస్ః** మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు గ్రామ సర్పంచ్ గుర్సింగ బాపు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకుసూచించారు. పిల్లల ఆరోగ్య రక్షణలో పోలియో టీకాఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ జారిన, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు



# నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై పోలీసుల ప్రత్యేక తనిఖీలు



- డాగ్ స్క్వాడ్ బృందం కిరాణా దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలన

**గోవిందరావు పేట ( పసర) 28 మనం ప్రతినిధి:** ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ములుగు డీఎస్పీ రవీందర్ సూచనల మేరకు పసర సిఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోవిందరావు పేట మండలంలోని చల్వాయి, గ్రామాల్లో కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందం కిరాణా దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించింది. యువత ఆరోగ్యానికి హానికరమైన గంజాయి, మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా వంటి నిషేధిత వస్తువుల విక్రయాలు జరుగుతున్నాయా అనే అంశంపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు.

దుకాణదారులకు ఎస్సై తాజుద్దీన్ అవగాహన కల్పిస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ నిషేధిత మత్తు పదార్థాలు, గుట్కా తదితర వస్తువులను విక్రయించవద్దని హెచ్చరించారు. అలాంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజలు, యువత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా అనుమానాస్పదంగా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు

- డాక్టర్ శాంతి కుమార్

**కన్నాయిగూడెం, జూన్ 28, మనం ప్రతినిధిః** కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం డాక్టర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. పీహెచ్సీ పరిధిలో మొత్తం 23 పోలియో బూతులను ఏర్పాటు చేసి, అప్పుడే పుట్టిన శిశువుల నుంచి ఐదేళ్లలోపు వయసు గల 1,842 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి మాట్లాడుతూ.. పోలియో మహమ్మారి రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పీలు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఫార్మసీ ఆఫీసర్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు అందించిన సర్పంచ్ సరిత

**మహాదేవపూర్, జూన్ 28మనం న్యూస్:** మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 0 నుండి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సరిత మాట్లాడుతూ,ప్రతి చిన్నారికిప్రాణాంతకపోలియో వ్యాధి నుంచి రక్షణకల్పించేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతిఐదేళ్లలోపు చిన్నారికితప్పనిసరిగా రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ వేయించడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, ఆశ వర్కర్ స్వరూప,అంగన్వాడీ టీచర్లు శ్రీకళ,సుచరిత, చిన్నారుల తల్లిదండ్రులు ,గ్రామస్థులు ప్రజలు పాల్గొన్నారు



# ఎస్ఐఆర్ ఇంటెన్షవ్ రెవిషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



**మహాదేవపూర్, జూన్ 28మనం న్యూస్:** మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్ఐఆర్ఓటుహక్కురాజ్యాంగబద్ధమైన అక్కని ప్రజా సమస్య వ్యవస్థను బలోపేతం పెంచడంలో ప్రతి ఎంత విలువైనదని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు, అలాగే సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యవ్యవస్థనుబలోపేతంచేయడంలోప్రతి ఓటుఎంతోవిలువైనదనిఅన్నారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో ప్రతి కుటుంబం పూర్తి సహకారం అందించి ఓటరు జాబితాలో తమపేరు చిరునామావయస్సు తదితరవివరాలను సరిచూసుకునిఅవసరమైనమార్పులుచేర్పులుతొలగింపులుచేయించుకోవాలని సూచించారుఅర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఒక్క అర్హుడైన ఓటరు కూడా జాబితానుంచి మిస్కాకుండా బి ఎల్ వో లకు సహకరించాలని కోరారు ఖచ్చితమైన ఓటరు జాబితారూపకల్పనతోప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ మరియు బిఎల్ ఓ శ్రీశైలం,మాజీ ఎంపీపీ రాణి భాయ్, ప్రజాప్రతినిధులు, వార్డ్ సభ్యులు మహమ్మద్ బిన్ అలీ చీర్లవంచ చంద్రశేఖర్ గడ్డం స్వామి నల్ల బుగ్గ సమ్మయ్య ,కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్స్ తదితరులు పాల్గోన్నారు.

# నిర్లక్ష్యానికి నిదర్శనం నీటి వృధా అవుతున్న వైనం

**భీమదేవరపల్లి, జూన్ 28 మనం న్యూస్ః** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ మహిళా డేయిరీ సమీపంలో పైప్ లైన్ ద్వారా మంచినీటి వృధా అవుతున్న వైనం ఇది. గత రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా మంచి నీటిసౌకర్యం అందించడం కోసం ప్రభుత్వ నిధులు వెచ్చించి సరఫరా చేస్తుంది. సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నీటి వృధా కావడంవల్ల పేద ప్రజలకు అందాల్సినమంచినీటి పైపులేని పగిలి నీటి వృధా కావడం అధికారుల పట్టింపు లేకపోవడం పలువురి ఆశ్చర్యానికి గురిచేసింది. సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి విధినిర్వణంలో అప్రమత్తమై పేద ప్రజలకు అందాల్సిన సౌకర్యాలకు అడ్డంకులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారది అని పలువురు స్థానికులు నొక్కి ఒక్కనిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి మండల పరిధిలోని మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీటిని అడ్డంకులు లేకుండా, దుర్వినియోగం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని స్థానికులు కోరుకుంటున్నారు.



# పల్స్ పోలియో కార్యక్రమంలో సర్పంచ్



- ముఖ్య అతిథిగాజిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాపు

**మహాదేవపూర్, జూన్ 28మనం న్యూస్ః** మహాదేవపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాపాల్గొన్న గ్రంథాలయ చైర్మన్ కోటరాజబాబు మాట్లాడుతూ, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యత అని అన్నారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధినిపూర్తిగానిర్మూలించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమానికిప్రతి ఒక్కరూసహకరించాలని కోరారు అలాగే సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు చుక్కలు వేయించాలని ఆమె తెలిపారు ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం పల్స్ పోలియోచుక్కలుఎంతోకీలకమనిపేర్కొంటూ, గ్రామంలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని ప్రతి తల్లిదండ్రుల బాధ్యత అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాణి బాయ్ వార్డ్ సభ్యులు, గడ్డం స్వామి మహమ్మద్ బిన్ అలీ చీర్లవంచ చంద్రశేఖర్ కొండపల్లి రాములు నల్ల బుగ్గ సమ్మయ్య మాజీ వార్డ్ సభ్యులు ఉస్మాన్ ఖాన్ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీసిబ్బంది, ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఏబిఏపి రాష్ట్ర నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులు గా పుల్లం రాజు, ప్రధాన కార్యదర్శిగా ధూశెట్టి భాస్కర్
- జాతీయ అయ్యప్పదాస్ వెల్లడి



**వరంగల్ ,జూన్ 28(మనం న్యూస్):** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర వార్షిక సర్వసభ్య సమావేశం మరియు రాష్ట్ర ఎన్నికలు శుక్రవారం నిర్మల్ జిల్లా బాసరలోని వోడ్డెపల్లి అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అబాప్ జాతీయ అధ్యక్షులు కె. అయ్యప్పదాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు జాతీయ ఉపాధ్యక్షులు బేతి తిరుమల్ రావు జాతీయ కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్ , జాతీయ కోశాధికారి రాయబరపు రవిరాజు గ, తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి జి. శేఖర్ హాజరయ్యారు 5 లక్షల మందికి అన్నప్రసాదం: ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాస్ గారు మాట్లాడుతూ, శబరిమలలోని అబాప్ నారాయణ తోడు అన్నదాన మందిరంలో గత సంవత్సరం దాదాపు 5 లక్షల మంది అయ్యప్ప భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారని₹ తెలిపారు. అయ్యప్ప సేవలో భక్తుల సహకారం మరువలేనిదని కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షులు గా టీవీ పుల్లం రాజు మాట్లాడుతూ, గత సంవత్సరం అబాప్ ఆధ్వర్యంలో తెలంగాణలోని వివిధ జిల్లాల్లో నిర్వహించిన ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. ధూశెట్టి భాస్కర్ మాట్లాడుతూ, నారాయణ తోడు అన్నదాన మందిరంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి తెలంగాణలోని పలు జిల్లాల నుంచి భక్తులు స్వచ్ఛందంగా ఆహార ధాన్యాలు, నిత్యావసర సరుకులు అందించి సహకరిస్తున్నారని తెలిపారు. భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక: సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో హనుమకొండ జిల్లాకు చెందిన ధూశెట్టి భాస్కర్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా₹, బయన సంతోష్ కుమార్ గారు రాష్ట్ర పి ఆర్ ఓ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి జాతీయ నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో అయ్యప్ప ధర్మ ప్రచారం, సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని నూతన కమిటీ ప్రకటించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి అబాప్ ప్రతినిధులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్స్ పోలియోలో పాల్గొన్న సర్పంచ్



**వరంగల్, జూన్ 28(మనం న్యూస్)ః** పెద్ద తండ గ్రామ పంచాయతీ లో పల్స్ పోలియో కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ వరంగల్ జిల్లా సర్పంచ్ ల సంఘం కన్వీనర్ ఉపసర్పంచ్ వినోద రవీందర్ నాయక్ గుగులోత్ దంపతులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, డాక్టర్ క్రాంతి, ఆశా వర్కర్ సుమలత పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు - పోలియో రహిత భారతదేశం మన లక్ష్యం. అని గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయించుకున్న ప్రతి ఒక్కరికి తెలిపారు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**వరంగల్, జూన్ 28(మనంన్యూస్)ః** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్లు చాహత్ బాజ్పాయి, సత్యశారదలు పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం గీసుకొండ మండలం లోని పి డి ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,హన్మకొండ కలెక్టర్ చాహత్ బాజ్పేయ్లు పాల్గొని పొదుపు సంఘాల సభ్యుల మహిళల కు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా డైరీలో ప్రతి మహిళ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పారదర్శకంగా, ప్రణాళికాబద్ధంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సమాజ విద్యావర్ధక సంఘం ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ



**రాయదుర్గం జూన్ 28 మనం న్యూస్,** పట్టణంలోని స్వకుల శాలి సమాజ సత్రంలో ఆదివారం సమాజ విద్యావర్ధక సంఘం ఆధ్వర్యంలో సమాజ విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యా వర్ధక సంఘం అధ్యక్షులు ఆనందరావు అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్టు గుడేకోట శివకుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 62 సంవత్సరాలుగా విద్యా వర్ధక సంఘం చేస్తున్న విద్యాదానాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు సమాజానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. స్వకుల సాలి సమాజ అధ్యక్షులు వెంకటేశులు ఉపాధ్యక్షులు సాయిప్రసాద్ కార్యదర్శి లక్ష్మీనారాయణ తదితరులు 135 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజరాజేశ్వరి మహిళా మండలి అధ్యక్షులు విమల పూర్వ అధ్యక్షులు శశికళ ఉపాధ్యక్షులు చంద్రకళ సమాజ ప్రతినిధులు ఈరన్న, ఆంజనేయులు, కృష్ణమూర్తి, నాగరాజు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై చర్యలేవి

- రాజకీయ నాయకుల అండతోనే జాప్యమా
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుబెల్లంపల్లి సురేష్ మాదిగ

**మహాదేవపూర్, జూన్ 28మనం న్యూస్ః** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంకాళేశ్వరం గ్రామంలో విలువైనప్రభుత్వభూమినీస్వాధీనం చేసుకోవాల్సిన అధికారులు ఎందుకుజాప్యంచేస్తున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుబెల్లంపల్లి సురేష్ మాదిగఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కాళేశ్వరం గ్రామంలో ఎంతో విలువ గల భూమి కబ్జా చేసిన దానిపై ఇప్పటి వరకు ఉన్నతఅధికారులుచర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏంటని రాజకీయ పలుకు బడితో జాప్యం వల్లనే కబ్జా దారులు ధీమాగా ఉన్నారని కట్టడాలు చేస్తున్న స్పందించక పోవడం చాలా దురదృష్టకరమని ఎవరైతే అక్రమంగా కట్టడాలు నిర్మించారో వారిపై కఠిన చర్యలు చేపట్టి ప్రభుత్వ భూమి నీ స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు గతంలో ఇదే భూమిలో ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టారని అదే భూమిలో అధికారప్రతిపక్షపార్టీలనాయకులు కలిసి భూమిని ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేపడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు స్పందించకపోవడం పై ఆంతర్యం



ఏమిటో అని ఆరోపిస్తూ ఆవేదనవ్యక్తంచేశార ంగూడుకట్టుకోవడానికిజానెడుస్థలంలేకఅనేకబీదక ంటుంబాలుఒక్కోఇంటిలోజీవనానికికొనసాగిస్తున్నా రని అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులకు మాత్రం విలువైన భూములు వారి ఆధీనంలోకి ఎలా వెళ్తున్నాయో అధికారులుజవాబు చెప్పాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందనిఅన్నారు

# పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**కోదాడ, జూన్ 28(మనం న్యూస్):** పోలియో రహిత సమాజం నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ద్వారకుంట గ్రామ సర్పంచి పాలకి సురేష్ కోరారు. ఆదివారం మండల పరధిలోని ద్వారకుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచి పాలకు సురేష్ పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలను వేయించాలని తల్లిదండ్రులను కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వైద్య శాఖ ఆధ్వర్యంలో పోలియో రహిత సమాజ నిర్మాణం కొరకు నిర్వహిస్తున్న మహా ఉద్యమంలో చిన్నారుల ఆరోగ్యం కొరకు జరుగుతున్న పోరులో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ యాతాకుల మధుబాబు, ఎంఎల్ హెచ్పి స్వాతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి గుర్తింపు పొందిన పాల్వంచ యువ కోచ్

- ఎన్.ఐ.ఎస్ కోచ్గా గుర్తింపు పొందిన ఉప్పుశెట్టి రాకేష్



**పాల్వంచ, జూన్ 28(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలానికి చెందిన యువ బాస్కెట్బాల్ కోచ్ ఉప్పుశెట్టి రాకేష్ జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక గుర్తింపు సాధించారు. భారత క్రీడా రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ( సాయ్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ( ఎన్ ఐ ఎస్ ) బాస్కెట్బాల్ కోచ్ సర్టిఫికేషన్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసి అధికారికంగా ఎన్.ఐ.ఎస్ కోచ్గా గుర్తింపు పొందారు. గత మూడు సంవత్సరాలుగా బాస్కెట్బాల్ కోచ్గా సేవలందిస్తున్న రాకేష్, బెంగళూరులోని ఎస్ఏఐ నేతాజీ సుభాస్ సదరన్ సెంటర్లో డిసెంబర్-2025 నుంచి జనవరి-2026 వరకు నిర్వహించిన శిక్షణలో పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ కోర్సులో ఆధునిక కోచింగ్ పద్ధతులు, క్రీడా విజ్ఞానం, ఆటగాళ్ల శారీరక దృఢత్వం, సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి, మానసిక దృఢత్వం వంటి కీలక అంశాల్లో ప్రత్యేక శిక్షణ పొందారు. ప్రస్తుతం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు బాస్కెట్బాల్ ఆట అభివృద్ధికి, ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు రాకేష్ విశేష కృషి చేస్తున్నారు. ఆయన సాధించిన ఈ ఘనత పాల్వంచతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు గర్వకారణమని క్రీడా రంగ ప్రముఖులు, సహచర కోచ్లు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన శిక్షణలో మరింత మంది యువ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించి జిల్లాకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉప్పుశెట్టి రాకేష్ సాధించిన ఈ విజయం జిల్లాలోని యువతకు క్రీడారంగంలో ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

మనం ముద్ర
సోమవారం 29 జూన్ 2026

# కనిపించని పెనుసవాలు



ప్రభుత్వ బయోఫ్యూయల్ (జీవ ఇంధనం) కార్యక్రమంలో ధాన్య ఆధారిత ఇథనాల్‌దే పైచేయిగా మారుతున్న తరుణంలో నీటి వినియోగం, ఆహార ధాన్యాల మళ్లింపు, సబ్సిడీలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంతకాలం పూర్తిగా చెరుకుపైనే ఆధారపడ్డ భారత్ ఇథనాల్ బ్లెండింగ్ (మిశ్రమం) కార్యక్రమం, ఇప్పుడు క్రమంగా మొక్కజొన్న, వరి వంటి ధాన్య ఆధారిత ముడిసరుకుల వైపు మళ్లుతోంది. ఇంధన భద్రతను బలోపేతం చేయడానికి, సరఫరా వనరులను విస్తరించడానికి, రైతన్నలకు కొత్త ఆదాయ మార్గాలను సృష్టించడానికి ఈ మార్పు దోహదపడుతుందని పరిశ్రమ ప్రతినిధులు పేర్కొంటున్నారు. గడిచిన దశాబ్ద కాలంలో ఈ కార్యక్రమం శరవేగంగా విస్తరించింది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు సేకరించిన ఇథనాల్ పరిమాణం 2013-14లో 38 కోట్ల లీటర్లుండగా, 2024-25 నాటికి అది 904 కోట్ల లీటర్లకు చేరింది. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపే శాతం కూడా 2014-15 నాటి 1.14 శాతం నుంచి, ప్రస్తుతం నడుస్తున్న ఇథనాల్ సరఫరా సంవత్సరం 2025-26 (నవంబర్ 2025 నుండి అక్టోబర్ 2026) లో 20 శాతానికి పెరిగింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ కార్యక్రమం ద్వారా చక్కెర మిల్లులకు రూ.1.29 లక్షల కోట్లకు పైగా రాబడి లభించగా, రూ.42,000 కోట్లను మించిన పెట్టుబడులు వచ్చాయి. భారత్ ఇప్పుడు ఈ-20 (20 శాతం ఇథనాల్, 80 శాతం పెట్రోల్) పరిమితిని దాటి, ఈ-85, ఈ-100 వంటి అధిక శాతాల మిశ్రమాల వైపు అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో దేశ జీవ ఇంధన ఆశయాలకు ఏ పంటల్ని ఇంధనంగా మార్చాలనే చర్చ ఊపందుకుంది.




## 'ఆల్కహాల్' వాహనాల హవా?!

**కిటికీ**

భారత్‌లో కొత్త విప్లవం రాబోతోంది. గల్ఫ్‌తో సహా ఇతర దేశాల నుంచి పెట్రోల్‌ను దిగుమతి చేసుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, ఇకపై భారత్‌లో వాహనాలు త్వరలోనే ప్రధానంగా ఆల్కహాల్‌తో కూడిన ఇంధనంతో నడవవచ్చు. ఆల్కహాల్‌తో కూడిన ఇంధనం అంటే ఏమిటి అనే సందేహం వచ్చిందా? ఇంధనంలో 85 శాతం వరకు ఇథనాల్, 15 శాతం పెట్రోల్ మిశ్రమంతో కూడిన ఈ-85 ఇంధనమన్నమాట! పెట్రోల్‌లో 20% ఇథనాల్‌ను కలిపే 'ఈ-20' ఇంధనం ఇప్పటికే అందుబాటులోకి రాగా, ఇప్పుడు ఏకంగా 85% ఇథనాల్‌తో నడిచే 'ఈ-85' (ఫ్లెక్స్ ఫ్యూయెల్) దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికి సంబంధించిన ముసాయిదా నిబంధనలను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మధ్యప్రాచ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణం, చమురు సంక్షోభం నేపథ్యంలో ముడిచమురు దిగుమతులను తగ్గించుకోవడమే లక్ష్యంగా భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. లభిస్తున్న సమాచారం ప్రకారం ఈ-85 అమలుపై ఇప్పటికే మార్కెట్ వర్గాలతో ఏకాభిప్రాయం కుదిరింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ-20 పెట్రోల్‌కు ఇది అదనంగా ఒక ప్రత్యేక గ్రేడ్ ఇంధనంగా లభిస్తుంది. అయితే ఈ ఇంధనాన్ని వాహనాల్లో వాడాలంటే, సాధారణ ఇంజన్లు సరిపోవు. 'ఫ్లెక్స్ ఫ్యూయెల్ వెహికల్స్' (ఎఫ్ఎఫ్‌వీఎస్)గా పిలిచే ప్రత్యేక ఇంజన్లను వాహన తయారీదారులు రూపొందించాల్సి ఉంటుంది. సాధారణ ఇంజన్లలో ఈ-85 ఇంధనాన్ని వాడితే, సీల్స్, హోస్‌పైపులు దెబ్బతినడమే కాకుండా, ఇంజన్ పనితీరు మందగించడం, తుప్పు పట్టడం వంటి సమస్యలు వస్తాయి. అందుకే ప్రత్యేకంగా రూపొందించిన ఇంజన్లు మాత్రమే ఈ అధిక ఇథనాల్ మిశ్రమాన్ని తట్టుకోగలవు.

ఇథనాల్ అనేది చెరకు, మొక్కజొన్న వంటి సహజ పంటల నుంచి ఉత్పత్తి చేసే జీవ ఇంధనం. ముడిచమురు దిగుమతుల్ని తగ్గించడానికి, కాలుష్యాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌లో దీనిని అధికశాతంలో కలుపుతోంది. ప్రస్తుతం దేశంలో ఈ-20 (20%ఇథనాల్+80%పెట్రోల్) ఇంధనం అందుబాటులో ఉండగా, ప్రభుత్వం ఈ-30, ఈ-85 (ఫ్లెక్స్ ఫ్యూయెల్) వంటి అధిక ఇథనాల్ మిశ్రమాల దిశగా అడుగులు వేస్తోంది.



ఇథనాల్ బ్లెండింగ్ అనేది చెరకు, మొక్కజొన్న, ఇతర మానవ వ్యవసాయ ఉత్పత్తుల నుంచి తీసిన పునరుత్పాదక ఇంధనమైన ఇథనాల్‌ను పెట్రోల్‌లో కలపడంగా భావించవచ్చు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ-10 పెట్రోల్ వాడకంలో ఉండగా, దాన్ని దశల వారీగా ఈ-20 స్థాయికి పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీని వాడకం వల్ల పర్యావరణానికి, రైతులకు మేలు జరుగుతుంది. పెట్రోల్‌తో పోల్చితే ఇథనాల్ ఎక్కువగా మండుతుంది. ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకం వల్ల కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డై ఆక్సైడ్ వంటి హానికర వాయువుల ఉద్గారం తగ్గుతుంది. పంటల మాదిరిగా ఉత్పత్తి అయ్యే ఇథనాల్ కోసం చెరకు, మొక్కజొన్నలకు డిమాండ్ పెరుగుతుంది. తద్వారా రైతులకు ఆదాయం లభిస్తుంది.

**- కల్కి**



**వీక్షణం**

## భారత ఇథనాల్ విధానాల ఫలితం నీటిసమస్యేనా?!

ఇథనాల్ ఉత్పత్తి కోసం ఆహార ధాన్యాలను మళ్లించడంపై అంతర్జాతీయంగా కూడా చర్చ జరుగుతోంది. ఐక్యరాజ్యసమితి నివేదికల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల వల్ల పప్పుధాన్యాలు, నూనెగింజల దిగుబడి హెచ్చుతగ్గులకు లోనవుతోంది. ఇటువంటి తరుణంలో భారత్ తన మిగులు వరి, మొక్కజొన్న నిల్వలను ఇంధన తయారీకి వాడటం తాత్కాలికంగా మేలు చేసినప్పటికీ, దీర్ఘకాలంలో పౌష్టికాహార లభ్యతపై ప్రభావం చూపే ప్రమాదం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా పేదరిక నిర్మూలన పథకాలకు అందించే రేషన్ బియ్యం పరిమాణం తగ్గకుండా చూసుకోవడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది.

కేంద్ర రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, పెట్రోల్లో ఇథనాల్ కలపడం ద్వారా వాహనాల నుండి వెలువడే కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయి. ఈ-20 ఇంధన వినియోగం వల్ల పాత వాహనాలతో పోలిస్తే కర్బన ఉద్గారాలు దాదాపు 30 నుండి 50 శాతం వరకు తగ్గుతున్నట్లు పరిశోధనల్లో తేలింది. ఇది నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి దోహదపడుతుంది.

భారతదేశపు ఇథనాల్ ప్రయత్నానికి ఒక నిగూఢమైన సవాలు ఎదురవుతోంది, అదే పెరుగుతున్న నీటి భారం. మొదటి తరం (1ఎ) ఇథనాల్ ఉత్పత్తిలో అధిక వృద్ధి మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో జరిగింది, ఇక్కడ భూగర్భ జలాల కొరత ఇప్పటికే ఒక తీవ్రమైన ఆందోళనగా ఉంది. సంప్రదాయ రవాణా ఇంధనాలకు స్వచ్ఛమైన ప్రత్యామ్నాయాన్ని ప్రోత్సహించడం, దిగుమతి చేసుకున్న ముడి చమురుపై ఆధారపడటాన్ని తగ్గించడం, ముఖ్యంగా చక్కెర పరిశ్రమ కోసం ఇథనాల్‌కు స్థిరమైన దేశీయ మార్కెట్‌ను సృష్టించడం వంటి లక్ష్యాలతో భారతదేశం 2003 జనవరిలో తన ఇథనాల్ మిశ్రణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఎంపిక చేసిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 5 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌ను తప్పనిసరి చేయాలనే ఆదేశంతో ఈ కార్యక్రమం మొదలైంది. రెండు దశాబ్దాలకు పైగా గడిచిన తర్వాత, ఈ కార్యక్రమం గణనీయంగా పురోగమించింది. 2026 నాటికి, భారతదేశం తన ఈ-20 బ్లెండింగ్ లక్ష్యాన్ని అధిగమించింది, ఈ-85, ఈ-100 వంటి అధిక ఇథనాల్ బ్లెండ్లకు మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం మోటారు వాహన నిబంధనలకు సవరణలను ప్రతిపాదించింది. దీని వినియోగాన్ని ప్రోత్సహించేందుకు, కేంద్రం ఇటీవల 22 శాతం, 25 శాతం, 27 శాతం, 30 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకం నుండి మినహాయింపు ఇచ్చింది. అయితే, దేశం ఈ-20కి అతీతమైన మార్గాన్ని అన్వేషిస్తున్న కొద్దీ, ఇంధన భద్రత, వాహన అనుకూలత, చమురు దిగుమతులను తగ్గించడం వంటి అంశాలకు మించి చర్చ విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో అంతకంతకూ ప్రాముఖ్యత సంతరించుకుంటున్న మరో అంశం వెలుగులోకి వస్తోంది: అదే నీటి వినియోగం.

ఇథనాల్ ఉత్పత్తి డిస్టిలరీలో ప్రారంభం కాదనే వాస్తవం నుండే ఈ ఆందోళన పుడుతుంది. ఇది వ్యవసాయ భూమిలో మొదలవుతుంది, అక్కడ వివిధ రకాల ముడి పదార్థాలకు విపరీతంగా భిన్నమైన పరిమాణంలో నీరు అవసరమవుతుంది. ఫ్యూయల్ స్టేషన్‌లో ఒక లీటరు ఇథనాల్ ఒకేలా కనిపించినప్పటికీ, దానిని ఉత్పత్తి చేయడానికి వినియోగించే నీటి పరిమాణం పంట, భౌగోళిక ప్రదేశం, నీటిపారుదల పద్ధతిని బట్టి గణనీయంగా మారవచ్చు. పంట వర్షం, కాలువ వ్యవస్థలు లేదా భూగర్భ జలాల వెలికితీతపై ఆధారపడి ఉందా, లేదా అనే విషయం దాని మొత్తం నీటి వినియోగంపై ప్రధాన ప్రభావాన్ని చూపుతుంది. భారతదేశపు ఇథనాల్ విస్తరణ వ్యూహం ఈ సవాలును పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదని పరిశ్రమకు చెందిన కొందరు నిపుణులు వాదిస్తున్నారు. మొదటి తరం (1ఎ) ఇథనాల్ ఉత్పత్తిలో అధిక వృద్ధి మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో జరిగింది, ఇక్కడ భూగర్భ జలాల ఒత్తిడి ఇప్పటికే ఒక తీవ్రమైన ఆందోళనగా ఉంది. వారి ప్రకారం, ప్రస్తుత విధానాలు ప్రణాళిక నిర్ణయాలలో ప్రాంతీయ నీటి లభ్యతను తగినంతగా చేర్చకుండా, ప్రధానంగా ఉత్పత్తిని పెంచడంపైనే దృష్టి సారించాయి. ఫీడ్‌స్టాక్ కేటాయింపు, ఇథనాల్ ఉత్పత్తి లక్ష్యాలను నీటి ఒత్తిడి అంచనాలు, భూగర్భ జలాల పరిస్థితులు లేదా జీవితకాల నీటి వినియోగ గణనలతో క్రమపద్ధతిలో అనుసంధానించలేదన్న విమర్శలు ఉన్నాయి. ఫలితంగా, ఇథనాల్ డిమాండ్ పెరిగేకొద్దీ, ఇప్పటికే నీటి కొరతను ఎదుర్కొంటున్న ప్రాంతాలు అదనపు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు. సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సమర్పించిన 2025 నాటి అంచనా నుండి వచ్చిన డేటా ఈ ఆందోళనను మరింత బలపరుస్తోంది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ వార్షిక భూగర్భ జలాల పునర్భరణ 448.52 బిలియన్ క్యూబిక్ మీటర్లు కాగా, వార్షికంగా వెలికితీయగల భూగర్భ జల వనరులు 407.75 బిలియన్ క్యూబిక్ మీటర్లుగా ఉన్నాయి. అంతేకాకుండా, దేశవ్యాప్తంగా ఉన్న అనేక అంచనా యూనిట్లను అధికంగా వినియోగించబడినవిగా, క్లిష్టమైనవిగా లేదా పాక్షిక-క్లిష్టమైనవిగా వర్గీకరించింది. ఇది భూగర్భ జల నిల్వలపై పెరుగుతున్న ఒత్తిడిని స్పష్టం చేస్తోంది. పరిమిత నీటి లభ్యత ఉన్నప్పటికీ, విధానపరమైన ప్రోత్సాహకాలు, రాయితీతో కూడిన విద్యుత్ సేకరణ వ్యవస్థలు అధిక నీటి వినియోగం గల పంటల సాగును ప్రోత్సహించే ప్రాంతాలలో ఈ ప్రమాదాలు మరింత తీవ్రమవుతాయి. ఇటువంటి పరిస్థితులలో, పెరుగుతున్న ఇథనాల్ డిమాండ్, ఇప్పటికే స్థానిక నీటి వనరులపై ఒత్తిడిని కలిగిస్తున్న ప్రస్తుత పంటల సరళిని మరింత క్లిష్టతరం చేయగలదు.




### ఇథనాల్ ఉత్పత్తి - నీటి పాదముద్ర

ఉపయోగించే ముడి పదార్థాన్ని బట్టి ఇథనాల్ ఉత్పత్తికి అవసరమైన నీటి పరిమాణం గణనీయంగా మారుతుంది. నీతి ఆయోగ్, పెట్రోలియం - సహజ వాయువుల మంత్రిత్వ శాఖ రూపొందించిన 'భారతదేశంలో ఇథనాల్ బ్లెండింగ్ రోడ్‌మ్యాప్' ప్రకారం, చెరకు నుండి ఒక కిలోగ్రాము చక్కెరను ఉత్పత్తి చేయడానికి 1,600 నుండి 2,100 లీటర్ల నీరు అవసరం. ఈ అంచనాల ఆధారంగా, చక్కెర నుండి ఒక లీటరు ఇథనాల్‌ను ఉత్పత్తి చేయడానికి సుమారుగా 3,000 లీటర్ల నీరు వినియోగిస్తారు. బియ్యం ఆధారిత ఇథనాల్ ఉత్పత్తికి మరింత ఎక్కువ నీటి అవసరం ఉంటుంది. ఒక కిలోగ్రాము బియ్యం ఉత్పత్తి చేయడానికి సాధారణంగా సుమారు 4,000 లీటర్ల నీరు అవసరం. ఒక లీటరు ఇథనాల్ ఉత్పత్తి చేయడానికి దాదాపు 2.5 నుండి 3 కిలోగ్రాముల బియ్యం అవసరం కాబట్టి, ఉత్పత్తి అయ్యే ప్రతి లీటరు ఇంధనానికి మొత్తం నీటి వినియోగం 10,000 లీటర్లకు పైగా ఉండవచ్చు. ధాన్య ఆధారిత ముడి పదార్థాలలో, ఇథనాల్ ఉత్పత్తికి మొక్కజొన్నను అతి తక్కువ నీటి వినియోగం గల ఎంపికగా పరిగణిస్తారు. వరి, నూకలతో పోలిస్తే ఎకరానికి ఇథనాల్ ఉత్పత్తి సాధారణంగా తక్కువగా ఉన్నప్పటికీ, మొక్కజొన్నకు గణనీయంగా తక్కువ నీరు అవసరం అవుతుంది, అందువల్ల నీటి నిర్వహణ దృక్కోణం నుండి ఇది తులనాత్మకంగా మరింత సుస్థిరమైన ఎంపికగా నిలుస్తుంది. ఈ గణాంకాలు ప్రధానంగా వ్యవసాయ నీటి వినియోగాన్ని ప్రతిబింబిస్తాయి. పారిశ్రామిక ప్రాసెసింగ్, శుద్ధి ప్రక్రియలలో కూడా అదనపు నీరు వినియోగం ఉంటుంది. అయితే, పంట సాగు సమయంలో వినియోగించే నీటి పరిమాణంతో పోలిస్తే డిస్టిలరీలలో ఉపయోగించే నీరు చాలా తక్కువగా ఉంటుందని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు. అందువల్ల, ఇథనాల్ తాలూకు మొత్తం నీటి వినియోగంలో వ్యవసాయ పద్ధతులే ప్రధాన కారకంగా నిలుస్తున్నాయి.



### చెరకు-నీటి సవాలు

భారతదేశపు ఇథనాల్ విస్తరణలో చెరకు కీలక పాత్ర పోషించింది, ఇప్పటికే ఉన్న మిల్లులు, డిస్టిలరీలు, విస్తృతమైన కొత్త పెట్టుబడుల అవసరం లేకుండా ఉత్పత్తిని వేగంగా పెంచడానికి వీలు కల్పించాయి. అదే సమయంలో, నీటి వినియోగానికి సంబంధించిన చర్చలలో చెరకు అత్యంత వివాదాస్పదమైన పంటలలో ఒకటిగా మిగిలిపోయింది. చెరకు ఆధారిత ఇథనాల్‌ను కేవలం ఇంధన ఉత్పత్తి కోణంలో మాత్రమే అంచనా వేయడం సరిపోదని నిపుణులు నొక్కి చెబుతున్నారు. ఇప్పటికే భూగర్భ జలాల క్షీణత, పునరావృతమయ్యే నీటి ఒత్తిడిని ఎదుర్కొంటున్న ప్రాంతాలలో, పెరుగుతున్న ఇథనాల్ డిమాండ్‌ను తీర్చడానికి చెరకు సాగును విస్తరించడం వల్ల కొరతగా ఉన్న నీటి వనరులపై ఒత్తిడి తీవ్రతరం కావచ్చు.

### మొక్కజొన్న చుట్టూ వైరుధ్యాలు

ప్రపంచంలోనే అతిపెద్ద మొక్కజొన్న ఆధారిత ఇథనాల్ కార్యక్రమాన్ని నడుపుతున్న అమెరికా, హెక్టారుకు దాదాపు 11 టన్నుల మొక్కజొన్నను పండిస్తుండగా, భారత్‌లో ఈ దిగుబడి కేవలం 3.5 టన్నులుగానే ఉంది. 'జన్యుమార్పిడి పంటలతో సహా మెరుగైన సాంకేతికతను ఉపయోగించి, ఉత్పాదకతను హెక్టారుకు కనీసం 6, 7 లేదా 8 టన్నులకు పెంచకపోతే, ఇథనాల్ తయారీలో మొక్కజొన్న ఎప్పటికీ పూర్తి పోటీతత్వాన్ని సాధించలేదు' అని నిపుణులు తెలిపారు. ఇథనాల్ ఉత్పత్తిని విపరీతంగా పెంచడం కాలక్రమేణా పంటల సాగు విధానాన్ని ప్రభావితం చేయవచ్చని ORF పరిశోధకురాలు జైన్ హెచ్చరించారు. ఇథనాల్ ముడిసరుకుల ద్వారా వచ్చే అధిక రాబడి, పప్పుధాన్యాలు, నూనెగింజల కంటే రైతులను మొక్కజొన్న, చెరకు, వరి సాగు వైపు ఎక్కువ మొగ్గు చూపేలా ప్రేరేపించవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు.

**- పసుపులేటి గీత**
**(అసిస్టెంట్ ఎడిటర్)**

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No:19, IDA Balanagar, Medchal-Malkajgiri Dist, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.